అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గురువారం 02-01-2025
www.navatelangana.com
సంపుటి : 11 సంచిక : 03
14 పేజీలు వెల : 6.50
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar



రాణే వ్యాఖ్యలపై మౌనమెందుకు?

నడ్డాకు బృందా కరత్ ప్రశ్న

అబద్ధాల ఆధారంగా కక్షతో అనుచిత వ్యాఖ్యలు

అవి బీజేపీ, సంఘ్ ఆలోచనలకు అద్దం

కేరళను అవమానించారు

మహారాష్ట్ర నేతపై చర్యకు డిమాండ్

న్యూఢిల్లీ : భిన్న సంస్కృతులు, సామరస్యానికి ప్రతీకగా నిలిచిన కేరళను ఉద్దేశించి మహారాష్ట్ర మంత్రి నితేష్ రాణే చేసిన 'మినీ పాకిస్తాన్' వ్యాఖ్యలపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా మౌనం వహించడంపై సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందా కరత్ మండిపడ్డారు. కేరళ చరిత్ర, ప్రజలు, సంస్కృతిని అవమానిస్తూ మహారాష్ట్రకు చెందిన బీజేపీ నాయకుడు వ్యాఖ్యలు చేశారని, ప్రతి రాజకీయ పరిణామం పైన వ్యాఖ్యలు చేసే నడ్డా తన పార్టీ నేత వ్యాఖ్యలను విధిగా ఖండించాలని ఆమె డిమాండ్ చేశారు. 'నితేష్ రాణే బీజేపీ సభ్యుడు. ఇది ఆయన గురించి కాదు...ఇది బీజేపీ ఆలోచన ఏమిటనే దాని గురించే. బీజేపీ అధ్యక్షుడు ఇలాంటి వ్యాఖ్యలను ఎందుకు ఖండించరు? ఇదీ బీజేపీ ఆలోచనా ధోరణి. ఆయన ప్రతి విషయం పైనా మాట్లాడతారు. మహారాష్ట్రకు చెందిన తన పార్టీ నాయకుడు కేరళ చరిత్ర, ప్రజలు, సంస్కృతిని అవమానించారు. ఆయనపై బీజేపీ చర్య తీసుకుంటుందా? సీపీఐ (ఎం) లేదా కేరళకు చెందిన కామ్రేడ్లు దీనిని ఖండిస్తారా లేదా అనేది ప్రశ్న కాదు. అలాంటి వ్యాఖ్యలను బీజేపీ విమర్శిస్తుందా అనేదే ప్రశ్న. నడ్డా ఆ పని చేస్తారా? కేరళకు చెందిన బీజేపీ నేతలు ఖండిస్తారా? బీజేపీ అయినా ఆ సాహసం చేస్తుందా?' అని బృందా కరత్ నిలదీశారు.

నితేష్ రాణే వ్యాఖ్యలు గర్హనీయమని, రెచ్చగొట్టేలా ఉన్నాయని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శించారు. దీనితో బృందా కరత్ ఏకీభవిస్తూ రాణే వంటి వ్యక్తులపై చర్య తీసుకోవాల్సింది బీజేపీయేనని అన్నారు. అబద్ధాల ఆధారంగా కక్షతో రాణే ఈ వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. 'నితేష్ రాణే వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు అనుగుణంగానే ఆయన అలా మాట్లాడగలిగారు. అలాంటి వ్యాఖ్యలను బీజేపీ ఖండించాలి. ఆయనపై చర్య తీసుకోవాలి' అని అన్నారు. కాగా కేరళ పట్ల సంఘ్ పరివార్ అనుసరిస్తున్న వైఖరిని ఇది తేటతెల్లం చేస్తోందని పినరయి చెప్పారు.

నార్త్ సిటీకి మెట్రో విస్తరణ

నగరవాసులకు సీఎం న్యూ ఇయర్ గిఫ్ట్

మేడ్చల్, శామీర్‌పేట్‌కు మెట్రో పొడిగింపు

డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశం : హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగర నార్త్ సిటీ ప్రజల మెట్రో రైల్ కల త్వరలోనే నెరవేరనుంది. అందుకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్యారడైజ్-మేడ్చల్ (23 కిలోమీటర్లు), జేబీఎస్- శామీర్‌పేట్ (22 కి.మీ.) మెట్రో కారిడార్లకు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్స్(డీపీఆర్‌లు) సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వాటిని మెట్రో రైల్ ఫేజ్-2 'బి'లో భాగంగా ...13లో

దారి తప్పుతున్న దౌత్యం



ప్రధాని నరేంద్ర మోడీ గత సంవత్సరం చివరలో కువైట్‌లో పర్యటించారు. ఆ సందర్భంగా అరబ్ దేశం నుంచి మరో అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. బహుశా విదేశీ పర్యటనలు చేయడంలో మన ప్రధానిని మించినవారుండరేమో! కానీ మొత్తంగా చూస్తే 2024లో ప్రపంచ దేశాలతో మన సంబంధాలు అంత సజావుగా సాగలేదు.2023లో జీ-20 సదస్సుకు ఆతిథ్యం ఇచ్చిన మోడీ.. సభ్య దేశాల మెప్పు పొందారు. అయితే గత ఏడాది దక్షిణాసియాలో చోటుచేసుకున్న పరిణామాల కారణంగా మన ప్రాభవం మసకబారింది.

దక్షిణాసియాలో మసకబారుతున్న భారత్ ప్రాభవం

- పొరుగు దేశాలతో సఖ్యతకు దూరం
- రాజకీయంగా కనుమరుగైన పాత మిత్రులు

న్యూఢిల్లీ : ఇరుగు పొరుగు వారితో సఖ్యతగా ఉంటూ కొత్త స్నేహాల కోసం ప్రయత్నించడం ఏ ప్రభుత్వానికైనా దౌత్య విధి. కానీ మోడీ సర్కార్ అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దక్షిణాసియాలో సంభవించిన తాజా పరిణామాలు మోడీ సర్కార్‌కు ఏ మాత్రం రుచించనివి కావడం గమనార్హం. శ్రీలంక, బంగ్లాదేశ్, మాల్దీవులలో సంభవించిన రాజకీయ పరిణామాలు భారత్‌కు ఇబ్బంది కలిగించేవే. విద్యార్థుల నిరసనల కారణంగా బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా, ఆమె నేతృత్వంలోని అవామీలీగ్ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయాయి. మరోవైపు శ్రీలంక, మాల్దీవులలో ప్రభుత్వాలు మారాయి. దీంతో దక్షిణాసియాలో భారత్ నిర్వహిస్తున్న పాత్ర పరిమితమై పోయింది. గతంలో ఆయా దేశాల్లో అధికార కుటుంబాలకు చెందిన పాత మిత్రులు ఇప్పుడు తెరమరుగయ్యారు. నిన్న మొన్నటి వరకూ భారత వ్యూహాత్మక, ఆర్థిక, భద్రతాపరమైన ప్రయోజనాలకు వారు వెన్నుదన్నుగా నిలిచారు. మన దేశం పట్ల శతృత్వ ధోరణి ప్రదర్శించే చరిత్ర ఉన్న వారు ఇప్పుడు ఆ దేశాల్లో అధికారాన్ని చెలాయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కొత్త స్నేహితులను సాధ్యమైనంత త్వరగా సంపాదించు కోవాల్సిన అవసరం మనకు ఏర్పడింది.

ఇరుగు పొరుగు దేశాలతో...

మరోవైపు నేపాల్, భూటాన్‌పై చైనా ప్రభావం అధికంగా ఉంది. భూటాన్, చైనాలు ఓ విస్తృత ఒప్పందంపై సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ చర్చలు డోక్లామ్ ట్రై-జంక్షన్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. డోక్లామ్ ట్రై-జంక్షన్ భారత్, భూటాన్, చైనా మధ్య ఉండే ప్రాంతం. అది టిబెట్‌లోని చుంబి లోయ, భూటాన్‌లోని హా లోయ, మన దేశంలోని సిక్కిం మధ్య ఉంది. ఇది వ్యూహాత్మకంగా మన దేశానికి ముఖ్యమైన ప్రాంతం. డోక్లామ్ భూభాగం తనదేనని చైనా వాదిస్తోంది. నేపాల్ ప్రధానిగా కేపీఎస్ ఓలీ తిరిగి బాధ్యతలు చేపట్టడం కూడా భారత్‌కు ఇబ్బందికరమే.

ఆఫ్ఘన్‌లో ప్రభావం శూన్యం

ఇక ఆఫ్ఘనిస్తాన్‌లో భద్రతా కారణాల రీత్యా మన దేశం తాలిబాన్‌ను వ్యతిరేకిస్తోందే తప్ప అక్కడ మన ప్రభావమేమీ లేదు. ఆఫ్ఘన్ మహిళల పట్ల తాలిబాన్ వ్యవహార శైలిని చూస్తూ కూడా ప్రేక్షక పాత్రకే పరిమితమైంది. గతంలో ఆఫ్ఘన్ ప్రజలతో భారత్‌కు మంచి సంబంధాలు ...13లో

మోడీని ఆహ్వానించని ట్రంప్

భారత్‌కు ఆందోళన కలిగిస్తున్న మరో విషయం ఉంది. ప్రధాని నరేంద్ర మోడీని ఇప్పటి వరకూ తమ దేశంలో పర్యటించవలసిందిగా అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానించలేదు. అదే సమయంలో ఆయన తన ప్రమాణస్వీకార కార్యక్రమానికి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను ఆహ్వానించారు. ట్రంప్ ప్రభుత్వంలో అసిస్టెంట్ అటార్నీ జనరల్‌గా హర్మీత్ ధిల్లాన్‌ను నియమించడం భారత్‌కు ఎదురు దెబ్బగా భావించవచ్చు. ఉత్తర అమెరికాలోని సిక్కులను హతమార్చేందుకు భారత్ తన దళాలను పంపుతోందని ఆమె గతంలో ఆరోపించారు. బైడెన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న మొదటి మూడు సంవత్సరాల కాలంలో భారత్, అమెరికా సంబంధాలు బలోపేతమయ్యాయి.

కేసులకు భయపడం

కొత్త సంవత్సరంలో కొత్త మోసాలకు కాంగ్రెస్ కుట్ర



రైతాంగాన్ని, బీసీలను మోసం చేసేందుకు యత్నాలు

దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకునే పనిలో ఆ ప్రజాప్రతినిధులు

మరోసారి బీఆర్ఎస్ అధ్యక్షులుగా కేసీఆర్ ఎన్నిక లాంఛనమే : మీడియాతో ఇష్టాగోష్టిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు 13లో

ప్రజలతో ఉండండి

ఎవరేం చేస్తున్నారో నాకంతా తెలుసు



13లో

నా దగ్గర మీ డాటా ఉంది..

కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలతో ముందుకు పోదాం : ఎమ్మెల్యేలు, మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం

వారం రోజుల్లో రూ.1,700 కోట్లు

తాగి..తూలారు

న్యూ ఇయర్‌లోనూ ఖజానాకు కిక్కు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొత్త సంవత్సరం సందర్భంగా రాష్ట్రంలో మద్యం ఏరులై పారింది. మందు బాబులు తాగి ఊగారు. ప్రతి రోజూ సగటున రూ.250 కోట్ల చొప్పున వారం రోజుల్లో రూ. 1,700 కోట్ల అమ్మకాలు సాగినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నెల 23న రూ.193 కోట్లు, 24న రూ.197 కోట్లు, 26న రూ.192 కోట్లు, 27న రూ.187 కోట్లు, 28న రూ.191 కోట్లు, 30న రూ. 402 కోట్లు, 31న రూ.282 కోట్ల విలువైన మద్యం, డిపోల నుంచి దుకాణాలకు చేరినట్టు లెక్కలు చెబుతున్నాయి. గతేడాది డిసెంబర్ 22 నుంచి 31 వరకు రూ.1510 కోట్ల విలువైన మద్యం డిపోల నుంచి షాపులకు చేరగా, ఈసారి అదనంగా రూ.200 కోట్ల అమ్మకాలు సాగాయని అధికారులు అంటున్నారు. 2024 డిసెంబర్ మాసాంతంలో రూ.3,805 కోట్ల విలువైన 38.07 లక్షల కేసుల లిక్కర్, 45.09 లక్షల కేసుల బీర్లు అమ్ముడు పోయాయి. గత సంవత్సరం జనవరి నుంచి డిసెంబర్ వరకు క్యాలెండర్ ఇయర్‌లో రూ.37,682 కోట్ల విలువైన 3.76 కోట్ల కేసుల లిక్కర్, 5.47 కోట్ల కేసుల బీర్లు అమ్ముడు పోయినట్టు గణాంకాలు చెబుతున్నాయి. కాగా ఈసారి న్యూ ఇయర్ సందర్భంగా మద్యంతో పాటు కూల్ డ్రింక్స్, చికెన్, మటన్, చేపలు పెద్ద ఎత్తున ...13లో

జనంపైకి దూసుకెళ్ళిన

కారు

అమెరికాలో10మంది మృతి, 30మందికి పైగా గాయాలు


న్యూ ఆర్లీన్స్ : నూతన సంవత్సరం వేడుకల వేళ అమెరికాలో విషాదం చోటు చేసుకుంది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలు చేసుకుంటున్న జనంపైకి హఠాత్తుగా ఒక వాహనం దూసుకువచ్చింది. ఈ ఘటనలో 10మంది మృతి చెందగా 30మంది వరకు గాయపడ్డారని అధికారులు తెలిపారు. న్యూ ఆర్లీన్స్‌లోని కెనాల్, బర్బాన్ వీధిలో ఈ సంఘటన చోటు ...13లో



అదానీకి భారీ షాక్

స్మార్ట్ మీటర్ల టెండర్లు రద్దు చేసిన స్టాలిన్ సర్కార్

అధిక ధరలకు కోడ్ చేయడమే కారణం





చెన్నై : దేశంలోనే అతిపెద్ద కార్పొరేట్ గుత్తాధిపత్యం కలిగి ఉన్న గౌతం అదానీకి తమిళనాడు ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. ఇప్పటికే ఖరారు అయినటువంటి స్మార్ట్ మీటర్ల టెండర్‌ను అనూహ్యంగా రద్దు చేసింది. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలని స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు కోసం నిర్వహించిన టెండర్లలో అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ (ఎఈఎస్ఎల్) కోట్ చేసిన ధర చాలా ఎక్కువని, ఆ ధర ఆమోదయోగ్యం కాదని తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ (టాన్‌జెడ్ కో) స్పష్టం చేసింది. దీంతో పాత టెండర్లను రద్దు చేయాలని నిర్ణయించినట్లు బుధవారం ఆ సంస్థ వెల్లడించింది. త్వరలో మరోమారు టెండర్లు ఆహ్వానిస్తామని తెలిపింది. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలని టాన్‌జెడ్ కో నిర్ణయించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు, విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాల విషయంలో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీపై 2024 మార్చిలో అమెరికాలో రూ.2,100 కోట్ల అవినీతి ఆరోపణలు రావడంతో తమిళనాడు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. భారత్‌లో ఇంధన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో అనుకూలంగా వ్యవహరించేలా అదానీ ...13లో

డీఏపీ ఎరువుపై

సబ్సిడీ పెంపు


50 కిలోల బస్తా రూ. 1350 :

కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం

సబ్సిడీ కోసంరూ. 3,850 కోట్లు కేటాయింపు

పీఎం ఫసల్ బీమా యోజన పొడిగింపునకూ ఆమోదం 13లో





ఈ సీజన్‌కైనా రైతు భరోసా దక్కేనా?

రుణమాఫీ పూర్తయ్యేదెప్పుడు ?

వ్యవసాయ పనిముట్ల సబ్సిడీ కోసం ఎదురు చూపులు

సమస్యాత్మకంగా డిజిటల్ క్రాప్ సర్వే

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ సర్కారుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అన్నదాతలకు కీలకమైన' రైతు భరోసా' అమలు చేయకపోవడంపై కొంత కాలంగా తీవ్ర చర్చనీయాంశమవుతున్నది. వానాకాలం, యాసంగి సీజన్లకు పెట్టుబడి సాయం అందకపోవడంతో ఈ సారైనా రైతు భరోసా దక్కేనా? అని రైతులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రైతు రుణమాఫీ కింద రెండు లక్షల చొప్పున 35 లక్షల మంది రైతులకు రూ.18వేల కోట్లను మాఫీ చేయటం కొంత ఊరట. కానీ ఇంకా 25 లక్షల మందికి రుణమాఫీ కావాల్సి ఉన్నది. చాలా మంది రైతులకు ఖాతాల్లో డబ్బులు పడినట్టు సమాచారం అందింది కానీ అకౌంట్‌లో మాత్రం జమ కాలేదు. దీంతో కొత్త రుణాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇదిలా వుండగా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంపై కసరత్తు ప్రారంభించింది. సంక్రాంతి పండుగ తర్వాత ఇస్తామని మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే వెల్లడించింది. అందులో అనేక కొర్రీలు పెట్టబోతున్నట్టు తెలుస్తోంది. గుట్టలు, రాళ్ళు, రప్పలకు ఇవ్వబోమని చెప్పిన సర్కారు... ఇప్పుడు రైతుకున్న సాగుభూమిలో ఏ మాత్రం సాగు తగ్గించినా దాన్ని కూడా లెక్కగట్టి ఇస్తారనే ప్రచారం జరుగుతున్నది. దీంతో రైతులు దిగులు చెందుతున్నారు.



కష్టాలు చెప్పుకునే వేదిక 'వ్యవసాయ, రైతు కమిషన్'

రైతు సమస్యలను వెను వెంటనే పరిష్కరించేందుకు 'వ్యవసాయ, రైతు కమిషన్' ను ఏర్పాటు చేయడం మంచి పరిణామంగా రైతులు భావిస్తున్నారు. తమ సమస్యలను రైతులు నేరుగా చెప్పుకునేందుకు అది ఒక వేదికగా మారింది. ఇప్పటికే అనేక సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్తున్నదని ప్రభుత్వం చెబుతున్నది. గత ప్రభుత్వం యంత్రాల సబ్సిడీని అటకెక్కించగా రైతులకు ఎంతో ఆసరాగా ఉండే ఈ యంత్రాల సబ్సిడీని ఈ ప్రభుత్వం పునరుద్ధరించింది. అయితే అది ఇంకా ఆచరణకు నోచుకోలేదు. తక్కువ ధరలకు వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు రైతులకు అందుబాటు లోకి తీసుకొచ్చే చర్యలు వెంటనే అమల్లోకి రావాల్సి ఉంది. విత్తనాల కల్తీపై వ్యవసాయ శాఖ పర్యవేక్షణ మెరుగు పడాలి. ఆ విత్తనాలను సరఫరా చేస్తున్న పంపిణీదారులకు నోటీసులిచ్చి రైతుల్లో భరోసా నింపే ప్రయత్నం మరింత ఊపందు కోవాలి. పత్తి సాగు విస్తీర్ణం పెరుగుతున్న క్రమంలో కొంత మంది వ్యాపారులు కృత్రిమ విత్తన కొరత సృష్టించే ప్రయత్నం చేయగా వ్యవసాయ శాఖ రంగంలోకి దిగినా, తగిన నియంత్రణా చర్య లేకపోవడంతో మధ్యదళారులు సిండికేటై మార్కెట్లో రైతులను మోసం చేస్తున్నారు.



సవాల్‌గా మారిన డిజిటల్ క్రాప్ సర్వే

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'డిజిటల్ క్రాప్ సర్వే' (డీసీఎస్)విధానం వ్యవసాయ శాఖను కుదిపేసింది. అది వ్యవసాయ శాఖకు సవాల్‌గా మారింది. సెల్‌ఫోన్ల సాయంతో పంటలను సర్వే చేయాలని ఆదేశించింది. ఈ ...13లో

ఇదో రకం రిగ్గింగ్ !

పేదరిక అంచనాలు తారుమారు

- సార్వత్రిక సమరం ముందు మోడీ మాయాజాలం
- రేటింగ్స్ కోసం సానుకూల సూచీలు
- జీఐఆర్‌జీ సాయంతో తప్పుడు నివేదికలు

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోడీ జనవరిలో ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షెహర్‌లో చెప్పిన మాట గుర్తుందా? తన ప్రభుత్వ హయాంలో...పది సంవత్సరాల కాలంలో దేశంలోని పాతిక కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని అప్పుడు మోడీ సెలవిచ్చారు. తన ప్రభుత్వ ఇమేజ్‌ని పెంచుకోవడానికి మోడీ ఓ పథకం ప్రకారమే పేదరికం నుండి బయటపడిన వారి సంఖ్యను ఎక్కువ చేసి చూపారు. ఇది కూడా రిగ్గింగ్ వంటిదే. 'ది రిపోర్టర్స్ కలెక్టివ్' అనే సంస్థ జరిపిన పరిశోధనలో ప్రధాని వాదనలోని డొల్లతనం బయటపడింది. ఐరాస మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపీఐ) వంటి కొన్ని సంస్థలు ఇచ్చిన ర్యాంకింగ్స్‌కు ప్రతిగా ప్రధాని కార్యాలయం ఆదేశాల మేరకు చేపట్టిన చర్యల ఫలితంగా ఇలాంటి సందేహాస్పదమైన గణాంకాలు ప్రచారంలోకి వచ్చాయి.

అనుకూల రేటింగ్స్ కోసం...

ఐరాస ఎంపీఐలో మన దేశం పేలవమైన స్థానంలో నిలిచింది. భారతీయ ర్యాంకింగును మెరుగుపరిచే విధంగా ప్రపంచ ఆకలి సూచికలోని కీలకమైన పారామితులను మార్చడానికి మోడీ ప్రభుత్వం గతంలో స్వచ్ఛంద సంస్థలను ప్రభావితం చేసింది. అదే విధంగా జీఐఆర్‌జీ అనే సంస్థ సాయంతో ప్రభుత్వం పేదరికంపై ఓ సూచికను సృష్టించి ఎన్నికల సమయంలో జనంలో ప్రచారంలో పెట్టింది. ఐరాస సూచీ సహా మొత్తం 30 సూచికలను ప్రభుత్వం పర్యవేక్షించి సమీక్షించిందని, వాటిలో తాను అనుకున్న మార్పులు చేసి తనకు గొప్పదనాన్ని ఆపాదించుకున్నదని నీతి ఆయోగ్‌కు చెందిన సీనియర్ సలహాదారు ఒకరు చెప్పారు. వర్ధమాన దేశాల్లో అంతర్జాతీయ రేటింగ్ సంస్థలకు ప్రభుత్వాల నుండి హెచ్చరికలు వస్తుంటాయి. ఆ సంస్థలపై నియంత్రణ కోసం ప్రభుత్వాలు కొన్ని నిబంధనలు రూపొందిస్తాయి. దీంతో రేటింగ్స్ ఆయా ప్రభుత్వాలకు అనుకూలంగానే వస్తాయి.

అనుకూల సూచికలతోనే సర్వేలు

పేదరిక సూచిక విధివిధానాలు ఖరారు కాకముందే దాని ఫలితాలు తనకు అనుకూలంగా వచ్చేలా చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. భారత ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగానే దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందని ఆ సూచిక చెప్పుకొచ్చింది. ఈ సమాచారాన్ని 2023 జూలైలో విడుదల చేశారు. అది సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి బాగా ఉపయోగపడింది. ఫలితాలను తారుమారు చేయడానికి, తాను ముందుగా నిర్ణయించిన విధంగా అవి అనుకూలంగా రావడానికి ప్రభుత్వం కొన్ని సూచికలను ఎంపిక చేసుకుంది. దేశంలో పేదరికం తగ్గిందంటూ ఆ సూచికలు తప్పుదోవ పట్టించాయి. పిల్లల్లో పోషకాహారం, ఆరోగ్యం వంటి సూచికలు పేదరికం అధికంగా ఉన్నదని చెబుతాయి కనుక వాటిని పరిగణనలోకి తీసుకోలేదు. ఫలితంగా జరిగిందేమిటి? అంతర్జాతీయ సూచికతో పోలిస్తే మన దేశానికి చెందిన పేదరిక సూచిక దేశంలో పేదరిక స్థాయి తక్కువగా ఉన్నదని చెప్పింది.



టాస్క్‌ఫోర్స్ సూచనకు భిన్నంగా...

అప్పటికే తారుమారైన పేదరిక సూచికకు నీతి ఆయోగ్ అధికారులు మరింత మసిబూసి మారేడుకాయ చేశారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన 2013-14 తర్వాత దేశంలో పాతిక కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారంటూ వారు ప్రచారం మొదలు పెట్టారు. అంతేకాదు...2024-25 నాటికి పేదరిక స్థాయి సింగిల్ డిజిట్‌కు చేరుతుందని కూడా గొప్పలు చెప్పారు. పేదలు అనే పదానికి నిర్వచనం ఏమిటి? కనీస స్థాయి కంటే తక్కువ కేలరీలు తీసుకునే వారిని పేదలుగా పరిగణిస్తారు. అసలు దారిద్ర్య రేఖను నిర్ణయించడంపై కూడా వివాదాలు నడిచాయి. దీనిపై యూపీఏ ప్రభుత్వం నియమించిన కమిటీ 2014 జూన్‌లో నివేదికను అందజేసింది. అయితే మోడీ ప్రభుత్వం దానిని ఇప్పటి వరకూ ఆమోదించలేదు.

పేదరికంపై పోరాడేందుకు ఓ స్పష్టమైన దారిద్ర్య రేఖను నిర్ణయించాలని 2015లో మోడీ ప్రభుత్వం నియమించిన టాస్క్‌ఫోర్స్ సిఫార్సు చేసింది. ఆదాయంతో నిమిత్తం లేకుండా పేదరికాన్ని అంచనా వేసే ఎంపీఐని అది పరిశీలించింది. అయితే అది దారిద్ర్య రేఖకు మద్దతుగా ఉండాలని, అంతే తప్ప దానికి ప్రత్యామ్నాయం కాకూడదని చెప్పింది. అయితే తాను ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ ఏమి చేయకూడదని చెప్పిందో దశాబ్ద కాలం తర్వాత మోడీ ప్రభుత్వం అదే పని చేస్తోంది.

ప్రభుత్వ అనుకూల జీఐఆర్‌జీ

ఎంపీఐ సాయంతో ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ 2010 నుండి వార్షిక అంతర్జాతీయ పేదరిక సూచికలు విడుదల చేస్తోంది. ఐరాస అభివృద్ధి కార్యక్రమం కూడా ఈ కసరత్తులో భాగస్వామి అయింది. ఆదాయం, వ్యయాన్ని మాత్రమే కాకుండా ప్రజల జీవితంలో కీలకమైన మూడు కోణాలు...విద్య, ఆరోగ్యం, జీవన ప్రమాణాలను కూడా అది పరిశీలిస్తోంది. అది 2018లో ఇండియాకు 53వ స్థానం (మొత్తం దేశాలు 105) ఇచ్చింది. ఆ మరుసటి సంవత్సరంలోనూ మనకు అదే స్థానం (మొత్తం దేశాల సంఖ్య 101) వచ్చింది. 2020లో అప్పటి క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్ గాబా 'గ్లోబల్ ఇండిసెస్ ఫర్ రిఫార్మ్ అండ్ గ్రోత్' (జీఐఆర్‌జీ) పేరిట ఓ కొత్త కసరత్తును ప్రారంభించారు. దీని కింద 19 మంత్రిత్వ శాఖలు, విభాగాలు మొత్తం 30 సూచీలను నిర్ధారించాల్సి ఉంది. భారత్ పనితీరు సరిగా లేని సూచీలను అది విస్మరించింది. ప్రభుత్వ అధికారులు ప్రస్తుతం పరిశీలిస్తున్న అంతర్జాతీయ ఎంపీఐ ఈ సూచీలలో ఒకటి. దీనిని పర్యవేక్షించి, సొంత వర్షన్‌ను సృష్టించే బాధ్యతను నీతి ఆయోగ్‌కు అప్పగించారు. సూచిక కోసం 75వ కుటుంబ వినియోగ సర్వే (జాతీయ శాంపిల్ సర్వే) సమాచారాన్ని తీసుకోవాలని ప్రధాని కార్యాలయం సలహా ఇచ్చింది. అయితే ఇది అంతర్జాతీయ సూచికకు భిన్నంగా ఉంది. ఆ సూచిక జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేను పరిగణనలోకి తీసుకుంటుంది. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయమేమంటే కీలకమైన జాతీయ శాంపిల్ సర్వే సమాచారాన్ని ప్రభుత్వం బహిర్గతం చేయడం లేదు.

అంతర్జాతీయ ఎంపీఐకి భిన్నంగా...

ఎంపీఐకి జాతీయ శాంపిల్ సర్వే (ఎన్‌ఎస్‌ఎస్) సమాచారాన్ని ఉపయోగించుకోవాలన్న ఆలోచన ఫలించలేదు. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్‌ఎస్‌ఓ) కొన్ని సందేహాలు వ్యక్తం చేసింది. ఎంపీఐకి చెందిన అన్ని సూచికలను ఎన్‌ఎస్‌ఎస్ పరిగణనలోకి తీసుకోలేదని ఎత్తిచూపింది. ఉదాహరణకు చిన్నారుల్లో మరణాల రేటు, పాఠశాలలో చిన్నారులు ఎన్ని సంవత్సరాలు విద్యాభ్యాసం చేశారు అనే సూచీలు అందులో లేవు. కాగా 2021లో నీతి ఆయోగ్ తొలిసారి జాతీయ ఎంపీఐని ప్రచురించింది. దేశ జనాభాలో 25.01 శాతం మంది పేదలు ఉన్నారని అది తెలిపింది. అయితే అదే సంవత్సరం అంతర్జాతీయ ఎంపీఐ చూపిన దాని కంటే ఇది మూడు శాతం తక్కువ. ఈ రెండు సూచికలు పేదరికాన్ని అంచనా వేయడానికి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేనే పరిగణనలోకి తీసుకున్నప్పటికీ అవి తీసుకున్న పారామితులలో కీలక వ్యత్యాసాలు ఉన్నాయి. దేశీయ ఎంపీఐలో 12 పారామితులు ఉంటే అంతర్జాతీయ ఎంపీఐలో పది ఉన్నాయి. అంతటితో కథ ముగియలేదు.

బ్యాంక్ ఖాతా ఉంటే పేదలు కారట

పేదరిక నిర్ణయంలో ప్రభుత్వం కొత్తగా 'జీవన ప్రమాణం' అనే పారామితిని చేర్చింది. దీని ప్రకారం...కుటుంబంలో ఎవరైనా ఒకరికి బ్యాంక్ లేదా పోస్టాఫీసులో అకౌంట్ ఉంటే అది పేద కుటుంబం కాదు. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ సమాచారం ప్రకారం దేశంలో 90 శాతం మందికి బ్యాంక్ ఖాతాలు ఉన్నాయి. ఏదేమైతేనేం...తొలి జాతీయ ఎంపీఐ తనకు అప్పగించిన 'పని'ని పూర్తి చేసింది. అంతర్జాతీయ ఎంపీఐ చూపిన పేదల సంఖ్య కంటే జాతీయ ఎంపీఐ 3.7 కోట్ల మందిని తక్కువగా చూపింది. ప్రభుత్వం భవిష్యత్ అంచనాల కోసం ఇప్పుడు దీనినే పరిగణనలోకి తీసుకుంటోంది. రెండవ జాతీయ పేదరిక సూచికను గత సంవత్సరం జూలైలో విడుదల చేశారు. 2020 జూన్‌లో నీతి ఆయోగ్ చెప్పిన మాటలనే ఇది కూడా వల్లె వేస్తూ దేశంలో పేదరికం తగ్గిపోతోందని చెప్పింది. 2019, 2021లో నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేల ఆధారంగా దీనిని రూపొందించారు. ఇందులో కూడా అంతర్జాతీయ ఎంపీఐతో పోలిస్తే జాతీయ ఎంపీఐలో పేదల సంఖ్య 1.5 శాతం మేర తక్కువగా ఉంది.

జన్ ధన్‌తోనే ఖాతాలు పెరిగాయి

2015-16, 2019-21 మధ్యకాలంలో విడుదలైన రెండు జాతీయ సూచికలను పోల్చి చూసిన కేంద్ర ప్రభుత్వం దేశంలో 13.5 కోట్ల మంది పేదరికం నుండి విముక్తి చెందారని ఘనంగా చెప్పుకుంది. అయితే ప్రభుత్వం ఈ రెండు సందర్భాలలోనూ ఒకే జనాభా అంచనాలను వాడుకున్నదని నిపుణులు ఎత్తిచూపారు. మోడీ అధికారంలో ఉన్న 2013-14, 2022-23 మధ్యకాలంలో 24.9 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారని ఈ ఏడాది జనవరిలో నీతి ఆయోగ్ విడుదల చేసిన ఓ పత్రం చెబుతోంది. ఇందుకు ఎన్‌హెచ్‌ఎఫ్‌ఎస్ సమాచారాన్ని రుజువుగా చూపింది. అయితే దశాబ్ద కాలంలో సమాచారం అందుబాటులో ఉన్నది కేవలం రెండు సంవత్సరాల కాలంలో మాత్రమే. మిగిలిన ఎనిమిది సంవత్సరాల కాలంలో సర్వేలే చేయలేదు. 'బ్యాంక్ ఖాతాలు' గణనీయంగా పెరిగాయని సూచిక తెలిపింది. 2013-14లో దేశంలోని 58 శాతం మందికి బ్యాంక్ ఖాతాలు లేవని, ఇప్పుడు ఆ శాతం 3.69 శాతానికి తగ్గిందని చెప్పింది. బ్యాంక్ ఖాతాలు పెరగడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన జన్ ధన్ యోజన పథకమే ప్రధాన కారణం. ఈ గణాంకాలను చూపించే దేశంలో పాతిక కోట్ల మంది పేదరికం నుండివ బయటపడ్డారని మోడీ చెప్పుకున్నారు.

బిజినెస్

యూపీఐ లావాదేవీల రికార్డ్

- డిసెంబర్‌లో 1673 కోట్లుగా నమోదు
- 2024లో 46 శాతం వృద్ధి



న్యూఢిల్లీ : దేశంలో డిజిటల్ చెల్లింపులు నూతన రికార్డ్‌లను సృష్టిస్తున్నాయి. 2024 నవంబర్‌తో పోల్చితే డిసెంబర్‌లో 8 శాతం పెరిగి 1673 కోట్ల లావాదేవీలకు చేరాయి. 2016 ఏప్రిల్‌లో యూపీఐ లావాదేవీలు ప్రారంభమైనప్పటి నుంచి గడిచిన నెలల లావాదేవీలు అత్యధికం కావడం విశేషమని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) బుధవారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. 2024 నవంబర్‌లో రూ.21.55 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరగ్గా.. డిసెంబర్‌లో 8 శాతం పెరిగి రూ.23.25 లక్షల కోట్లకు ఎగిశాయి. 2023తో పోలిస్తే 2024లో లావాదేవీలు 46 శాతం పెరుగుదల ఉంది. 2023లో 11800 కోట్ల లావాదేవీలు జరిగితే 2024 డిసెంబర్‌లో 17200 కోట్లకు చేరాయి. 2023లో రూ.183 లక్షల కోట్లకు చేరుకున్న యుపిఐ చెల్లింపులు.. 2024లో రూ.247 లక్షల కోట్లకు ఎగిశాయి. గతేడాది పర్సన్ టూ మర్చంట్ లావాదేవీలు జరగడం వల్లే లావాదేవీల సంఖ్య పెరిగింది. నవంబర్ నెల లావాదేవీలతో పోలిస్తే డిసెంబర్ నెలలో 510 మిలియన్ల నుంచి 540 మిలియన్ల లావాదేవీలు పెరిగాయి. నవంబర్‌లో ప్రతీ రోజూ సగటున రూ.71,840 కోట్ల యుపిఐ చెల్లింపులు జరగ్గా.. డిసెంబర్‌లో ఈ సగటు రూ.74,990 కోట్లకు చేరుకుంది. 2023 డిసెంబర్ నెలతో పోలిస్తే 2024 డిసెంబర్‌లో లావాదేవీల్లో 39 శాతం పెరగ్గా.. లావాదేవీల పరంగా 28 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. మరోవైపు 2024 నవంబర్ నెలలో 35.9 కోట్ల ఫాస్టాగ్ లావాదేవీలు జరిగితే డిసెంబర్ నెలలో 38.2 కోట్ల లావాదేవీలు జరిగాయి.

డిసెంబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.1.77 లక్షల కోట్లు



న్యూఢిల్లీ : పన్ను వసూళ్లలో ప్రభుత్వ ఖజానా కలకలలాడుతోంది. ప్రతీ నెల వస్తు సేవల పన్ను (జీఎస్టీ)లు పెరుగుతూ పోతున్నాయి. 2024 డిసెంబర్‌లో రూ.1.77లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లయ్యింది. రూ.1.7 లక్షల కోట్ల ఎగువన పన్ను వసూళ్ల చోటు చేసుకోవడం పదోసారి. 2023 ఇదే చివరి నెలలో రూ.1.65 లక్షల కోట్ల పన్ను వసూళ్ల జరిగాయి. దీంతో పోల్చితే గడిచిన నెల వసూళ్లలో 7.3 శాతం పెరుగుదల చోటు చేసుకుందని బుధవారం కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. ఇందులో సీ జీఎస్టీ కింద రూ.32,836 కోట్లు, ఎస్జీఎస్టీ కింద రూ.40,499 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ కింద రూ. 91,200కోట్లు, సెస్‌ల రూపంలో రూ.12,300 కోట్లు చొప్పున నమోదయ్యాయి. దిగుమతులపై విధించిన పన్నుల నుంచి వచ్చిన రెవెన్యూ 4 శాతం పెరిగి రూ.44,268 కోట్లుగా ఉంది. 2024 ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.2.10 లక్షల కోట్లు వసూళ్ల నమోదయ్యాయి.

ఈజీమైట్రిప్ సీఈఓ నిషాంత్ పిట్టి రాజీనామా

న్యూఢిల్లీ : ఆన్‌లైన్ టికెటింగ్, బుకింగ్ వేదిక ఈజీ మై ట్రిప్ సంస్థ సీఈఓ నిషాంత్ పిట్టి రాజీనామా చేశారు. వ్యవస్థాపకుల్లో ఒక్కరైన నిషాంత్ వ్యక్తిగత కారణాల రీత్యా ఆ బాధ్యతల నుంచి వైదొలిగినట్టు బుధవారం తెలిపారు. ఇది జనవరి ఒక్కటో తేది నుంచే అమల్లోకి వస్తుందని రెగ్యులేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చారు. కాగా.. ప్రస్తుతం సంస్థ సీఎఫ్‌ఓగా ఉన్న మరో సహ వ్యవస్థాపకుడు, నిషాంత్ పిట్టి సోదరుడు రికాంత్ పిట్టిని తక్షణం సీఈఓగా నియమిస్తూ కంపెనీ నిర్ణయం తీసుకుంది.

ఇక ఎయిరిండియా విమానాల్లో వైఫై సేవలు



న్యూఢిల్లీ : టాటా గ్రూపునకు చెందిన ఎయిరిండియా దేశంలోనే తొలిసారి తన విమానాల్లో వైఫై ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్టు ప్రకటించింది. ఎయిర్‌బస్ ఎ350, బోయింగ్ 787-9తో పాటు ఎంపిక చేసిన ఎ321 నియో విమానాల్లో ఈ సేవలు లభిస్తాయని వెల్లడించింది. ప్రస్తుతం న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్ వంటి అంతర్జాతీయ మార్గాల్లో నడుస్తున్న ఎయిర్‌బస్ ఎ350, ఎయిర్‌బస్ ఏ321 నియో, బోయింగ్ బి787-9 ఎయిర్ క్రాఫ్ట్‌లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎయిరిండియా వైఫై సేవలను అందిస్తోంది. దీనికి కొనసాగింపుగా దేశీయంగానూ ఈ సేవలను ప్రారంభించినట్టు తెలిపింది.

గేటెడ్ కమ్యూనిటీలకు గైడ్‌లైన్స్ ఇవ్వండి

పోలీసులకు హైకోర్టు ఆదేశం



హైదరాబాద్ : ఖరీదైన విలాల్లో నివాసం ఉండే వాళ్లకు చట్టపరమైన హక్కులు దెబ్బతినకుండా అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. అనేక మంది ఖరీదైన విల్లాల్లో నివాసం ఉంటున్నందున అవన్నీ పెద్ద సంఖ్యలో ఉన్నందున అక్కడ చట్టపరంగా కార్యకలాపాలు కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. విల్లాల్లో ఏవిధమైన చర్యలు తీసుకోవాలో ప్రత్యేకంగా చట్ట నిబంధనలు లేవని, అవన్నీ తెలంగాణ అపార్ట్‌మెంట్ యాక్ట్ కిందనే నిర్వహణలో ఉన్నాయని చెప్పింది. హైదరాబాద్ పోలీస్ యాక్ట్ కింద చర్యలు తీసుకునేందుకు పోలీసులకు అధికారం ఉన్నందున ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. విల్లాల అసోసియేషన్లకు పోలీసులు గైడ్‌లైన్స్ జారీ చేయాలని,. గేటెడ్ కమ్యూనిటీల్లో జరిగే అసాంఘిక, చట్టవిరుద్ధమైన కార్యకలాపాల నియంత్రణకు చర్యలు చేపట్టే అధికారం పోలీసులకు ఉందని చెప్పింది. అపార్ట్‌మెంట్స్, విల్లాల్లో ఏం చేయాలో, ఏం చేయకూడదో కూడా పోలీసులు గైడ్‌లైన్స్ జారీ చేసి ఆయా అసోసియేషన్లకు తెలియజేయాలంది.విల్లాల్లో కూడా సీనియర్‌సిటిజెన్స్, రిటైర్డు ఎంప్లాయిస్, మహిళలతో సబ్ కమిటీలు వేయాలని, విల్లాల్లో కూడా సబ్ కమిటీలు వేయాలని, ఫిర్యాదులను ఆ సబ్ కమిటీ పర్యవేక్షణ చేయాలని, ఒక యాప్ ఏర్పాటు చేసి దాంట్లో ఫిర్యాదు చేసే వాళ్ల సమాచారాన్ని గోప్యంగా ఉండేలా చూడాలని, ఫిర్యాదుల్లో క్రిమినల్ వ్యవహారాల అంశాలు ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది

హైదరాబాద్ కేపీహెచ్‌బీలోని ఇందూ ఫార్చ్యున్ ఫీల్డ్ విల్లాల కమ్యూనిటీలో అక్రమ కార్యకలాపాలపై అందులో ఉండే సీహెచ్ హరిగోవిందరెడ్డి వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి పైవిధంగా తీర్పు చెప్పారు.

పుష్ప నిర్మాతలను అరెస్ట్ చేయొద్దు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

సంధ్య థియేటర్ తొక్కిసలాట సంఘటన నేపథ్యంలో పోలీసులు నమోదు చేసిన కేసులో పుష్ప-2 నిర్మాతలు యలమంచిలి రవిశంకర్, యర్నేని రవిలను అరెస్టు చేయరాదని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. పోలీసులు విచారణ జరపవచ్చునని, పోలీసుల విచారణకు నిర్మాతలు సహకరించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అల్లు అర్జున్ రావడం వల్ల తొక్కిసలాట జరగడంతో వివాహిత మరణించింది.

ఆమె కొడుకుకు తీవ్ర గాయాలయ్యాయి. దీనిపై నమోదైన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో నిర్మాతల పేర్లు కూడా ఉంటడంతో వాళ్లిద్దరూ హైకోర్టు నుంచి అరెస్ట్ చేయరాదని మధ్యంతర ఉత్తర్వులు పొందారు. ఇప్పటికే అరెస్టయిన థియేటర్ మేనేజర్, అల్లు అర్జున్ వ్యక్తిగత సిబ్బందిలకు బెయిల్ ఇవ్వాలనే పిటిషన్‌పై 6న హైకోర్టు విచారణ చేయనుంది.

అణు స్థావరాల వివరాలు.. మార్పిడి చేసుకున్న భారత్- పాక్

న్యూఢిల్లీ : భారత్, పాకిస్తాన్ తమ దేశాల్లోని అణు స్థావరాల జాబితాను పరస్పరం మార్పిడి చేసుకున్నాయి. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా పాటించాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒక దేశంలోని అణు కేంద్రాలపై మరో దేశం దాడి చేయకూడదనే ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఈ జాబితాను అందజేసుకున్నాయి. ఇరుదేశాలు ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తి చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. "దౌత్యమార్గాల ద్వారా భారత్, పాకిస్తాన తమ అణు స్థావరాల జాబితాను పంచుకున్నాయి. ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తయ్యింది. కాశ్మీర్ సమస్యతో పాటు ఉగ్రవాదంపై కూడా రెండు దేశాల మధ్య జాబితా మార్పిడి జరిగింది. ఈ జాబితాను ఇలా ఇచ్చిపుచ్చుకోవడం ఇది వరుసగా 34వ సారి" విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.1988 డిసెంబర్ 31న అణు స్థావరాలపై దాడులకు వ్యతిరేకంగా ఇరుదేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ వివరాలను పరస్పరం అందజేసుకుంటున్నాయి. ఒప్పందం ఆర్టికల్-2 నిబంధన ప్రకారం ప్రతి సంవత్సరం అణు స్థావరాల సమాచారం అందజేసుకోవాలి. దీని ప్రకారం 1992 జనవరి 1 నుంచి ప్రతి సంవత్సరం అదే రోజు అణు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి.

ఎనిమిది మంది పాక్ పౌరులకు 20ఏండ్ల జైలు శిక్ష

ముంబయి : డ్రగ్స్ కేసులో ఎనిమిది మంది పాకిస్తాన్ పౌరులకు ముంబయి కోర్టు జైలు శిక్ష విధించింది. 2015లో దాదాపు రూ.7కోట్ల విలువైన 200 కిలోల డ్రగ్స్ కేసులో ఒక్కొక్కరికి 20 ఏండ్ల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద వీరిని దోషులుగా నిర్ధారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి వారికి శిక్షలు ఖరారు చేశారు. గరిష్ఠంగా 20 ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ.2లక్షల చొప్పున జరిమానా విధించారు.

2015లో గుజరాత్ తీరంలో హెరాయిన్‌ను తరలిస్తున్న బోటును భారత కోస్ట్‌గార్డు అధికారులు పట్టుకున్నారు. ఆ బోటులో 11 డ్రమ్ములు, గోధుమ వర్ణంలోని పొడితో కూడిన 20 ప్లాస్టిక్ పౌచ్‌లను గుర్తించారు. ఆ ప్యాకెట్లలోని పదార్థాన్ని గుర్తించగా.. హెరాయిన్ అని తేలింది. ఎనిమిది మంది పాకిస్తాన్ పౌరులతో పాటు మూడు శాటిలైట్ ఫోన్‌లు, జీపీఎస్ నావిగేషన్ చార్ట్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు. నిందితులకు గరిష్ఠంగా శిక్ష విధించాలని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేసేవారికి ఈ తీర్పు హెచ్చరికగా ఉండేలా చూడాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుమేశ్ పుంజ్వానీ కోర్టును అభ్యర్థించారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. ఈ కేసులో దోషులకు శిక్షలు ఖరారు చేశారు.

ఖాకీ చేతిలో గద

- సంభాల్ కిష్కింధ రథయాత్రలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అనుజ్ చౌదరి అనుచిత ప్రవర్తన
- యోగి పాలనలో శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసుల తీరుపై విమర్శలు





సంభాల్ : హనుమంతుడి జన్మస్థలమైన కర్నాటక నుంచి కిష్కింధ రథయాత్ర చేపట్టాక.. సంభాల్‌లోని పురాతన కార్తికేయ మహదేవ్ ఆలయానికి చేరుకున్నది. గోవిందానంద సరస్వతి మహరాజ్ భారీ పోలీసు బలగాల సమక్షంలో దర్శనం, పూజలు చేశారు. ఈ సందర్భంగా రథయాత్ర ముస్లిం ప్రాబల్యం ఉన్న ఖగ్గు సరాయ్ ప్రాంతం గుండా సాగింది. శాంతి భద్రతలను కాపాడాల్సిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ (సీఓ) అనుజ్ చౌదరే రథయాత్ర ముందు చేతిలో గద పట్టుకుని నడవడం చర్చనీయాంశమైంది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

చేతిలో గద్దె పట్టుకుని నడవడంపై సీఓ అడిగిన ప్రశ్నకు, రథయాత్ర ముందు నిలబడి ఉండమని గురూజీ తనకు సూచించారని చెప్పారు. యూనిఫాంలో గద పట్టుకోవడం పాపం కాదు. సనాతన్‌తో పాటు ఇతర వ్యక్తులందరికీ భద్రతను అందించడానికి మేం ఇక్కడ ఉన్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. అంతా ప్రశాంతంగా పూర్తయిందంటూ బుకాయించే ప్రయత్నం చేశారు.

ఈ యాత్ర ఖగ్గు సరాయ్‌లోని పురాతన కార్తికేయ మహదేవ్ ఆలయానికి కూడా చేరుకుంది, 46 ఏండ్ల తర్వాత ఆలయం తెరవటం కూడా వివాదస్పదమైన విషయం విదితమే.

శ్రీరామ్, జై రామ్, జై జై రామ్, జై భజరంగబలి నినాదాల మధ్య, గోవిందానంద సరస్వతి మహరాజ్ హనుమాన్ జీ విగ్రహాన్ని ఎత్తుకుని పురాతన ఆలయానికి వెళ్లారు. ఆచారాల ప్రకారం పూజలు చేశారు. ఈ మొత్తం కార్యక్రమంలో పలువురు పోలీస్ స్టేషన్‌ల ఇన్‌చార్జీలు, పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. సమాజ్ వాదీ పార్టీ ఎంపీ జియావుర్ రెహమాన్ బుర్కే ఇంటి ముందు కూడా యాత్ర సాగటం మతవిద్వేషాలకు మరింత ఆజ్యం పోసేలా ఉన్నదని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

మలక్‌పేటలో కానిస్టేబుల్ ఆత్మహత్య

- వరుస ఘటనలతో పోలీసు శాఖలో కలకలం



(ఫైల్)

నవతెలంగాణ- హైదరాబాద్

రాష్ట్ర పోలీసు శాఖలో వరుసగా ఆత్మహత్యల ఘటనలు కలకలం రేపుతున్నాయి. తాజాగా బుధవారం హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ జటావత్ కిరణ్(36) ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మలక్‌పేటలో జరిగింది. మలక్‌పేటలో నివాసముంటున్న కానిస్టేబుల్ ఉదయం ఇంట్లో ఉరేసుకున్నాడు. కుటుంబీకులు ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కిరణ్ 2014బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్‌గా గుర్తించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తొలిరోజు లాభాల్లో మార్కెట్లు



ముంబయి : కొత్త ఏడాది తొలిరోజు దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ప్రారంభమయ్యాయి. కొనుగోళ్ల మద్దతుతో బీఎస్‌ఈ సెన్సెక్స్ 368.74 పాయింట్లు లాభపడి 78,507కు చేరింది. ఇంట్రాడేలో 77,898- 78,756 మధ్య సూచీ కదలాడింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 98.10 పాయింట్ల లాభంతో 23,742.90 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్ అండ్‌టీ, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, జొమాటో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎస్బీఐ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.

సైబర్ నేరగాళ్ల మోసానికి విద్యార్థి బలి

- కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్ లో విషాదం



(ఫైల్)

వీణవంక : సైబర్ నేరగాళ్ల వలకు చిక్కి విలవిలలాడిన ఓ విద్యార్థి చివరకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్ లో జరిగింది. తక్కువ పెట్టుబడితో అధిక డబ్బు ఆర్జించవచ్చని ఆశచూపిన మోసగాళ్లు. విడతల వారీగా 90 వేలు కొట్టేశారు. ఇంట్లో తెలిస్తే ఏమవుతుందోనని భయపడిన యువకుడు. ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. 2024లో ఎందరినో బలితీసుకున్న సైబర్ క్రైమ్ మాఫియా. కొత్త ఏడాదిలోనూ ఓ ఇంటి దీపాన్ని ఆర్పేసింది.



సుప్రీంకోర్టు కమిటీ సమావేశ ఆహ్వానానికి
ఎస్కేఎం తిరస్కరణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రైతుల నిరసనపై జనవరి 3న జరగనున్న సుప్రీంకోర్టు ప్యానెల్ సమావేశానికి వచ్చిన ఆహ్వానాన్ని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) తిరస్కరించింది. అలాగే, కేంద్ర ప్రభుత్వంతో విధానపరమైన సమస్యలపై రైతులు పోరాడుతున్నారని, కోర్టు జోక్యాన్ని అంగీకరించటం లేదని తెలిపింది. కనుక ఇందులో కోర్టుకు ఎటువంటి పాత్ర లేదని స్పష్టం చేసింది. రైతు సమస్యలపై చర్చించేందుకు సుప్రీంకోర్టు నియమించిన అత్యున్నత అధికార కమిటీ జనవరి 3న జరిగే సమావేశంలో తమ సమస్యలపై చర్చించడం లేదని బుధవారం తెలిపింది. శంభు, ఖానౌరీ సరిహద్దుల్లో ఎస్కేఎం, కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో పది నెలలకు పైగా రైతుల ఆందోళనలు జరుగుతు న్నాయి. రెండు సరిహద్దుల వద్ద దిగ్బంధం నేపథ్యంలో రైతుల సమస్యలపై చర్చకు సమావేశానికి హాజరు కావాలని అత్యున్నత న్యాయస్థానం ప్యానెల్ ఆహ్వానించినప్పటికీ, బుధవారం పంచకులలో జరిగిన సమావేశంలోని నిర్ణయాన్ని ఎస్కేఎం ప్రకటించింది. పంజాబ్, హర్యానా హైకోర్టు మాజీ న్యాయమూర్తి నవాబ్ సింగ్ నేతృత్వంలో సుప్రీంకోర్టు 2024 సెప్టెంబర్‌లో కమిటీని ఏర్పాటు చేసింది.

పంజాబ్-హర్యానా సరిహద్దులో కొనసాగుతున్న రైతుల నిరసనలపై సుప్రీంకోర్టు నిర్ణయానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ఆందోళనను ముగించేందుకు నిరసన తెలిపిన రైతులతో చర్చలు జరపడంపై మంత్రిని అడిగినప్పుడు "సుప్రీంకోర్టు జైసే నిర్ణయ్ దే రహా హై, ఉస్కే హిసాబ్ సే కార్యవాహి హెూగీ (సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం" అని మంత్రి అన్నారు. ఆందోళన చేస్తున్న రైతులు తమతో చర్చలు జరపాలని కేంద్రాన్ని అభ్యర్థించగా, ప్రస్తుతం సుప్రీం కోర్టు ఈ అంశాన్ని పరిశీలిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

చర్చలు సఫలమైతేనే వైద్యం తీసుకుంటాను



రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ వైద్య సహాయం తీసుకునేలా ఒప్పించే ప్రయత్నాలను పంజాబ్ ప్రభుత్వం బుధవారమూ కొనసాగించింది. దీనికి సంబంధించి రైతు నాయకులతో కూడా చర్చలు జరిగాయని మాజీ అదనపు డీజీపీ జస్కరన్ సింగ్ చెప్పారు. గత కొన్ని రోజులుగా జస్కరన్ సింగ్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ బృందం దల్లేవాల్ వైద్య సహాయం తీసుకోవాలని ఒప్పించేందుకు అనేక ప్రయత్నాలు చేసింది. అయితే ఇప్పటివరకు ఆయన నిరాకరిస్తూనే వచ్చారు. చర్చలు జరిపితేనే తాను వైద్యం తీసుకుంటానని స్పష్టం చేశారు.

80 లక్షల మంది రైతులను
ప్రభుత్వం మోసం చేస్తోంది

విజయవంతంగా రైతు భరోసాని ఎగ్గొట్టారు : రాష్ట్ర ప్రభుత్వంపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



నవతెలంగాణ-సంగారెడ్డి

రైతుభరోసాను ఎగొట్టి.. విజయవంతంగా 80 లక్షల మంది రైతులను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌తో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రైతు భరోసాలో కోతలు పెట్టడానికి సీఎం, మంత్రులు కష్టపడుతున్నారని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూడు పంటలకు రైతు భరోసా ఇవ్వాలన్న రేవంత్.. ఇప్పుడు మాట మార్చారని విమర్శించారు. రూ.10 వేలు కాదు రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పారని, ఇప్పటివరకు ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పుడు కొత్తగా రైతు భరోసా కోసం అప్లికేషన్లు అడుగుతున్నారని అన్నారు. రైతులకు బేడీలు వేసి అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇపుడు రైతుల్ని దరఖాస్తుల పేరుతో దోషుల్లా చూస్తోందని, రైతులు మళ్ళీ పైరవీకారులు, కాంగ్రెస్ నాయకుల ఇండ్ల చుట్టూ తిరిగేలా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమాచారం మొత్తం ఉన్నప్పటికీ.. మళ్లీ కొత్తగా అప్లికేషన్లు ఎందుకని ప్రశ్నించారు. పంట పండించే భూములకు రైతు భరోసా ఇస్తామంటున్నారని, దాంతో పండ్ల తోటలు, ఆయిల్ పామ్, చెరకు రైతులు నష్టపోతారని తెలిపారు. కొండలు, గుట్టలు ఉన్న భూములకు రైతు భరోసా ఇవ్వమంటున్నారని అన్నారు. కొండల్లో, గుట్టలో దళితులు, గిరిజనులు భూములు సాగు చేసుకుంటు న్నారని, వారంటే కాంగ్రెస్ పార్టీకి పట్టదా అని ప్రశ్నించారు. 4వ తేదీన క్యాబినెట్ మీటింగ్‌లో రైతు భరోసాపై చర్చిస్తారని తెలిసిందని, ఒక వేళ ఒకే పంట పండించే భూముల రైతులకి రైతు భరోసా ఇవ్వకపోతే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

2 లక్షలు పైన రుణాలు ఉన్న రైతులకు ఎప్పుడు రుణమాఫీ చేస్తారో సీఎం చెప్పాలన్నారు. తెలంగాణలో 54 లక్షల ఉపాధి హామీ కార్డులు ఉంటే 1.04కోట్ల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారని తెలిపారు. మే నెలలో ఉపాధిహామీ పనులకు రూ.850 కోట్లు కేంద్రం నుంచి వచ్చాయ న్నారు. ఈ డబ్బులు కూలీలకు ఇవ్వకుండా దారి మళ్లించారని.. మూడు నెలల్లో ఉపాధిహామీ డబ్బులు చెల్లించకపోతే వడ్డీతో సహా తిరిగి కేంద్రానికి చెల్లించాల న్నారు. 7 నెలలు అయినా ఉపాధిహామీ డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, ఆత్మకూరు నాగేష్, మనోహర్ గౌడ్, శివరాజ్ పాటిల్, మందుల వరలక్ష్మి, మధుసూదన్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని 'ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ' బలహీనపరుస్తున్నాయి

ఆప్ అధినేత కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు

- బీజేపీ తప్పులకు ఆర్‌ఎస్‌ఎస్ మద్దతిస్తుందా..? : ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్‌కు మాజీ సీఎం లేఖ

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో వచ్చే నెల ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ నేతలు ఓట్లను తొలగించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. బీజేపీ నేతల ఈ చర్యలపై కేజ్రీవాల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఓట్లే కీలకం. అలాంటి ఓట్లను తొలగించి ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీలు ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కి రాసిన లేఖలో పేర్కొన్నారు.

'గతంలో బీజేపీ నేతలు చేసిన తప్పులకు ఆర్‌ఎస్‌ఎస్ మద్దతిస్తుందా? బీజేపీ నేతలు ఓట్ల కోసం డబ్బును పంచారు. ఢిల్లీలోని దళితులు, పూర్వాంచల్ కమ్యూనిటీకి చెందిన వారి ఓట్లను బీజేపీ నేతలు తొలగించాలని ఆ లేఖలో ప్రస్తావించారు



శ్రమజీవుల పత్రిక : మంత్రి తుమ్మల

'నవతెలంగాణ' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ - ఖమ్మం

నవతెలంగాణ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర వ్యవసాయ, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా మంత్రి క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. శ్రమజీవుల పత్రిక నవతెలంగాణ.. మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. నిష్పక్షపాత వార్తలను అందించడంలో ఈ పత్రికకు మరేదీ సాటి రాదని తెలిపారు. ప్రజా సమస్యలపై పేదల పక్షాన వార్తలు రాస్తూ వారికి బాసటగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎన్డీ జావీద్, నవతెలంగాణ ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి కె. శ్రీనివాసరెడ్డి, డెస్క్ ఇన్‌చార్జి వీరేష్, సమన్వయ కమిటీ సభ్యులు ఇ. వెంకటేశ్వర్లు, కోటి శివారెడ్డి, సిబ్బంది లింగా వీరారెడ్డి, గుమ్మడి నరసయ్య, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, వరలక్ష్మి పాల్గొన్నారు.

డ్రగ్స్ రాకెట్ అక్రమార్కులపై 573 కేసులు

- డీసీఏ వార్షిక నివేదికను ఆవిష్కరించిన మంత్రి దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత సంవత్సరం ఔషధాల అక్రమార్కులపై 573 కేసులను డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులు నమోదు చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నివాసంలో డీసీఏ వార్షిక నివేదిక -2024ను డైరెక్టర్ జనరల్ కమలాసన్ రెడ్డితో కలిసి మంత్రి ఆవిష్కరించారు. అంతకు ముందు ఏడాది అంటే 2023లో కేవలం 56 కేసులు మాత్రమే నమోదు అయ్యాయి. గతేడాది వైద్యారోగ్యశాఖ నకిలీ మందుల రహిత రాష్ట్రమే లక్ష్యంగా ప్రయత్నాలు మొదలుపెట్టి ఒక్క ఏడాదిలో పదింతలు అధికంగా కేసులను నమోదు చేసింది. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ డీసీఏను మరింత బలోపేతం చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో నిషేధిత, నకిలీ మందులు, ఎంఆర్పీ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై, ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా రాష్ట్రానికి సరఫరా చేస్తున్న డ్రగ్స్ రాకెట్‌కు పాల్పడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తున్నట్టు తెలిపారు. డీసీఏ అధికారులను మంత్రి అభినందించారు. మందుల కొనుగోలు పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఏ జాయింట్ డైరెక్టర్ రాందాస్, డిప్యూటీ డైరెక్టర్‌లు రాజవర్ధనాచారి, పి.సరళ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు గోవింద సింగ్ నాయక్, అనిల్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హింసను అడ్డుకోండి

రాష్ట్రపతి, ప్రధానికి క్రైస్తవ నేతల వినతి

- దాడులు పెరగడంపై ఆందోళన

న్యూఢిల్లీ : దేశంలో క్రైస్తవులపై పెరుగుతున్న హింసకు అడ్డుకట్ట వేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని 400 మందికి పైగా క్రైస్తవ నేతలు, 30 చర్చి గ్రూపులు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశాయి. క్రిస్మస్ సీజన్ సమయంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో సమావేశమైన క్రైస్తవులను లక్ష్యంగా చేసుకొని హింస, బెదిరింపులు, అడ్డంకులు సృష్టించడం వంటి 14 ఘటనలు చోటుచేసుకోవడాన్ని వారు ప్రస్తావించారు. ఈ మేరకు పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. దానిపై థామస్ అబ్రహం, డేవిడ్ ఒనెసిము, జొవాబ్ లొహారా, రిచర్డ్ హోవెల్, మేరీ సారియా, సెడ్రిక్ ప్రకాష్ ఎస్‌జే, జాన్ దయాల్, ప్రకాష్ లూయిస్ ఎస్‌జే, జెల్హో కేహో, ఈహెచ్ ఖర్కాంగర్, అలెన్ బ్రూక్స్, కె.లోసి మావో, అఖిలేష్ ఎడ్గర్, మైకెల్ విలియమ్స్, ఏసీ మైకెల్, విజయేష్ లాల్ వంటి ప్రముఖ క్రైస్తవ నేతలు సంతకాలు చేశారు. దేశంలో క్రైస్తవుల పట్ల అసహనం, శతృత్వం పెరుగుతుండడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. క్రైస్తవులను లక్ష్యంగా చేసుకొని 720 ఘటనలు జరిగాయంటూ ఎవెంజెలికల్ ఫెలోషిప్ ఆఫ్ ఇండియాకు సమాచారం అందిందని, గత సంవత్సరం జనవరి-నవంబర్ మధ్య నమోదైన 760 కేసులను యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం నమోదు చేసిందని వారు వివరించారు. మత మార్పిడుల నిరోధక చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, మత స్వేచ్ఛకు ముప్పు పెరుగుతోందని, విద్వేష ప్రసంగాలు ఎక్కువయ్యాయని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను నిరాకరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో శాంతి స్థాపనకు కృషి చేయాలని వారు ప్రధానిని కోరారు. మతపరమైన మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న దాడుల విషయంలో వేగవంతమైన, నిష్పాక్షిక విచారణ జరిపించాలని క్రైస్తవ నేతలు రాష్ట్రపతి, ప్రధానికి విజ్ఞప్తి చేశారు. మత స్వేచ్ఛకు సంబంధించిన రాజ్యాంగ పరమైన హక్కులను పరిరక్షించేలా రాష్ట్రాలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. అన్ని మతాల ప్రతినిధులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని, తమకు ఇష్టమైన మత సంప్రదాయాన్ని ఆచరించేందుకు ప్రజలకు ఉన్న ప్రాథమిక హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు. భారత నైతిక చట్రానికి, ఆర్థిక సౌభాగ్యానికి, సామాజిక ఐకమత్యానికి సామరస్యమే కీలకమని వారు ఆ ప్రకటనలో అభిప్రాయపడ్డారు.



సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలకు మేము సైతం

- విరాళాలు అందించిన నవతెలంగాణ విలేకరులు

నవతెలంగాణ-జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలకు నవతెలంగాణ మెదక్ రీజియన్ మేనేజర్ రేవంత్‌కుమార్ సమక్షంలో బృందం రూ.16 వేలను విరాళంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామ్‌చందర్‌కు అందజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన వివిధ సంఘాల సమావేశంలో అందజేయగా.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతున్నదన్నారు. వారి సంక్షేమానికి ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తున్నారు తప్పా.. అమలు చేయడం లేదని విమర్శించారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ డివిజన్ రిపోర్ట్ సయ్యద్ మహబూబ్ అలీ, డివిజన్ ఇన్‌చార్జి శ్రీనివాస్, విలేకరులు చిరంజీవి, సిద్దు, నర్సింలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సైకిల్‌కు కాయకల్ప చికిత్స

- చంద్రబాబు,లోకేశ్‌తో ప్రశాంత్‌కిషోర్, రాబిన్‌శర్మ మంతనాలు
- తెలంగాణలో పార్టీ పూర్వవైభవానికి చర్యలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



(ఫైల్)

తెలుగుదేశం తెలంగాణ శాఖకు కాయకల్ప చికిత్స చేయాలని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తున్నది. ఈమేరకు అంతర్గత మంతనాలు జరుగుతున్నాయి. ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ, ఇక తెలంగాణ పార్టీపై దృష్టిపెట్టాలని యోచిస్తున్నది. పూర్తిస్థాయి రాష్ట్ర అధ్యక్షుడు సైతం తెలంగాణ పార్టీకి లేరు. ఇన్‌చార్జి పర్యవేక్షణలో నడుస్తున్నది. టీడీపీ తెలంగాణ శాఖకు జవజీవాలు అందించేందుకు ఆ ఆపార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక వ్యూహంతో ముందుకు పోతున్నారు. తొలి దశలో తెలంగాణలో పార్టీ పుంజుకోవడానికి, బలీయమైన శక్తిగా ఎదగడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలలో సూచించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్‌కిషోర్, షో టైమ్ రాబిన్‌శర్మలు చంద్రబాబు, లోకేశ్‌తో ఇటీవల హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. కాసాని జ్ఞానేశ్వర్ ఎన్నికల ముందు బీఆర్‌ఎస్‌లో చేరినతర్వాత టీడీపీ తెలంగాణలో చుక్కానిలేని నావలా తయారైంది. ఎన్టీఆర్ ట్రస్ట్ చేసే కార్యక్రమాలు, రాజకీయ ఘటనలకు అడపాదడపా స్పందించడం మినహా మరే ఇతర కార్యక్రమాలు లేవు. సభ్యత్వ నమోదు చేపట్టాలని చంద్రబాబు నెల రోజుల క్రితం జరిగిన పార్టీ సమావేశంలో ఆదేశించారు. ఈమేరకు రాష్ట్రానికి చెందిన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర నేతలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేశారు. అసెంబ్లీలో ప్రాతినిధ్యం కోల్పోవడంతో పార్టీ యంత్రాంగంలో స్తబ్దత నెలకొంది. పార్టీకి పునర్జీవం పోయడానికి ప్రశాంత్‌కిషోర్, రాబిన్‌శర్మ నివేదికలు అందజేశారనే ప్రచారం ట్రస్టభవన్‌లో జరుగుతున్నది. సీనియర్ నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డి లాంటి వారు కూడా బయటకు వెళ్లిపోవడంతో పార్టీకి పెద్ద దిక్కులేకుండా పోయింది. క్యాడర్ కొంతమేర ఉన్నా, వారిని సమన్వయం చేయడం, కార్యక్రమాలు ఇచ్చే పరిస్థితుల్లో ప్రస్తుత నాయకత్వం లేదనే వ్యాఖ్యానాలు వస్తున్నాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ప్రస్తుతం పార్టీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే నర్సింహ్మ పొలిట్‌బ్యూరో సభ్యులు అర్వింద్‌కుమార్‌గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్న ప్రయత్నం చేస్తున్నారు. కాగా ఇటీవల గతంలో టీడీపీలో ఉండి మేయర్‌గా పనిచేసిన తీగల కృష్ణారెడ్డి సైతం చంద్రబాబును కలిశారు. పార్టీలో చేరతానని అడిగారు. అయితే చంద్రబాబు వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇవ్వలేదు. అంతర్గతంగా జరుగుతున్న ప్రక్రియ మొత్తం పూర్తయ్యాక, పాత వాళ్లందరికి ఆహ్వానించేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. బలమైన వ్యక్తిని రాష్ట్ర అధ్యక్షుడిగా చేసేందుకు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. తెలంగాణ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించేలా స్థానిక టీడీపీని తయారుచేయాలనే లక్ష్యంతో చంద్రబాబు ఉన్నట్టు ఎన్టీఆర్‌భవన్ వర్గాలు చెబుతున్నాయి. గతంలో టీడీపీలో పనిచేసి ఇతర పార్టీల్లోకి వెళ్లిన వారందరితో మంతనాలు జరుగుతున్నాయనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో తెలంగాణ టీడీపీకి పూర్వవైభవం వస్తుందా ? లేదా ? సంగతిపై వేచిచూడాల్సిందే.

విద్యుత్ ఐక్య ఉద్యమాల ఝరి..యునైటెడ్ ఎలక్ట్రిసిటీ



ఈనెల 4,5 తేదీల్లో టీజీఎస్‌యూఈఈయూ రాష్ట్ర మహాసభలు

ముస్తాబైన సిద్దిపేట
ఎన్నో విజయాలు.. మరెన్నో అనుభవాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కరెంటు లేని జీవితాన్ని ఎవరైనా ఊహించగలరా? బతుకు బండి ముందుకు సాగాలంటే పంచభూతాల సృష్టిలోని కరెంటే జీవనాధారం. వ్యక్తిగత అభివృద్ధి, సమాజ పురోభివృద్ధి, ప్రభుత్వాల తలసరి ఆదాయ లెక్కలు కూడా కరెంటు వినియోగం మీదే ఆధారపడి ఉన్నాయంటే ఆ రంగం ప్రాధాన్యత ఎలాంటిదో అర్థమవుతుంది. మరి అలాంటి కీలక రంగంలో పనిచేస్తూ, సమాజాభివృద్ధికోసం తపనపడే విద్యుత్ ఉద్యోగుల బతుకులు ఎలా ఉండాలి? కరెంటును ముట్టుకుంటే షాక్ కొడుతుందని అందరికీ తెలుసు. కరెంటు జోలికొచ్చిన ప్రభుత్వాలే మట్టికొట్టుకుపోయిన చరిత్ర తెలుగు రాష్ట్రాల్లో ఉంది. మరి అలాంటి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం మొదలు, మన ఇండ్ల వరకు దాన్ని సరఫరా చేయడంలో విద్యుత్ ఉద్యోగుల త్యాగం, శ్రమ, కృషి, నిబద్ధత, నిజాయితీకి వెలకట్టలేం. కానీ పాలకులు మాత్రం వారి డొక్కలు ఎండబెట్టి, విభజించి, పాలించే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా ఒకే సంస్థలో ఒకే తరహా పనిచేస్తూ, కార్మికులను విభజించి రెండు రకాల చట్టాలను అమలు చేయడం చూసారా? అది కేవలం తెలంగాణ విద్యుత్ సంస్థల్లోనే కనిపిస్తుంది. ఇక్కడ సమాన పనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు తీర్పు అమల్లో లేదు. పర్మినెంటు ఉద్యోగులు, ఆర్టిజన్లు, పీస్‌రేట్ వర్కర్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ప్రయివేటు మీటర్ రీడర్లు, అన్‌మ్యాన్డ్ అంటూ రకరకాల పేర్లు చెప్పి, వారందరి శ్రమను దోచేస్తూ, విద్యుత్ సంస్థల అవసరాలు తీర్చుకుంటున్నారు. గత పాలకుల అసంబద్ధ నిర్ణయాలతో, ప్రశ్నించే గొంతుల్ని నొక్కేస్తూ ఆకాంక్షల చట్టానికి విరుద్ధంగా ఏర్పడిందే 'ఆర్టిజన్స్' వ్యవస్థ. చేస్తున్న పనికి, వస్తున్న వేతనానికి సంబంధం లేదు. ప్రభుత్వాలు ఏటా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నదంటూ లెక్కలు కట్టి, తలసరి ఆదాయాన్ని నిర్ణయించి, సంపన్న రాష్ట్రం అంటూ ఆర్థిక సంస్థల నుంచి ఘనంగా అప్పులు తెచ్చుకుంటున్నాయి. డిమాండ్ పెరిగిందీ అంటే...కార్మికుల శ్రమ కూడా పెరుగుతున్నట్టే కదా! పెరిగిన పనికి తగినట్టు కార్మికుల సంఖ్య లేదు. ఉన్నవారిపైనే అదనపు శ్రమభారం పడుతోంది. పై అధికారుల టార్గెట్లు, వేధింపులు సర్వసాధారణంగా మారాయి. ఎక్కడో ఎవరో కరెంటు లేదని ఆన్‌లైన్‌లో సీఎమ్‌డీ కార్యాలయానికి ఫిర్యాదు చేస్తే, క్షేత్రస్థాయిలో మీరేం చేస్తున్నారంటూ ఉద్యోగులు, కార్మికులకు అక్కడి నుంచి అక్షింతలు షరామామూలే! మహాలక్ష్మి స్కీం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం ప్రకటించాక, సహజంగానే కరెంటు బిల్లులు కట్టేవారి సంఖ్య తగ్గిపోయింది.

కానీ ఆ బిల్లులపై వచ్చే కమిషన్‌తో కొన్ని వందల కుటుంబాలు 20-25 ఏండ్లుగా బతుకుతున్నాయి. ఇప్పుడు వారి జీవనాధారం పోయింది. ఇన్నాళ్ళూ వారి సేవల్ని వాడుకున్న విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, ప్రభుత్వం తమకేం పట్టనట్టే వ్యవహరిస్తున్నాయి. స్టోర్స్‌లో పనిచేస్తున్న హమాలీలు, పీస్ రేట్ వర్కర్లు, అడ్మినిస్ట్రేషన్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు...ఎవర్ని కదిలించినా కడుపు తరుక్కుపోయే ఉద్యోగ భద్రత లేని ఆర్థిక అసమానతల ఘోషే వినిపిస్తుంది. అలాగని పర్మినెంట్ ఉద్యోగులకు సమస్యలు లేవనుకుంటే పొరపాటు. విద్యుత్ సంస్థల్లో డిమాండ్‌తో పాటు వినియోగదారుల సంఖ్యా పెరుగుతున్నది. ఈ విషయాన్ని స్వయంగా ప్రభుత్వమే ప్రకటించింది. కానీ దానికి తగినట్టు పోస్టుల భర్తీ లేదు. ఇన్ని కష్టనష్టాలతో కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీజీఎస్‌యూఈఈయూ) నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంది. జేఏసీగా విద్యుత్ ఉద్యోగుల ఉద్యమాలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నది. ఆయా సంస్థల సీఎమ్‌డీలను కలిసి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ప్రత్యక్షంగా వినతిపత్రాలు సమర్పిస్తున్నది. దానికోసం ఒంటరి పోరాటాలు చేస్తూనే, ఆర్టిజన్ల కన్వర్షన్ కోసం జేఏసీగా ఉద్యమిస్తున్నది. విద్యుత్ సంస్థల్లోని కార్మిక, ఉద్యోగ సంఘాల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంది. పీస్ రేట్ వర్కర్లు, మీటర్ రీడర్లు, బిల్ కలెక్టర్లు, హమాలీలు వంటి క్షేత్రస్థాయి కార్మికుల శ్రమకు గుర్తింపు కోసం నిరంతరం గళం ఎత్తుతూ, ప్రభుత్వాలకు వారి సమస్యల్ని వినిపిస్తూనే ఉంది. ఎక్కడో చండీగఢ్‌లో విద్యుత్ సంస్థను ప్రయివేటీకరిస్తున్నారనే సమాచారం రాగానే, ఇక్కడ సంఘీభావ ప్రదర్శనలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యుత్ ఉద్యోగుల ఐక్యతను దేశ కార్మిక వర్గానికి తెలిపే ప్రయత్నం చేస్తున్నది. ఇలాంటి ఐక్యపోరాటాల ఫలితంగానే కేంద్రంలోని మోడీ సర్కార్ విద్యుత్ సవరణ బిల్లు ఆమోదం, ప్రయివేటీకరణ ప్రయత్నాలకు వెనుకాడుతుండటం గమనార్హం!

ఆర్థిక కష్టాలు

రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలు తీవ్రమైన ఆర్థిక కష్టాల్లో ఉన్నాయని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క శ్వేతపత్రం విడుదల సందర్భంగా గణాంకాలను వివరించారు.

దానికి తోడు ప్రభుత్వ శాఖల నుంచి కరెంటు బిల్లులు వసూలు కావట్లేదు. క్షౌరశాలలు సహా పలు కేటగిరిలకు ప్రభుత్వం సబ్సిడీలు ఇస్తున్నది. ఆ సొమ్మును ఏ నెలకు ఆ నెల విద్యుత్ సంస్థలకు చెల్లించట్లేదు. అసలు ప్రభుత్వ శాఖలు కరెంటు బిల్లులు చెల్లించక చాలా సంవత్సరాలే అవుతున్నది. విద్యుత్ బిల్లుల చెల్లింపుల్లో ఇప్పటికీ ప్రభుత్వమే అతిపెద్ద డిఫాల్టర్‌గా ఉంది. ఈ పరిస్థితుల్లో మార్పు తెస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినా, ఏడాదైనా ఎలాంటి పురోగతి లేదు. బహిరంగ మార్కెట్ నుంచి కరెంటు కొనుగోళ్లకు గత ప్రభుత్వం ఎలాంటి విధి విధానాలు అవలంబించిందో, ఇప్పుడూ అవే కొనసాగుతున్నాయి. విద్యుత్ సంస్థల అప్పులు తీరలేదు. నష్టాల కష్టాల నుంచి గట్టెక్కలేదు.



జెన్‌కో ఉత్పత్తి కేంద్రాలు పెరగాలి

కే ఈశ్వరరావు, అధ్యక్షులు, టీజీఎస్‌యూఈఈయూ

రాష్ట్రంలో జెన్‌కో ఉత్పత్తి కేంద్రాల సంఖ్య పెరగాలి. సోలార్‌తో పాటు పునరుత్పాదక ఇంధన వనరులు పెంచుకొనేలా జెన్‌కోకే అవకాశాలు కల్పించాలి. విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం నుంచి రావల్సిన బకాయిలు, రీయింబర్స్‌మెంట్‌ను ఏనెలకు ఆ నెలే చెల్లించాలి. దీనివల్ల విద్యుత్ సంస్థలపై వడ్డీల భారం తగ్గుతుంది. కార్మిక సమస్యల పరిష్కారానికి యాజమాన్యాలు, ప్రభుత్వం కృషి చేయాలి. రాష్ట్ర మహాసభల్లో ఈ అంశాలన్నీ చర్చిస్తాం. భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసుకుంటాం.



మహాసభలు జయప్రదం చేయండి

వీ గోవర్థన్, ప్రధాన కార్యదర్శి, టీజీఎస్‌యూఈఈయూ

ఈనెల 4, 5 తేదీల్లో సిద్దిపేటలో యూనియన్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. విద్యుత్ సంస్థల ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై కూలంకషంగా చర్చలు జరుగుతాయి. యూనియన్ పూర్వ గౌరవాధ్యక్షులు ఆర్ సుధాభాస్కర్‌తో పాటు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఇఇఎఫ్ఐ) జాతీయ కార్యదర్శి సుదీప్ దత్త ముఖ్య అతిథిగా పాల్గొంటారు. మహాసభల నిర్వహణ కోసం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 200 మంది ప్రతినిధులు మహాసభలకు హాజరవుతారు. ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని అప్పనంగా ప్రయివేటుకు దోచిపెట్టేందుకు మోడీ సర్కార్ చేస్తున్న విధాన నిర్ణయాలు, వాటిని ఎలా తిప్పికొట్టాలనే అంశాలపై చర్చలు జరుగుతాయి. రాష్ట్రంలోని విద్యుత్‌రంగ కార్మికుల సమస్యలపై కూలకషంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తాం.

సంపాదకీయం

ధర్నాచౌక్‌ని అడిగి చూడండి...

కాలగర్భంలో మరో ఏడాది గడిచి రెండ్రోజులైంది. నూతన ఆశలు, ఆకాంక్షలతో కొంగొత్త ఏడాది మన జీవితాల్లోకి వచ్చి చేరింది. ఇలా సంవత్సరాలు వస్తున్నాయి.. పోతున్నాయి. ఈ క్రమంలో మన జీవితాల్లో ఇంకా చెప్పాలంటే రాష్ట్రంలోని లక్షలాది మంది పేదలు, శ్రామికులు, కర్షకుల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయా? అనే అంశాన్ని లోతుగా పరిశీలించాలి. పరిష్కార మార్గాలూ వెతకాలి. ఏదైనా ఒకపని చేసినప్పుడు అది మంచిదా? చెడ్డదా? అనే తూకం వేయాల్సి వచ్చినప్పుడు...అది ఎక్కువమందికి ప్రయోజనం చేకూర్చితేనే మంచిదని చెబు తుంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి ఏడాది పూర్తయిన క్రమంలో...అలా చూస్తే గనుక కచ్చితంగా ప్రభుత్వం తన విద్యుక్త ధర్మాన్ని పాటించలేదని చెప్పక తప్పదు. హైదరాబాద్ ఇందిరాపార్కులోని ధర్నాచౌక్‌ను ఒక్కసారి అడిగి చూస్తే ఈ విషయం ఇట్టే తెలిసిపోతుంది. ఆశా వర్కర్లు తమ డిమాండ్ల సాధన కోసం తాజాగా అక్కడ పిడికెళ్లెత్తారు. రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, ఇతర హామీలపై ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాల పట్ల కాంగ్రెస్ ఇప్పుడు కిమ్మనకపోవటం ఆ పార్టీ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం.

> ఈ పదకొండేండ్ల ఏలుబడిలో 'కార్పొరేట్, కమ్యూనల్' గొలుసు బలపడి, మరింత ధృడ పడింది. అయోధ్య రామాలయం నిర్మాణం పూర్తయింది. ఆర్టికల్ 370 రద్దు సంప్రాప్తించింది. కామన్ సివిల్ కోడ్ దిశగా అడుగులు పడుతున్నాయి. మధ్యప్రదేశ్‌లో, తాజాగా రాజస్థాన్‌లోని మసీదులు, దర్గాలపై మతోన్మాదుల కన్ను పడింది. ఇలాంటి తరుణంలో కార్మికవర్గ శ్రేయస్సు, రైతురాజ్యం, పేదల బతుకుల్లో వెలుగుల్లాంటి డైలాగులకు అర్థమే లేదు, అసలు స్థానమే లేదు.



తెలంగాణలో కోటిమంది దాకా ఉన్న కార్మికుల కనీస వేతనాలపై గత సర్కార్ నోరు మెదపక పోవటం దాని బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. అయితే.. అదే అలసత్వం ఇప్పుడూ కొనసాగటం కాంగ్రెస్ కార్మిక వ్యతిరేక విధా నాలకు ప్రబల సాక్ష్యం. మరోవైపు నూతన రేట్ల ఒప్పందాలను అమలు చేయకుండా సివిల్ సప్లయిస్, జీసీసీ కార్మి కులను సమ్మెలోకి నెట్టటాన్ని తప్పుబట్టకుండా ఉండలేం. వేతనాల పెంపు, బకాయి వేతనాల విడుదల, పర్మినెంట్ కోసం రాష్ట్రంలోని పంచాయతీ సిబ్బందికి... సర్కారుకు మధ్య 'పంచాయితీ' కొనసాగుతోంది. సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు, సిబ్బంది 'మా సమస్యలను పరిష్కరించండి మహాప్రభో...' అంటూ ప్రభుత్వ పెద్దలకు మొర పెట్టు కుంటున్నా ఫలితం శూన్యం.ఇలా చెప్పుకుంటూపోతే కార్మికులు, కష్టజీవుల సమస్యలు రాష్ట్రంలో ఎన్నో..ఎన్నెన్నో.

గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు, దాని తప్పులకు సంబంధించి శ్వేతపత్రాల మీద పత్రాలు విడుదల చేసిన ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం...వాటి పేరిట ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా నాన బెడుతోందనే విమర్శలు ఇప్పటికే వెల్లువెత్తుతున్నాయి.'బీఆర్ఎస్ చేసిన అప్పుల గురించి ఎన్నికల సమయంలో, హామీలిచ్చే ముందు తెలి యదా?' అనే వ్యంగ్యాస్త్రాలనూ ప్రభుత్వం తట్టుకోవాల్సిన పరిస్థితి. ముఖ్యంగా రైతులను ఆదుకునే రైతు భరోసా, మహిళలు, వ్యవసాయ కార్మికులకు చేయూతనిచ్చే ఆర్థిక సాయాలు, అవ్వాతాతలు ఆత్మగౌరవంతో బతికేలా చేసే పింఛన్ల పెంపు తదితరాంశాల్లో సర్కారు మొద్దునిద్రను వీడి సత్వరమే చర్యలు గైకొనాలి.

ఇటీవల కన్నుమూసిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తీసుకొచ్చిన, ఆయన తన గత యజమాని ప్రపంచ బ్యాంకు నుంచి మోసుకొచ్చిన ఎల్పీజీ విధానాల గురించి దేశవ్యాప్తంగా చర్చ కొనసాగుతున్న తరుణంలో... వాటికి పురుడుపోసిన కాంగ్రెస్సే రాష్ట్రంలో అధికారంలో ఉంది. పైన చెప్పుకున్న అనేకానేక సమస్యలకు, వాటిని పరిష్కరించకపోవటానికి ఎల్పీజీ విధానాలే కారణమని ఆర్థికవేత్తలు, నిపుణలు నొక్కి చెబుతున్నారు. అనేక దేశాల అనుభవం కూడా అదే. కాంగ్రెస్ తీసుకొచ్చిన ఆ విధానాలను మరింత దుందుడుకుగా అమలు చేస్తున్న కేంద్రంలోని బీజేపీ, దానికి మతంరంగు అద్దింది. ఈ పదకొండేండ్ల ఏలుబడిలో 'కార్పొరేట్, కమ్యూనల్' గొలుసు బలపడి, మరింత ధృడ పడింది. అయోధ్య రామాలయం నిర్మాణం పూర్తయింది. ఆర్టికల్ 370 రద్దు సంప్రాప్తించింది. కామన్ సివిల్ కోడ్ దిశగా అడుగులు పడుతున్నాయి. మధ్యప్రదేశ్‌లో, తాజాగా రాజస్థాన్‌లోని మసీదులు, దర్గాలపై మతోన్మాదుల కన్ను పడింది. ఇలాంటి తరుణంలో కార్మికవర్గ శ్రేయస్సు, రైతురాజ్యం, పేదల బతుకుల్లో వెలుగుల్లాంటి డైలాగులకు అర్థమే లేదు, అసలు స్థానమే లేదు.

కానీ తమది ప్రజా పాలనంటూ చెప్పుకుంటున్న రేవంత్ సర్కారు... తనకున్న పరిధులు, పరిమితుల మేరకైనా ప్రజల బాగుకోసం పనిచేయాలి. ఆర్థిక విధానాలను ఇప్పటికిప్పుడు మార్చలేకపోయినా తనకున్న వెసులు బాట్ల ఆధారంగా పాత చట్టాలు, జీవోలనైనా అమలు చేయగలిగే సామర్థ్యాలను సంతరించుకోవాలి. లేబర్ కోడ్‌లు తదితరాం శాలపై కేంద్ర వైఖరిని నిరసిస్తూ గొంతెత్తాలి. బీఆర్ఎస్ సర్కారు చేసిన తప్పులను ఎండగడుతూనే, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలి.

ఎంతసేపూ ఫార్ములా ఈ కార్ రేస్ తదితరాల చుట్టూ కాకుండా ప్రజలందరికీ ఉపయోగపడే పనులకు శ్రీకారం చుట్టాలి. తద్వారా '2025ను ప్రజానుకూల విధానాల సంవత్సరం'గా మార్చాలి. అంతేతప్ప కొత్త సంవత్సరంలో కూడా 'కాసులు, కేసులు, కమీషన్ల' చుట్టే కథ నడుపుతామంటే అది 'ప్రజాపాలన'కు శోభనివ్వదు.

ధనిక దేశాల లాభాపేక్ష- మానవాళికి వినాశకరం



ప్రబీర్ పుర్కాయస్థ


ఇప్పుడు సమస్య పునరుత్పాదక ఇంధన ధరలు కాదు. అమెరికాలో చమురు, సహజ వాయువు, బొగ్గు ఆధారంగా ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ సంస్థలు మూత పెట్టడం. మానవ నాగరికత పెను ప్రమాదం అంచున ఉన్నప్పటికీ అమెరికా ఈ కంపెనీల ప్రయోజనాలు ఎలా కాపాడాలా అని చూస్తున్నది. మన దేశంలో సంప్రదాయ ఇంధన వనరుల పరిశ్రమలను యాథాతథంగా కొనసాగించడానికి కర్బన వాణిజ్యం, కర్బన సుంకాల పేరిట కొత్త నాటకం మొదలు పెట్టింది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను చారిత్రకంగా లెక్కించడం కాకుండా తాజా ఉద్గారాలను ప్రాతిపదికగా తీసుకోవడమంటే అది వర్ధమాన దేశాల ప్రయోజనాలను దెబ్బతీయడమే. ప్రస్తుత వాతావరణ సంక్షోభానికి కారణమైన ధనిక దేశాలు తమ బాధ్యత నుండి తప్పించుకోవడమే.

'కాప్' 29 సదస్సు కనీసం కూనిరాగంగా కూడా ముగియ లేదు. 'కాప్' 28 సదస్సు అనంతరం శిలాజ ఇంధనాల శకానికి స్వస్తి పలుకుదామని ప్రకటించారు. వాతావరణ మార్పులు, పేదరికం-జమిలి ప్రమాదాలను ఎదుర్కొంటున్న వర్ధమాన దేశాలకు భూరి సాయం అందిస్తామని వాగ్దానం చేసిన ధనిక దేశాలు ఆ వాగ్దానాల నుండి వెనకడుగు వేశాయి. శిలాజ ఇంధనాల వాడకాన్ని-ముఖ్యంగా చమురు, సహజ వాయువులను క్రమబద్ధంగా ఉపసంహరించుకోవడం గురించి నిర్దిష్టమైన హామీ ఏదీ ప్రకటించకపోగా వర్ధమాన దేశాలకు వాణిజ్య, వాణిజ్యేతర రూపాల్లో 1.3 లక్షల కోట్ల డాలర్ల సాయం అవసరం ఉండగా కేవలం 300 కోట్ల డాలర్ల సాయం అదీ 2033 నాటికి అంది స్తామని ప్రకటించాయి. వర్ధమాన దేశాలకు అవసరమైన 1.3 లక్షల కోట్ల డాలర్ల సాయం అందిస్తామని ఒక 'ప్రవిత్రమైన ఆకాంక్ష'ను వెలి బుచ్చడంతో సరిపెట్టాయి. వాతావరణ మార్పులు, పేదరికం ప్రమాదాలను ఎదుర్కొంటున్న పేద దేశాలకైనా ఒకింత ఆర్థిక సాయం ప్రకటించలేదు.

ధనిక దేశాలు ప్రకటించిన 300 కోట్ల డాలర్ల సాయంలో అప్పులు, వాణిజ్య రుణాలు ఉన్నాయి. అంటే 'హరిత ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు ఇచ్చే' పేరిట వర్ధమాన దేశాల మౌలిక సౌకర్యాల వ్యవస్థను ధనిక దేశాలు కబళించేందుకు చూస్తున్నాయి. ఇది నయా వలస దోపిడీ సాగించడానికి వేసిన ఎత్తుగడ తప్ప వేరొకటి కాదు. ధనిక దేశాలు ఇవ్వజూపుతున్న 'సాయం'లో కర్బన మార్కెట్ల వాణిజ్యం కూడా ఒకటి. ఇది సార్వభౌమ దేశాల ప్రజలను మోసగించడం మినహా మరొకటి కాదు. కర్బన మార్కెట్ల వాణిజ్యం ద్వారా ఆ యా దేశాల ఉద్గారాలను తగ్గించడం సాధ్యం కానే కాదు. వాతావరణ మార్పులను అరికట్టే పేరిట ధనిక దేశాలు, వాటి బహుళజాతి సంస్థలు కపట నాటకం ఆడుతున్నాయి.ఇంధన రంగం ఎదుర్కొంటున్న సవాళ్లలో ప్రధానమైన విద్యుత్‌రంగ పరిణామాల వరకే నేను ఈ వ్యాసంలో పరిమితం అవుతాను. రవాణా రంగంలో మార్కెట్ శక్తులు అత్యంత నాటకీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, అమ్మకాల వైపు మొగ్గాయి. వ్యవసాయం, పరిశ్రమల రంగాలలో విద్యుత్ అవసరాలు ఎంత కీలకమో అందరికీ తెలిసినదే. ఇప్పుడు నేనా విషయాల లోతుల్లోకి వెళ్లడం లేదు. 18వ శతాబ్దం మధ్య కాలం నుండి పరిశ్రమలకు, గృహావసరాలకు విద్యుత్ వినియోగం మొదలు కావడంతో వాతావరణంలో కర్బన ఉద్గారాలు పెరగసాగాయి. అలాగే రవాణా రంగంలో కార్లు, బస్సులు, లారీలకు పెట్రోలు, డీజిల్ వినియోగం పెరగడం, రైళ్లు నడిపేందుకు ఆవిరి/బొగ్గు వినియోగం పెరగడంతో భూగోళ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి.

1980వ దశకానికి వచ్చేసరికి వాతావరణ మార్పులకు సంబంధించిన శాస్త్రీయమైన అధ్యయనం, గణాంకాలు అందుబాటులోకి వచ్చాయి. చమురు, సహజ వాయువుల వెలికితీత వ్యాపారంలో ఉన్న బడా కార్పొరేషన్లకు..అవి వాతావరణంలోకి ఏ మేరకు గ్రీన్‌హౌస్ వాయువులకు (కర్బన ఉద్గారాలకు) కారణభూతం అవుతున్నాయో తెలిసికూడా వాటిని అరికట్టే మార్గాల మీద దృష్టి పెట్టలేదు. పైపెచ్చు వాతావరణ మార్పులు అనేవి నిరాధార అంచనాలను ప్రచారం చేసే, కొట్టి పారేసే సంస్థలకు, వ్యక్తులకు నిధులు సమకూర్చి మరీ ప్రచారానికి ఊతమిచ్చాయి. మానవ నాగరికతకు వినాశనం దాపురించినా సరే ఈ సంస్థలకు తాము గడించే లాభాలే ముఖ్యం అయిపోయాయి.శిలాజ ఇంధనాల ప్లాంట్లకన్నా పునరుత్పాదక ఇంధన తయారీ పాంట్ల పెట్టుబడి, నిర్వహణ వ్యయాలు తక్కువ కావడంతో ఒక్కసారిగా పరిస్థితులు తిరగబడ్డాయి. వాస్తవానికి పునరుత్పాదక ఇంధనానికి సూర్యుని వేడిమి, సహజంగా వీచే గాలి ప్రధాన వనరులు కావడంతో ఈ ప్లాంట్ల నిర్వహణకయ్యే వ్యయం సున్నా. శిలాజ ఇంధనాల ఉత్పత్తి కేంద్రాల పెట్టుబడి వ్యయాలను కార్పొరేషన్లు ఏనాడో తిరిగి రాబట్టుకున్నాయి. ఈ ప్లాంట్ల నుండి సరఫరా అయ్యే విద్యుత్ కోసం మనం చెల్లిస్తున్న చార్జీలు కేవలం ప్లాంట్ల ఇంధన ఖర్చులే. గాలి వీచని రోజున, సూర్యుడు వెలుగు ఇవ్వని రోజున మనకు ఈ ప్లాంట్లు ఉత్పత్తి చేసే విద్యుత్ అవసరం పడుతుంది. పవన, సౌర విద్యుత్‌లు అందుబాటులో లేని సమయాల్లో పవర్‌గ్రిడ్‌ల నుండి మనకు విద్యుత్ సరఫరా అయ్యేలా చూడడానికి అవసరమైన విద్యుత్ నిల్వ కేంద్రాలను మనం ఇప్పటికీ రూపొందించు కోలేదు. అయినా ఈ సమస్యను కూడా సాంకేతికంగా అధిగమించాం. 'పంప్డ్ స్టోరేజి' బ్యాటరీ పని తీరుకు సమానమైనది. 'పురూలియా' పవర్ గ్రిడ్‌లో మనకు ఈ సౌకర్యం ఉన్నది కాబట్టి సమస్యకు పరిష్కారం దొరికినట్లే. ఇందుకోసం 'గ్రిడ్'ల స్థాయిలో భారీ ఎలక్ట్రికల్ బ్యాటరీల అవసరం కూడా ఉండదు.

శిలాజ ఇంధన వినియోగం నుండి పునరుత్పాదక ఇంధన వినియోగం వైపు మళ్లడానికి మనకు కావల్సినదల్లా సౌర విద్యుత్ ఉత్పాదనకు అవసరమైన ఫలకాలు, పవన విద్యుత్ ఉత్పాదనకు అవసరమైన భారీ పంకాలు పరిశ్రమ స్థాయిలో ఉత్పత్తి చేసి నెలకొల్పుకోవడమే. తద్వారా మనం శిలాజ ఇంధనాల ప్లాంట్ల నుండి క్రమేపీ వైదొలగవచ్చు. గ్రిడ్‌ల మీద ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి మనం విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తే ఇంధన సంబంధిత కర్బన ఉద్గారాలను నలభై శాతం తగ్గించవచ్చు. గత పదేండ్లుగా సౌర, పవన విద్యుత్ ఉద్పాదనలను గ్రిడ్‌లతో అనుసంధానించడం పెరిగింది. దానితో బొగ్గు, సహజ వాయువు, చమురు ఉపయోగించి ఉత్పత్తి చేసే ఒక కిలోవాట్ వ్యయం కన్నా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి వ్యయం చాలా స్వల్పంగా లెక్క తేలింది. 2023లో గ్రిడ్‌ల సామర్థ్యం పెంపు మూలంగా మనకు శిలాజ ఇంధ నాల వినియోగం ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ అవసరం లేకుండా పోయింది. ప్రపంచ వ్యాప్తంగా సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాలు పెరిగాయి. ముఖ్యంగా చైనా చాలా వేగం అందుకుంది. ప్రత్యామ్నాయ పునరుత్పాదక విధానం ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ మూలంగా కర్బన ఉద్గారాలు తగ్గుముఖం పడతాయి. ప్రపంచ జనాభాలో 3/4వ వంతు జనాభా నివసిస్తున్న దేశాలకు ఇది ప్రయోజనకరం.



> ఈ దిశగా చైనా చేపట్టిన కృషిని శ్లాఘిస్తూ 'న్యూయార్క్ టైమ్స్' ప్రచురించిన వ్యాసం చదివితే ఈ పత్రిక చైనా అభిమాన సంఘంలో చేరిపోయిందా అన్న అనుమానం రాకమానదు. '2023లో చైనా సహా ప్రపంచవ్యాప్తంగా 425 గిగావాట్‌ల సామర్థ్యంగల సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు స్థాపించారు. చైనా ఒక్కటే 263 గిగావాట్‌ల సామర్థ్యం గల ఉత్పత్తి కేంద్రాలు స్థాపిస్తే మిగిలిన ప్రపంచ దేశాలన్నీ కలిసి 162 గిగావాట్‌ల సామర్థ్యం గల ఉత్పత్తి కేంద్రాలను స్థాపించాయి. ఇందులో అమెరికా వాటా కేవలం 33 గిగావాట్‌లు. 2019లో ప్రపంచ సౌర విద్యుత్ సామర్థ్యంతో 1/4వ వంతు సామర్థ్యాన్ని ఒక్క చైనాయే సాధించింది. 2023 నాటికి అదే చైనా ప్రపంచ సౌర విద్యుత్ సామర్థ్యంలో 62 శాతం సొంతం చేసుకుంది. చైనా సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఎనిమిది రెట్లు పెంచుకుంది. చైనా ఉత్పత్తి సామర్థ్యం ఇంత పెద్ద ఎత్తున పెరగకుండా ఉంటే ప్రపంచదేశాల సౌర విద్యుత్ సామర్థ్యం కనీసం రెట్టింపు పెరగడం కూడా సాధ్యపడేది కాదు' అని పత్రిక పేర్కొంది.

ఈ దిశగా చైనా చేపట్టిన కృషిని శ్లాఘిస్తూ 'న్యూయార్క్ టైమ్స్' ప్రచురించిన వ్యాసం చదివితే ఈ పత్రిక చైనా అభిమాన సంఘంలో చేరిపోయిందా అన్న అనుమానం రాకమానదు. '2023లో చైనా సహా ప్రపంచవ్యాప్తంగా 425 గిగావాట్‌ల సామర్థ్యంగల సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు స్థాపించారు. చైనా ఒక్కటే 263 గిగావాట్‌ల సామర్థ్యం గల ఉత్పత్తి కేంద్రాలు స్థాపిస్తే మిగిలిన ప్రపంచ దేశాలన్నీ కలిసి 162 గిగావాట్‌ల సామర్థ్యం గల ఉత్పత్తి కేంద్రాలను స్థాపించాయి. ఇందులో అమెరికా వాటా కేవలం 33 గిగావాట్‌లు. 2019లో ప్రపంచ సౌర విద్యుత్ సామర్థ్యంతో 1/4వ వంతు సామర్థ్యాన్ని ఒక్క చైనాయే సాధించింది. 2023 నాటికి అదే చైనా ప్రపంచ సౌర విద్యుత్ సామర్థ్యంలో 62 శాతం సొంతం చేసుకుంది. చైనా సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఎనిమిది రెట్లు పెంచుకుంది. చైనా ఉత్పత్తి సామర్థ్యం ఇంత పెద్ద ఎత్తున పెరగకుండా ఉంటే ప్రపంచదేశాల సౌర విద్యుత్ సామర్థ్యం కనీసం రెట్టింపు పెరగడం కూడా సాధ్యపడేది కాదు' అని పత్రిక పేర్కొంది.

హరిత ఇంధన సామర్థ్యంలో చైనా అగ్రగామిగా, అమెరికా అట్టడుగున నిలిచాయి. ఐరోపా యూనియన్ దేశాలు, భారతదేశం 2023లో 13.5 గిగావాట్‌ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని జత చేశాయి. అయితే ఈ రెండు దేశాలు సౌర ఫలకాల ద్వారా విద్యుత్ ఉత్పాదన విధానం మీద ప్రధానంగా ఆధారపడ్డాయి. 'సెల్' ఉత్పత్తి విధానాన్ని పెంపొందించుకోలేదు. అదానీ సౌర విద్యుత్ సంస్థ, సెకిల మధ్యన ఆంధ్రప్రదేశ్‌కు ఏడు గిగావాట్‌ల సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం జరిగిన ఒప్పందంలో ముడుపుల భాగోతం నడిచిందని అమెరికా న్యాయాధికారులు అభియో గాలు నమోదు చేయడం మూలంగా సౌర విద్యుత్ ఉత్పాదన మీద ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. ఐరోపా యూనియన్ దేశాలు హరిత ఇంధన విధానాలను రూపొందించి ఆర్భాటంగా ప్రకటిం చాయి. కానీ ఇప్పటికీ శిలాజ ఇంధనాల విద్యుత్ మీదనే ఎక్కువగా ఆధారపడ్డాయి. ఇంకా చెప్పాలంటే వాతావరణ మార్పులను అరికట్టే పేరిట సుంకాల ఆటంకాలు సృష్టిస్తున్నాయి. అమెరికా ప్రయోజ నాలతో అంటకాగడం మూలంగా ప్రపంచ భవిష్య త్తునే కాకుండా స్వదేశీ పరిశ్రమల భవిష్యత్తును కూడా ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. రష్యాపై అమెరికా విధించిన ఆర్థిక ఆంక్షల కారణంగా దేశం నుండి చౌకగా లభించే చమురు, సహజ వాయువుల కొను గోళ్లు నిలిపివేసి అమెరికన్ బహుళజాతి సంస్థల నుండి అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నాయి ఐరోపా దేశాలు.

భారత్, చైనా, టర్కీ, రష్యా, తూర్పు ఆసియా దేశాలలో చౌకగా ఉత్పత్తి అవుతున్న విద్యుత్ కొనుగోళ్లను దెబ్బ తియ్యడానికి 'కర్బన సుంకాల' విధింపు పేరిట అమెరికా-ఐరోపా యూనియన్ దేశాలు అక్రమాలకు పాల్పడుతున్నాయి. ఈనెలలోనే అమెరికా అధ్యక్ష పీఠం అధిరోహించనున్న డొనాల్డ్ ట్రంప్, అర్జెంటీనా ప్రస్తుత అధ్యక్షుడు జేవియర్ మిలేలు ఇద్దరూ వాతావరణ మార్పులు అన్న అంశాన్ని కొట్టిపారేసే ఘనులు. రానున్న కాలంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అనేక విధానాలు తీవ్రమైన మార్పులకు గురయ్యే ప్రమాదం ఉన్నది. ప్రపంచం ఎలా పోయినా వీళ్లకి బహుళజాతి సంస్థలు సంపాదించే లాభాల ప్రయోజనాలను కాపాడటమే ముఖ్యం. అంటే ప్రపంచం ఇవాళ రాజకీయంగా పెనుసవాల్‌ను ఎదుర్కోనున్నది. ఇది ఆర్థికపరమైన, సాంకేతిక పరమైన సవాలు కానే కాదు. విలువలతో కూడిన అంతర్జాతీయ వ్యవస్థ పేరిట అమెరికా ఇంత దుర్మార్గానికి పాల్పడుతుంటే జి-7 దేశాలు దానిని ఎదుర్కోవడానికి సాహసించడం లేదు. ప్రపంచ దేశాల మీద నయా వలస దోపిడీ కొనసాగుతున్నా ప్రశ్నించలేకుండా ఉన్నాయి. ఫ్రెంచి విప్లవానికి ముందు పదహారవ లూయిస్ చక్రవర్తి 'నేను పోతే ప్రళయమే' అని హెచ్చరించిన చందంగా ధనిక దేశాలు వ్యవహరిస్తున్నాయి.

సినీ పరిశ్రమలో సంస్కరణలకు సమయమిదే...

పుష్ప2 చిత్రం ప్రీ రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో రేవతి మృతి, ఓ రకంగా తెలుగు సినీ ఇండస్ట్రీని షేక్ చేసింది. బెనిఫిట్ షోలు, ప్రీమియర్ షోలు, ఫ్యాన్స్ విచ్చలవిడితనం, నటీ నటుల సామాజిక బాధ్యతలు, టికెట్ల ధరల పెరుగుదల, సినీ ప్రేక్షకుల భద్రత వంటి అంశాలు రాష్ట్రంలో చర్చకు దారితీశాయి. దీన్ని సీరి యెస్‌గా పరిగణించిన ప్రభుత్వం ఇకనుంచి బెనిఫిట్‌షోలు,ఇష్టారీతినా టికెట్ల ధరలు పెంచుకునేందుకు అనుమతులిచ్చేది లేదని ఇటీవల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ఆహ్వానించదగిన పరిణామం. అయితే అది ప్రకటనలకే పరిమితం కాకుండా నిర్దిష్టమైన విధి విధానాలు రూపొందించి అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. సీఎంతో జరిగిన సినీ ప్రముఖుల సమావేశంలోనూ బెనిఫిట్ షోలు, టికెట్ల ధరల పెంపు అంశం ప్రస్తావన వచ్చినప్పటికీ అసెంబ్లీలో చెప్పిన మాటకే కట్టుబడి ఉన్నట్టు మీడియాలో వచ్చింది. కానీ బెనిఫిట్‌షోలకు టికెట్ల ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుగా ఎందుకు అనుమతినివ్వాల్సి వచ్చిందన్న చర్చ కూడా ప్రధానంగా జరుగుతున్నది. రేవతి మృతిచెందడం, ఆమె కొడుకు శ్రీతేజ్ ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతుండటం పట్ల పౌరసమాజం స్పందించింది. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని నిరసనలు వెల్లువెత్తాయి. పోలీసులు థియేటర్ యాజమాన్యంతో పాటు, అల్లు అర్జున్‌కు రిమాండ్ చేయడం, ఒక రాత్రంతా జైల్లో ఉండి మరుసటి రోజున ఆయన విడుదల కావడం




తెలిసిన విషయమే. ఈ మొత్తం ఎపిసోడ్‌లో అల్లు అర్జున్ అరెస్టుపై ఇండస్ట్రీ, మీడియా, రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చగా మారింది. అల్లు అర్జున్ అనుమతి లేకుండా అక్కడికి రావడం, జరిగిన ఘటనపైనా బాధ్యతాయుతంగా లేకపోవడం, పోటీ ప్రెస్‌మీట్‌లు పెట్టి తన నుంచి అసలే తప్పు ఏమీ లేదన్నట్టుగా మాట్లాడిన తీరు అభ్యంతరకరం. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సామాజిక బాధ్యతగా వ్యవహరించాలి.

అల్లు అర్జున్ అనుమతి లేకున్నా, థియేటర్‌కు రావడం వల్లనే తొక్కిసలాట జరిగిందని పోలీసుల వాదన. దాన్ని కంట్రోల్ చేయా ల్సిన బాధ్యతెవరిది, వారిది కాదా?ఆర్టీసీ క్రాస్‌రోడ్ వాణిజ్య, వ్యాపార, విద్యా, రాజకీయ పరంగా ట్రాఫిక్ జామ్ సమస్యలతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం. ఏదైనా ప్రజా సమస్యలపైన ఆర్టీసీ క్రాస్ రోడ్లో చిన్నపాటి నిరసన కార్యక్రమం చేపడితేనే వందలాది మంది పోలీసులు క్షణాల్లో రాగలిగినప్పుడు, వేలాది మంది గుమికూడిన జన సందోహం రోడ్డుపై కనిపిస్తున్నా ఎందుకని చర్యలు తీసుకోలేక పోయారు? సినిమా అనేది ప్రజల దైనందిన జీవితంలో ప్రధాన భాగం. కానీ, నేడు సినీపరిశ్రమలో వ్యాపార ధోరణి మరింత పెరిగింది. వినోదం పేరుతో మితిమీరిన హింస, రక్తపాతం, శృంగారం, మూఢ విశ్వాసాలు, కీణిస్తున్న విలువలు, కులం, మతం వంటి భావోద్వేగాలతో, ఇతర వర్గాలను కించపరిచేలా, రెచ్చగొట్టేలా సినిమాలు వస్తున్నవి. ఇవి సమాజం, యువత మీద తీవ్ర ప్రభావం చూపుతున్నవి. కార్పోరేట్ల అనుకూల భావాల వ్యాప్తికి సినీపరిశ్రమలో ఇటీవల కాలంలో వస్తున్న మార్పులు అధికం. ఒకప్పుడు సినిమాలు సామాజిక అంశాల ఇతివృత్తంగా వచ్చేవి. కానీ, నేడు ఆ పరిస్థితి లేదు. తమిళ, కన్నడ, మలయాళీ హిందీ సినిమాల్లో కొన్ని సందేశాత్మక చిత్రాలు వస్తున్నవి. టాలీవుడ్‌లోనే ఆ కొరత కనిపిస్తున్నది.

పెరిగిన ఆధునిక టెక్నాలజీ ద్వారా గతం కంటే ఇప్పుడు సినిమాలు నిర్మించడం సులభం అనే చర్చ కూడా ఉంది. తక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్న అనేక చిన్న సినిమాలు అందుకు ఉదాహరణ. సినిమాల ప్రమోషన్ల కోసం అనేక ఈవెంట్లు, పబ్లిసిటీ, అధిక రెమ్యూనరేషన్లు, వాటిపై లాభాల కోసం భారీగా టికెట్ల ధరలు పెంచడం ప్రేక్షకులకు మోయలేని భారం. సాధారణ టికెట్ ధరలను కూడా పెద్ద సినిమాల విడుదల సమయంలో వారం పదిరోజుల పాటు విపరీతంగా పెంచడం మూలంగా సినీ ప్రేక్షకులకు అదనపు నష్టం. విపరీతంగా పెరిగిన మాల్స్, మల్టీప్లెక్స్‌ల్లో పెరిగిన ధరలతో సామాన్యులు సినిమాలు వీక్షించలేని పరిస్థితి నెలకొంది. సినిమా ఇండస్ట్రీ ప్రభుత్వం నుండి అనేక రూపాల్లో రాయితీలు పొందు తోంది. చిత్ర పన్ను మినహాయింపు, టికెట్ల ధరలు పెంచుకునేందుకు ప్రత్యేక అనుమతులు, ఇవన్నీ ఎలా సాధ్యం? ప్రజలు వివిధ రూపాల్లో పన్నుల రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తున్న వాటి నుండే కదా! ప్రజల సంపూ ర్ణ భాగస్వామ్యం లేకుండా ఇది సాధ్యమా? తెలుగు సినీ ఇండస్ట్రీ నేడు పాన్‌ఇండియా స్థాయికి ఎదిగింది. దానికి కారణమెవరు? నటీనటుల పాత్రతో పాటు,ఆ సినిమాలను వీక్షించిన ప్రజలది. సినిమా ఎలా ఉన్నా వినోదం, కాలక్షేపం కోసం జనం మెచ్చి చూస్తున్న ఫలితంగానే ఇండస్ట్రీ మనగలుగుతుంది.సినిమా వాళ్లకు కష్టనష్టాలు లేవా? అనే అభిప్రాయం కూడా రావచ్చు. కాదనలేం, ప్రభుత్వంతో చర్చల ద్వారా పరిష్కరిం చుకోవాలి. సర్కారు కూడా అన్ని పరిశీలించి సంస్కరణ లు చేసేందుకు మంచి సమయమిదే. ప్రజలకు ప్రయోజన కరంగా, చిత్ర పరిశ్రమకు మేలు జరిగే విధానాలు తీసుకురావాలి.

- కోట రమేష్, 9618339490

కొత్త ఏడాదిలో రూపాయి దారెటు?



నాదెండ్ల శ్రీనివాస్
9676407140

28 ఫిబ్రవరి 2014న కర్నాటకలోని హుబ్లీలో జరిగిన ర్యాలీలో నరేంద్ర మోడీ 'మన దేశ రూపాయి పతనమైంది.రూపాయి విలువ నిరంతరం పతనమవు తోంది. అటల్ జీ ప్రభుత్వ హయాంలో రూపాయి విలువ డాలర్‌కు 40-45 ఉంది కానీ ఈ ప్రభుత్వంలో రూపాయి 62, 65, 70 రూపాయలకు పడిపోతూనే ఉన్నది. దిగుమతులు పెరుగు తూనే ఉన్నాయి, ఎగుమతులు తగ్గుతూనే ఉన్నాయి. ఎగుమతులను పెంచడం, దిగుమతులను తగ్గించడం ఒక తెలివైన ప్రభుత్వ పని.సంక్షోభాలు వస్తాయి,కానీ సంక్షోభ సమయంలో నాయకత్వం దిక్కులేని, నిస్సహాయంగా ఉంటే, సంక్షోభం చాలా తీవ్రంగా మారుతుంది అది మన దేశానికి సంబంధించినది. ఢిల్లీ పాలకులు దేశ రక్షణ గురించి గానీ,రూపాయి విలువ పతనం గురించి గానీ ఆందోళన చెందకపోవడం దురదృష్టకరం. రూపాయి డాలర్‌ను బలంగా ఎదుర్కోగలిగేలా గత మూడు నెలలుగా రూపాయి పతనమవుతున్నా ప్రభుత్వం ఏమీ చేయడం లేదు. ఒక్కసారి రూపాయి పతనం అవుతూనే ఉంటే, ప్రపంచ శక్తులు దాని పూర్తి ప్రయోజనాన్ని పొందుతాయి. దీన్ని ఆపడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది' అంటూ నాటి ప్రభుత్వాన్ని నిందించారు.తీరా నరేంద్రమోడీ ప్రధానిగా ఏలుబడిలోకి వచ్చి పదేండ్లు దాటిన తర్వాత అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ పతనమౌతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది.ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఒక శాతం క్షీణించింది. ఇదే ఒక రికార్డు కాగా, నాలుగురోజులుగా ఈ పతనం మరింత దిగ్భ్రాంతికర స్థాయికి చేరింది. రూపాయి విలువ 85.08కి పడిపోయింది. ఇది ఆ ముందు రోజుతో పోలిస్తే 14 పైసల తగ్గుదల. అంటే ఒక్క డాలర్‌కు బదులుగా 85 రూపాయల ఎనిమిది పైసలు చెల్లించాల్సి వస్తుందన్నమాట! రూపాయి విలువ ఈ స్థాయిలో పతనం కావడం గతంలో ఎన్నడూ లేదు. అందుకే ఈ పరిణామం ఆర్థిక నిపుణుల్లో కలకలం రేపింది. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా హడావిడిగా దిద్దుబాటు చర్యలు చేపట్టింది. దీర్ఘకాలంలో ఈ చర్యలు ఏమాత్రం సుస్థిర ఫలితాలను సాధిస్తాయో వేచి చూడాల్సిందే! రూపాయి పతనం కొంత కాలంగా కొనసాగుతూనే ఉండటమే ఈ సందేహాలకు కారణం. సెప్టెంబర్ నెల నుండి ఈ పతనం స్పష్టంగానే కనిపిస్తోంది. సెప్టెంబర్ 12న డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.98కి పడిపోయింది. అప్పట్లో అదో రికార్డు. ఆ స్థాయికి రూపాయి విలువ పడిపోవడం అదే మొదటిసారి కావడంతో కలకలం రేగింది. మార్కెట్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్థిక నిపుణులు రకరకాల విశ్లేషణలు చేశారు. అయితే, ప్రజలను చీల్చి ఎన్నికల పబ్బాలను గడుపుకునే పనిలో ఉన్న మోడీ ప్రభుత్వానికి అప్పట్లో ఈ విషయమే పట్టలేదు. ఫలితంగా పతనంలో రూపాయి కొత్త రికార్డులు సృష్టించడం ప్రారంభమైంది. గత పదేండ్లలో డాలర్‌తో రూపాయి మారకపు విలువ 25 శాతం పతనమైంది. అప్పట్లో 3వేల రూపాయలు ఉండే ఇంటి అద్దె ఇప్పుడు 15వేలు అయింది. ఆ లెక్కన అప్పట్లో నెలకు 10వేలు సంపాదించేవారు. ఇప్పుడు నెలకు దాదాపు 50వేలు దాకా సంపాదించాలి.ఆ స్థాయిలో సామాన్యుల వేతనాలు పెరుగుతున్నాయా? లేదు కదా! కాబట్టి రూపాయి పతనం వల్ల నష్టపోతున్నది పేదలు,మధ్య తరగతి, సామాన్యులే.పదేండ్ల కిందట ఒక డాలర్ కోసం మనం 63 రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. మరి ఇప్పుడు 85రూపాయలు చెల్లించాల్సి వస్తోంది.అమెరికాతో పోల్చితే ఇం డియా చాలా వేగంగా వృద్ధి చెందుతున్న దేశమని చెబుతున్న మోడీ సర్కార్, అలాంటప్పుడు రూపాయి బలపడాలి కదా? ఎందుకు పతనమవుతోంది అనే ప్రశ్నకు సమాధానం లేదు? దీనికి ప్రధాన కారణం డాలర్ అంతర్జాతీయ స్టాండర్డ్ కరెన్సీగా ఉండటమే.ప్రతీ దేశమూ విదేశాలతో వ్యాపారం చేసేందుకు డాలర్ల రూపంలో చేస్తున్నాయి. దాంతో డాలర్ విలువ పెరుగుతూనే ఉంది.ఆ స్థాయిలో రూపాయి విలువ పెరగట్లేదు. మనం విదేశాలతో రూపీలో వాణిజ్యం చేస్తే, రూపాయి బలపడగలదు. కానీ అమెరికా అందుకు ఒప్పుకోకపోగా ఆంక్షలు విధిస్తోంది. మోడీ నాడు బైడెన్, నేడు ట్రంప్‌తో బాగా స్నేహపూరితంగానే వ్యవహరిస్తున్నారు కదా! మరి అలాంటప్పుడు రూపాయి బలోపేతానికి తీసుకున్న చర్యలేంటి?



రూపాయి బలహీనపడుతోంది అనే పదం సాధారణ ప్రజలకు సూటిగా అర్థం కాదు. అందుకని, దాని ప్రభావం మనపై ఎలా పడుతుందో మనకు ప్రత్యక్షంగా తెలియదు.కానీ పరోక్షంగా ఆ ఎఫెక్ట్ కనిపిస్తూ ఉంటుంది.ఇదివరకు కూరగాయలు కొంటే వంద రూపాయలకి సంచి నిండేది, ఇప్పుడు 500 పెట్టినా నిండట్లేదు కదా? దీనికి కారణం రూపాయి పతనం అవుతుండటమే. ఒక్క కూరగాయలే కాదు ఉప్పులు, పప్పులు,నూనెలు, ఇంట్లో వాడే ప్రతీ నిత్యవసరాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. రూపాయి విలువ పడిపోతుంటే ధరలు మరింత పెరగడం ఖాయం. దీనివల్ల వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా బాగా పెరుగుతాయి. ఎందుకంటే.. మనం విదేశాల నుంచి చము రును ఎక్కువగా కొంటున్నాం. దాంతో భారీగా చెల్లింపులు జరుపుతున్నాం. దాంతో చమురును ఎక్కువ ధరకు కొన్నట్లు అవుతోంది.దాని నుంచి తీసే పెట్రోల్, డీజిల్,గ్యాస్ సహా పెట్రో ఉత్పత్తుల ధరలన్నీ పెరుగుతూనే ఉన్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం. ఇదే మన కొంపలు ముంచుతోంది.ధరలు పెరగడమే ద్రవ్యోల్బణం.మన నెలవారీ బడ్జెట్ ప్రతీ నెలా పెరుగుతూనే ఉంది.కారణం ద్రవ్యోల్బణం. కోడిగుడ్డు ఒకప్పుడు 25 పైసలు తర్వాత రూపాయి అయ్యింది.గతేడాది ఐదు, ఈ ఏడాది 8 రూపాయలైంది. కారణం ద్రవ్యో ల్బణమే. కోళ్ల దాణా,కరెంటు ఖర్చు,కూలీ వేతనాలు, నిర్వ హణ ఖర్చులు,రవాణా ఖర్చులు ఇలా అన్నీ పెరుగుతూ గుడ్డు ధర కూడా పెరిగింది.మరి అన్నీ ఎందుకు పెరిగాయి? అదే ద్రవ్యోల్బణం.ఇలా ఒకదానిపై ఒకటి ఆధారపడుతూ ధరలు పెరుగుతూనే ఉన్నాయి.ఇంకా ఎన్నాళ్లు ఈ డాలర్ ఆధిపత్యం? ఆసియాలో రూపీ రూపంలో వాణిజ్యం జరపాలనే డిమాండ్లు ఉన్నాయి. ఈ దిశగా అడుగులు పడితే మన కష్టాలు తీరగలవు. రూపాయి విలువ బాగా పెరిగి మన ద్రవ్యోల్బణం తగ్గుతుంది.అప్పుడు అన్నీ తక్కువ ధరకే లభించే అవకాశముంది.బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీని ప్రవేశపెట్టి డాలర్‌కి చెక్ పెట్టాల్సిన టైమ్ వచ్చినట్లే. కాబట్టి ఇప్పటికైనా అడుగులు పడకపోతే, నూట నలభై కోట్ల మంది భారతీయులు మరింతగా నష్టపోతారు.

అయితే ఈ నష్ట నివారణ చర్యలు జరగాలంటే రిజర్వ్ బ్యాంక్ తన చేతిలో ఉన్న ద్రవ్య పరపతి విధాన సమీక్ష ద్వారా దీన్ని కట్టడి చేయవచ్చు.ఇది సులువైన అంశం కాదు.ఆర్‌బీఐ తన వద్ద ఉన్న విదేశీ మారక ద్రవ్యాన్ని మార్కెట్‌లోకి విడుదల చేస్తే మన దగ్గర ఉన్న నిల్వలు పడిపోతాయి గనుక ఇది కూడా మంచి పరిణామం కాదు.మన ఎగుమతులను, ఉత్పాదకత, సామర్థ్యాలను పెంచుకోవాలి. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి.దీంతో ఉత్పత్తి పెరిగి ఎగుమతులు చేయడం ద్వారా విదేశీ మారక ద్రవ్యం ఆర్జించి రూపాయిని స్థిరీకరించవచ్చు.మౌలిక వసతుల కల్పన, శాంతి భద్రతలను మెరుగుపర్చడం చేస్తే విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచవచ్చు.దేశీయంగా ఎలక్ట్రానిక్స్ సంస్థలు నెలకొల్పడం, ఉన్నవాటి సామర్థ్యాన్ని, ఉత్పత్తిని పెంచి దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాలి.దిగుమతుల్లో ప్రముఖపాత్ర వహిస్తున్న ఇంధన అవసరాల కోసం దేశీయ సంస్థల్ని పురి కొల్పి, ఎక్కువ ఉత్పత్తిని సాధించేలా చేయాలి.ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ఉత్పాదకతను పెంచుకోవడం ద్వారా స్వయం సమృద్ధి సాధించే అవకాశం ఉంది.దేశీయ ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడం ద్వారా ఎగుమతులకు అవకాశం కల్పించాలి.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో..
పీఈటీకి గుండెపోటు

- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అనిత



నవతెలంగాణ-సిద్దిపేట

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులు కొన్ని రోజులుగా సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట సమ్మె నిర్వహిస్తున్నారు. కాగా, బుధవారం యధావిధిగా నిరసన తెలుపుతుండగా దౌల్తాబాద్ మండలం కేజీబీవీ పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న అనితకు గుండెపోటు రావడంతో ఒక్కసారిగా పడిపోయిందని సమగ్ర శిక్షా ఉద్యోగులు తెలిపారు. వెంటనే ఆమెను సిద్దిపేట పట్టణంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి పంపించామని, ఆరోగ్యం ఆందోళనకరంగా ఉందని చెప్పారు. ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్స జరుగుతున్నదని తెలిపారు.

సుపరిపాలన అందించడంలో బీజేపీ విఫలం

- డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సుపరిపాలన అందించడంలో కేంద్రంలో బీజేపీ సర్కారు ఘోరంగా విఫలమైందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగం, పెరుగుతున్న ధరలు, విద్య ,ఆరోగ్యం వంటి తీవ్ర సమస్యలను పరిష్కరించే సత్తా ఆప్‌కే ఉందనీ తమ నేత అరవింద్ కేజ్రీవాల్ పరిష్కరించి చూపించారని తెలిపారు. దేశ సంపదను బడా కార్పొరేట్లకు అమ్ముతున్న బీజేపీ, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని ప్రమాదంలో పడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు పెరిగి సామాన్యుల నడ్డి విరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ఏడాదిలో బలమైన ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆప్ కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ అన్సారీ, వివిధ విభాగాల నాయకులు, అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

బీసీలకు అన్యాయం చేస్తోన్న కాంగ్రెస్ : కవిత

- రేపు ఇందిరాపార్క్ వద్ద బీసీ గర్జన
- పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలనీ, స్థానిక సంస్థల్లో 42శాతం బీసీ కులాలకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్లపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద భారీ సభ ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో బీసీ మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తోందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపుపై కాలయాపన చేసే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా బీసీలకిచ్చిన ఏ ఒక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయలేదని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీలందరూ పెద్ద ఎత్తున మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కవిత ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బీసీ మహాసభకు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ విద్యార్థి జేఏసీతో పాటు పలు ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి.

న్యూ ఇయర్ వేడుకల్లో గంజాయి పట్టివేత

- ఇద్దరికి డ్రగ్స్ పాజిటివ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో రాష్ట్రంలో రెండు చోట్ల గంజాయి పట్టు బడిందని తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ బుధవారం ఒక ప్రకటన లో పేర్కొంది. డ్రగ్స్, గంజాయి వినియోగంపై ఎక్సైజ్ శాఖ 40 ప్రత్యేక బృందాలతో మంగళవారం రాత్రి తొమ్మిది గంటల నుంచి బుధవారం తెల్లవారు జామున రెండు గంటల వరకు జరిపిన దాడుల్లో నాలుగు కేసులు నమోదు చేశామని పేర్కొంది. రెండు చోట్ల గంజాయి పట్టుకోవడంతో పాటు ఒక పబ్బు పరిసర ప్రాంతాల్లో ఇద్దరికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందని తెలిపింది. సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించింది.

దక్షిణ కొరియా విమాన ప్రమాదంలో బ్లాక్ బాక్స్ లభ్యం

- మృతదేహాల గుర్తింపు పూర్తి

సియోల్ : ఆదివారం జరిగిన ఘోర విమాన ప్రమాదానికి కారణమైన జెజూ ఎయిర్ లైన్స్‌కి చెందిన విమానంలో బ్లాక్ బాక్స్ లభ్యమైందని దర్యాప్తు అధికారులు తెలిపారు. వీటి నుండి ప్రాథమిక సమాచారాన్ని వెలికితీసినట్లు బుధవారం చెప్పారు. సిబ్బందితో సహా 181మంది ప్రయాణిస్తున్న ఈ విమాన ప్రమాదంలో కేవలం ఇద్దరే బతికి బయటపడ్డారు. మరణించిన వారందరినీ గుర్తించినట్లు తెలిపారు. విమానం దారుణంగా ధ్వంసం కావడంతో మృతదేహాలు గుర్తు పట్టడం చాలా కష్టమవుతోందని అన్నారు. దీంతో ఈ ప్రక్రియ కాస్తంత మందకొడిగా నడుస్తోంది. సంఘటనా స్థలంలో దక్షిణ కొరియా, అమెరికా దర్యాప్తు అధికారులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ విమానానికి చెందిన బ్లాక్ బాక్స్‌లు, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్లను స్వాధీనం చేసుకున్నామని పౌర విమానయాన డిప్యూటీ మంత్రి జూ జోంగ్ వాన్ తెలిపారు. వీటి నుండి సమాచారం వెలికి తీయాల్సిన ప్రక్రియ పూర్తైందన్నారు. ప్రాథమిక డేటాను ఆధారంగా చేసుకుని దీన్ని ఆడియో ఫార్మాట్‌లో మార్చడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. అంటే పైలట్ చివరి మాటలు దర్యాప్తు అధికారులు వినడానికి వీలుగా రూపొందిస్తారని చెప్పారు. ఫ్లైట్ డేటా రికార్డర్ అయిన రెండో బ్లాక్ బాక్స్ లభ్యమైంది కానీ దాని కనెక్టర్ గల్లంతైందని చెప్పారు. దీన్నుండి సమాచారాన్ని ఎలా వెలికి తీయాలనే విషయమై నిపుణులు సమీక్షిస్తున్నారన్నారు. వివిధ సాక్ష్యాధారాలను సమగ్రంగా సమీక్షించిన తర్వాత ఈ అంశంపై ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముందని చెప్పారు. 179మంది బాధితుల గుర్తింపు ప్రక్రియ పూర్తైందని బుధవారం తాత్కాలిక అధ్యక్షుడు చోయి సాంగ్ మోక్ ఓ ప్రకటన చేశారు.

రష్యా, ఇరాన్ గ్రూపులపై అమెరికా ఆంక్షలు

వాషింగ్టన్ : రష్యా, ఇరాన్‌లకు చెందిన గ్రూపులపై అమెరికా ఆంక్షలు విధించింది. అమెరికన్ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారన్న ఆరోపణలపై మంగళవారం ఈ ఆంక్షలు విధించినట్లు అమెరికా ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు. గతేడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికలకు ముందుగా అమెరికన్లలో విభేదాలు రెచ్చగొట్టాలని ఈ గ్రూపులు భావించాయని అధికారులు ఆరోపిస్తున్నారు. బూటకపు వీడియోలు, వార్తా కథనాలు, సోషల్ మీడియా పోస్టులు ద్వారా రెండు దేశాల ప్రభుత్వాలు ఓటర్లను మోసం చేసేందుకు ప్రయత్నించాయని, తద్వారా అమెరికా ఎన్నికల పట్ల విశ్వాసం కోల్పోయేలా చేయాలని భావించారని అమెరికా ఇంటెలిజెన్స్ విభాగం ఆరోపించింది. అమెరికా ఎన్నికల ప్రక్రియను రష్యా, ఇరాన్ ప్రభుత్వాలు లక్ష్యంగా చేసుకున్నాయని ఆర్థిక శాఖ తాత్కాలిక అండర్ సెక్రటరీ బ్రాడ్లే టి.స్మిత్ వ్యాఖ్యానించారు. మాస్కోకు చెందిన సెంటర్ ఫర్ జియోపొలిటికల్ ఎక్స్‌పర్టైజ్ కృత్రిమ మేథస్సును ఉపయోగించి డీప్‌ఫేక్ వీడియోలతో తప్పుడు సమాచార వ్యాప్తికి పాల్పడిందని అధికారులు ఆరోపించారు. ఈ సంస్థ డైరెక్టర్కు కూడా కొత్త ఆంక్షలు వర్తిస్తాయి. ఇరాన్‌కు చెందిన కాగ్నిటివ్ డిజైన్ ప్రొడక్షన్ సెంటర్ అనేది ఇరాన్ పారామిలటరీ రివల్యూషనరీ గార్డుకు చెందిన అనుబంధ సంస్థ అని అధికారులు పేర్కొన్నారు. ఇజ్రాయిల్ యుద్ధానికి వ్యతిరేకంగా అమెరికాలో నిరసనలు రెచ్చగొట్టడానికి ఈ సంస్థ ద్వారా ఇరాన్ ప్రభుత్వం ప్రయత్నించిందని వారు ఆరోపించారు.

భద్రతా మండలిలో పాక్

న్యూఢిల్లీ : ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో తాత్కాలిక సభ్యదేశంగా పాకిస్తాన్ చేరింది. ఈ సందర్భంగా ఆ దేశ దౌత్యవేత్త మునీర్ అక్రమ్ మాట్లాడుతూ తమ దేశం చురుకైన నిర్మాణాత్మక పాత్రను పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక సమస్యల పరిష్కారం కోసం పాక్ యత్నిస్తుందన్నారు. పాకిస్తాన్ 2025 జనవరి నుంచి 2026 డిసెంబరు వరకు ఐరాసలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో ఒకటిగా ఉంటుంది. ఇప్పటి వరకు జపాన్ ఉన్న స్థానంలో ఇక నుంచి పాక్ వచ్చి చేరింది. డెన్మార్క్, గ్రీస్, పనామా, సోమాలియా దేశాలు కూడా కొత్తగా భద్రతా మండలిలోకి వచ్చాయి.

ఈ యేడాదైనా 'గులాబీ' గుబాళించేనా?

కారుకు కలిసిరాని 2024

- అసెంబ్లీకి రాని అధినేత
- ఓటములు, కేసులతో నేతల ఉక్కిరిబిక్కిరి
- నిర్మాణం, కమిటీల్లేక క్యాడర్‌లో నిరుత్సాహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఓడలు బండ్లు.. బండ్లు ఓడలు కావటమంటే ఇదేనేమో. 2001లో ఉద్యమ పార్టీగా పుట్టిన బీఆర్ఎస్... 2014లో స్వరాష్ట్రంలో అధికారాన్ని కైవసం చేసుకుంది. పదేండ్లపాటు తెలంగాణను పాలించిన ఆ పార్టీకి... 2024 చేదు గుళికలను మిగిల్చింది. అంతకుముందు 2023 డిసెంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ఓటమిని రుచి చూసిన ఆ పార్టీ...2024 ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాలతో మరింత కుంగిపోయింది. రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాల్లో ఏ ఒక్క దాంట్లోనూ కనీసం రన్నరప్(రెండో స్థానం)గా నిలవలేకపోవటం, మూడో స్థానానికి పరిమితం కావటంతోపాటు అన్ని చోట్లా డిపాజిట్ కోల్పోవటాన్ని కారు పార్టీ కార్యకర్తలు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు.

ఆ ఎలక్షన్లతోపాటే జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించటంతో సిట్టింగ్ సీటును కోల్పోవాల్సి వచ్చింది. ఈ రకంగా తాను ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకూ కారు పార్టీ గతంలో ఎన్నడూ లేనంత గడ్డు పరిస్థితులను చవి చూడాల్సి వచ్చింది. దీంతోపాటు అధినేత కేసీఆర్ అనారోగ్యం పాలవటం, ఆయన తనయ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసులో జైలు పాలు కావటం, అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో పది మంది కాంగ్రెస్ పంచన చేరటం ఆ పార్టీని మరింత కుంగదీశాయి. పులి మీద పుట్రలా ఏడాది చివర్లో ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ, ఈడీ వరసగా కేసులు నమోదు చేయటంతో ఆ పార్టీ ఊహించని షాక్‌కు గురైంది. హైకోర్టు జోక్యంతో ఆయన అరెస్టు ఆగినా, ఈడీ కేసు వెంటాడుతుండటం కలవరపరుస్తోంది.

అధికారాన్ని కోల్పోయాక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతూ వస్తున్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి ఒకసారి, 2024 మార్చిలో నిర్వహించిన బడ్జెట్ సమావేశాలకు ఒకసారి, అదీ ఒక్కరోజు తప్ప మిగతా ఏ సందర్భంలోనూ ఆయన అసెంబ్లీకి హాజరు కాకపోవటం విమర్శలకు తావిచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ ఈ అంశాన్ని శాసనసభ లోపలా, బయటా పదే పదే ప్రస్తావించటం ద్వారా కారు పార్టీని ఇరకాటంలో పడేశారు. ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో సభకు వచ్చి, ప్రభుత్వానికి విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన కేసీఆర్... ఆ పని చేయటం లేదంటూ సీఎం పలుమార్లు ఎద్దేవా చేశారు. అయినా కేసీఆర్ సభకు హాజరు కాకపోవటం గమనార్హం. ఈ క్రమంలో సీనియర్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు అసెంబ్లీలో అన్నీ తామై బీఆర్ఎస్‌ను నడిపించారు. లిక్కర్ కేసుకు సంబంధించి బెయిల్‌పై బయటకు వచ్చిన ఎమ్మెల్సీ కవిత...శాసనమండలిలో తనదైన శైలిలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు.



(ఫైల్)

నిర్మాణంపై దృష్టేది?

గతేడాది వరస వైఫల్యాలతో సతమతమైన కారు పార్టీకి క్షేత్రస్థాయిలో కమిటీలు, నిర్మాణం లేకపోవటం ప్రధాన బలహీనతని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు, 2024 పార్లమెంటు ఎన్నికల అనంతరం సమీక్షల మీద సమీక్షలు నిర్వహించినప్పటికీ... ఆయా రివ్యూల్లో వచ్చిన సూచనలు, సలహాలను అమలు చేయటంలో తీవ్ర వైఫల్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. 'మా బలాలు, బలహీనతలను గుర్తించాం, అన్ని విషయాలనూ క్షుణ్ణంగా సమీక్షించుకున్నాం. లోపాలను సరిదిద్దుకుంటాం. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ కమిటీలేస్తాం, తద్వారా నిర్మాణాన్ని పటిష్ట పరిచి, పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతాం...' అంటూ అప్పట్లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. ఇది జరిగి ఏడాది దాటినా ఆ దిశగా కార్యాచరణ లేకపోవటం బీఆర్ఎస్ బలహీనతని చెప్పక తప్పదు. కార్యకర్తలు, నాయకులకు శిక్షణా తరగతులు నిర్వహించటం ద్వారా వారిలో రాజకీయ చైతన్యాన్ని పెంపొదిస్తామని కేటీఆర్ గతంలో చెప్పారు. కానీ ఇప్పటిదాకా ఆ ఊసే లేకపోవటం కార్యకర్తలను విస్మయానికి గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో కనీసం కొత్త సంవత్సరంలోనైనా నూతన కమిటీలు వేస్తారా? లేదా? అనే ఆందోళనలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలున్నారు. ప్రభుత్వంలో లేకపోయినా కనీసం కమిటీలేస్తే పార్టీ పదవులైనా దక్కుతాయనే ఆశతో వారున్నారు. మరి గులాబీ బాస్ కేసీఆర్ వారి ఆశలను నెరవేరుస్తారా? లేదా? తద్వారా పార్టీని పటిష్ట పరుస్తారా? లేదా? అనేది వేచి చూడాలి.

మూసీ ప్రాజెక్టు, హైడ్రాపై ఆందోళనలు..

వరస ఓటములతో నిస్తేజంగా ఉన్న కేడర్‌ను కాపాడుకునేందుకు వీలుగా పార్టీ అధ్యక్షుడు కేసీఆర్... కేటీఆర్, హరీశ్‌లకు దిశా నిర్దేశం చేశారు. ఆయన ఆదేశాలతో మూసీ ప్రాజెక్టు, హైడ్రాపై బీఆర్ఎస్ ఆందోళనలు నిర్వహించింది. ఇండ్లు కోల్పోయిన పేదల పక్షాన పోరాడుతామంటూ ప్రకటించి, ప్రజలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించింది. రైతు భరోసా, రైతు రుణమాఫీ, గురుకులాల్లోని సమస్యలు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలపై ఆందోళనలకు రూపకల్పన చేయటం ద్వారా గులాబీ పార్టీ తన ఉనికిని కాపాడుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోంది. మరోవైపు బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల అంశాన్ని ఎత్తుకున్న కవిత... తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభించారు.

పాలమూరు డీపీఆర్ వెనక్కి

సీడబ్ల్యూసీ చర్యపై విస్మయం | ఏపీ ప్రమేయం ఉందనే ఆరోపణలు ?

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పాలమూరు-రంగారెడ్డి సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) వెనక్కి పంపడంపై చర్చోపచర్చలకు ఆస్కారం ఏర్పడింది. ప్రాజెక్టును దశలవారీగా పూర్తిచేసేందుకు రాష్ట్రం అనేక సన్నాహాలు చేసింది. ఏపీ నీటిపారుదల శాఖ అధికారులు సీడబ్ల్యూసీకి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పర్యావరణ, అటవీ అనుమతులు వచ్చిన తర్వాత డీపీఆర్‌ను వెనక్కి పంపారనే విమర్శలు వస్తున్నాయి. ఏపీలో జగన్ ప్రభుత్వం ఉన్నప్పుడు పాలమూరు రంగారెడ్డి నిర్మాణం ట్రిబ్యునల్‌లో తెలంగాణకు అనుకూలంగా తీర్పులు వచ్చాయి. కృష్ణాజలాల వినియోగంలో ట్రిబ్యునల్ సైతం సుముఖంగానే తీర్పులిచ్చింది. అక్కడ ప్రభుత్వం మారిన తర్వాత కేంద్రం వైఖరిలో మార్పు కనిపిస్తున్నది. 90 టీఎంసీలకు సంబంధించి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తాగునీటి కోసం నార్లపూర్ రిజర్వాయర్ నుంచి ఒక మోటార్‌ను ప్రారంభించారు. మిగతా పనులు కొనసాగుతున్నాయి. ఇటీవల డీపీఆర్‌ను వెనక్కి పంపిన నేపథ్యంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పరిస్థితి ప్రశ్నార్థకమవుతున్నది. పర్యావరణం, అటవీ అనుమతులువచ్చిన తర్వాత కూడా డీపీఆర్‌ను తిప్పి పంపడం వెనుక ఉద్దేశమేంటనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏపీ సీఎం చంద్రబాబు మంత్రాంగం నేపథ్యంలోనే కేంద్రం చర్యలు ఉంటున్నాయనే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ప్రయోజనాలను కాపాడటంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కూడా ఆరోపిస్తున్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వికారాబాద్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలతోపాటు జీహెచ్ఎంసీకి తాగునీటి సరఫరా చేసేందుకు పాలమూరు-రంగారెడ్డిని ఉద్దేశించారు. అలాగే మహబూబ్‌గర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లోని పరిశ్రమలకు సైతం నీటిని అందించాలనేది లక్ష్యం. ఇదిలావుండగా 2023, సెప్టెంబరు 16న ఎల్లూరు-నార్లపూర్ రిజర్వాయర్ పంపు నుంచి స్థానిక తాగునీటిని సరఫరా చేసేందుకు ఒక మోటార్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. గ్రావిటీ ద్వారా నీటిని అందించి విద్యుత్‌ను ఆదా చేయడం కూడా ముఖ్య ఉద్దేశం. ఆరు రిజర్వాయర్ల ద్వారా 74 మండలాల్లోని 1.23 లక్షల ఎకరాలకు ఆయకట్టును అందించడం ప్రాజెక్టు టార్గెట్. కాగా సీడబ్ల్యూసీ డీపీఆర్‌ను వెనక్కి పంపడంతో పరిస్థితి తలకిందులైంది. ఇకపోతే తొలి డీపీఆర్‌లో ప్రాజెక్టు వ్యయం రూ. 35 వేల కోట్లు కాగా, అనంతరం దానిని రూ. 58 వేల కోట్లకు పెంచారు. దీనిపై కూడా భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. కాగ్ రిపోర్టు సైతం తప్పుబట్టింది. ఈ ప్రాజెక్టు విషయంలో ఏం చేయాలనే విషయమై నీటిపారుదల శాఖ మంత్రి, ఉన్నతాధికారులు సమాలోచనలు చేస్తున్నది.



పాక్ జైళ్లలో మగ్గుతున్న భారత జాలర్లు, పౌరులను అప్పగించండి

- పాకిస్తాన్‌ను కోరిన భారత్



న్యూఢిల్లీ : పాక్ జైళ్లలో మగ్గుతున్న 183మంది భారత జాలర్లు, పౌరులను తక్షణమే విడుదల చేసి, భారత్‌కు అప్పగించాలని బుధవారం భారత ప్రభుత్వం పాకిస్తాన్‌ను కోరింది. పాకిస్తాన్ కస్టడీలో వున్న 18మంది పౌరులు, జాలర్లకు తక్షణమే కాన్సులార్ సాయం అందించాలని కూడా కోరినట్లు భారత విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. 2008లో కుదిరిన ఒప్పంద నిబంధనల మేరకు ప్రతి ఏటాది జనవరి 1వ తేదీన, జులై 1న ఇరు దేశాలు తమ వద్ద ఖైదీలుగా వున్న పౌర, జాలర్ల వివరాల జాబితాను మార్చుకుంటాయి. అందులో భాగంగా భారత్ అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. తమ కస్టడీలో వున్న 381మంది పౌరులు, 81మంది జాలర్ల వివరాలను భారత్, పాక్‌కు అందజేసింది. అలాగే పాకిస్తాన్ కూడా తమ వద్ద వున్న 49మంది పౌరులు, 217మంది జాలర్ల వివరాలను అందచేసిందని విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. జాలర్లను వారి బోట్లతో సహా విడుదల చేసి, అప్పగించాలని భారత ప్రభుత్వం కోరింది. ప్రస్తుతం తమ జైళ్ళలో 682మంది భారతీయులు వున్నారని పాకిస్తాన్ ధృవీకరించింది. మానవతా సంబంధమైన అంశాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన పరిష్కరించేందుకు భారత్ కట్టుబడి వుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో తమ వద్ద వున్న 76మంది పౌరుల జాతీయతను ధృవీకరించాల్సిందిగా కూడా భారత్, పాకిస్తాన్‌ను కోరింది. వారిని పాకిస్తానీయులుగా భారత ప్రభుత్వం భావిస్తోంది.

రక్షణ రంగ సంస్కరణల సంవత్సరంగా 2025

- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ : కొత్త సంవత్సరం రక్షణ రంగ సంస్కరణల సంవత్సరంగా వుంటుందని భారత్ బుధవారం ప్రకటించింది. త్రివిధ బలగాల మధ్య సహకారం, సమన్వయాన్ని మరింత పెంపొందించేందుకు సమగ్ర థియేటర్ కమాండ్‌లకు వెసులుబాటు కల్పించడమే లక్ష్యంగా వుందని భారత ప్రభుత్వం పేర్కొంది. తద్వారా భారత్ మిలటరీని సాంకేతికంగా అత్యంత ఆధునికమైన యుద్ధ శక్తిగా రూపొందించడం కీలకమని పేర్కొంది. రక్షణ పరికరాల సమీకరణ ప్రక్రియలను, పద్ధతులను మరింత సులభతరం చేయడం, సకాలంలో జరిగేలా చూడడం, కీలకమైన పక్షాల మధ్య మరింత లోతైన సహకారం వుండేలా చూడడం, అసమర్థతలను నిర్మూలించి, వున్న వనరులను గరిష్టంగా ఉపయోగించుకునేలా చూడడం ఈ సంస్కరణల లక్ష్యమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. రక్షణ సన్నద్ధతను కనివినీ ఎరుగని రీతిలో ముందుకు తీసుకెళ్ళడానికి ఈ సంస్కరణలు పునాది వేస్తాయని చెప్పారు. 21వ శతాబ్దంలో ఎదురవుతున్న పెను సవాళ్ళ మధ్య భారతదేశ భద్రత, సార్వభౌమాధికారానికి హామీ కల్పిస్తాయని చెప్పారు. సైన్యం, వైమానిక, నావికా దళాల సామర్ధ్యాలను సమ్మిళితం చేస్తూ యుద్ధాలు, సైనిక ఆపరేషన్ల సమయంలో వున్న వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి వీలుగా సమగ్ర థియేటర్ కమాండ్ మోడల్ పనిచేస్తుందని చెప్పారు. ఈ ప్రణాళిక కింద ప్రతి థియేటర్ కమాండ్ కింద మూడు యూనిట్లు పనిచేస్తాయి. ఇవన్నీ కలిసి ఒకే యూనిట్‌గా పనిచేస్తాయి. ప్రస్తుతం త్రివిధ దళాలకు వేర్వేరుగా కమాండ్‌లు వున్నాయి. రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.

గాజా ఆస్పత్రుల్లో దాడులపై స్వతంత్ర, సమగ్ర, పారదర్శక దర్యాప్తు

యూఎన్ మానవ హక్కుల కార్యాలయం నివేదిక పిలుపు

జెనీవా : గాజాలోని ఆస్పత్రులపై ఇజ్రాయిల్ నిర్దాక్షిణ్యంగా సాగిస్తున్న దాడులతో ఆ ప్రాంత ఆరోగ్య సంరక్షణా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోతోందని, దీనివల్ల పాలస్తీనియన్లకు వైద్యం అందే అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హై కమిషనర్ (ఒహెచ్‌సిహెచ్‌ఆర్) కార్యాలయం మంగళవారం విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ఈ దాడులు, జరిగిన సంఘటనలపై స్వతంత్రంగా, సమగ్రంగా, పారదర్శకంగా దర్యాప్తు జరగడం చాలా ముఖ్యమని ఆ నివేదిక పేర్కొంది. చోటు చేసుకుంటున్న అంతర్జాతీయ మానవతా, మానవ హక్కుల చట్టాల ఉల్లంఘనలకు పూర్తి జవాబుదారీ వహించాలని యుఎన్ హై కమిషనర్ వోల్కర్ టర్క్ కోరారు. 2023 అక్టోబరు 12 నుండి 2024 జూన్ 30 మధ్య కాలంలో జరిగిన దాడుల వివరాలను ఈ నివేదికలో పొందుపరిచారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఇజ్రాయిల్ వ్యవహరించే తీరు పట్ల తీవ్రమైన ఆందోళనలు కలిగిస్తోందని ఆ నివేదిక పేర్కొంది. గాజాలో ఆస్పత్రులపై విచక్షణారహితంగా జరిగిన దాడులతో రోగులు, వైద్య సిబ్బందికి తీరని నష్టం జరిగిందని, మానవతా సంక్షోభం మరింత ముదిరిందని నివేదిక పేర్కొంది. ఆస్పత్రులన్నింటినీ సైనిక ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారని, అందుకే తాము ఆస్పత్రులపై దాడులు చేస్తున్నామని ఇజ్రాయిల్ చెబుతోందని కానీ అవన్నీ నిరాధారమైన, అస్పష్టమైన ఆరోపణలని నివేదిక స్పష్టం చేసింది. బహిరంగంగా అందరికీ అందుబాటులో వుండే సమాచారానికి పూర్తి విరుద్ధంగా ఇజ్రాయిల్ ఆరోపణలు వుంటున్నాయని పేర్కొంది.

అలసత్వం వహిస్తే సహించం

ప్రతి విద్యార్థిపై శ్రద్ధ తీసుకోవాలి • తరచుగా గురుకుల పాఠశాలల హాస్టళ్లు తనిఖీ చేయాలి • వచ్చే విద్యాసంవత్సరం అడ్మిషన్‌తో పాటే యూనిఫామ్, మెటీరియల్ : మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ప్రతి విద్యార్థిపై శ్రద్ధ తీసుకోవాలనీ, తరచుగా గురుకుల పాఠశాలల హాస్టళ్లు తనిఖీ చేయాలని ఆదేశించారు. వచ్చే విద్యాసంవత్సరం అడ్మిషన్‌తో పాటే ప్రతి విద్యార్థికి యూనిఫామ్, మెటీరియల్ పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ, కమిషనర్, ఎంజేపీ గురుకుల సొసైటీ కార్యదర్శి, ఆర్సీఓ, ప్రిన్సిపళ్లు, జిల్లా అధికారులతో నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో మంత్రి పలు సూచనలు చేశారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులకు ఇవ్వాల్సిన యూనిఫామ్, ట్రంక్ పెట్టే, బెడ్డింగ్ మెటీరియల్ అన్నీ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నా కొన్ని అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భోజన సదుపాయాల కల్పన, మార్చి మెనూ ప్రకారం భోజనం తప్పనిసరిగా అందించాలని సూచించారు. ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రయత్నించాలన్నారు.

జాతీయ రోడ్డు భద్రత మాసంలో భాగంగా అన్ని గురుకులాల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. కామన్ డైట్‌లో భాగంగా మార్చిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందించేందుకు అవసరమైన వంట సామాను, ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న విద్యాసంస్థలో చిన్నచిన్న మరమ్మతులుంటే చేయించాలని భవనాల యజమానుల ను కోరాలని సూచించారు. ఇటీవలే వారికి అద్దె బకాయిలు సగం వరకు చెల్లించామని మంత్రి గుర్తు చేశారు. ఎవరైనా విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించకపోతే వేరే భవనాలను చూడాలని ఆదేశించారు. సంక్రాంతి పండుగలోగా సమస్యలు ఉన్న భవనాలను ఖాళీ చేసి కొత్త భవనంలోకి మార్చాలని ఆయన సూచించారు. అద్దె భవనాల నుంచి సొంత భవనాలు కల్పించడానికి వీలుగా ప్రభుత్వ స్థలాలను పరిశీలించాలన్నారు. ఆహార పదార్థాల కొనుగోలు, నిల్వ, నాణ్యత, విద్యార్థుల ఆరోగ్యం, చదువు తదితర అంశాలపై ప్రతినెలా నివేదిక ఇవ్వాలన్నారు.

బీసీలను ఆర్థికంగా బలోపేతం చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలనీ, ఫెడరేషన్స్ ఆధ్వర్యంలో బీసీ వర్గాల అభ్యున్నతికి అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. టాడీ టాపర్స్ కోసం రూపొందించిన కాటమయ్య కిట్ ఇప్పటి వరకు 10వేల మందికి అందించామనీ, మరో 10 వేల మందికి అందించడానికి సిద్ధంగా ఉన్నామనీ, అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. నాయిబ్రాహ్మణ, రజక ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత కరెంటు పథకం యథావిధిగా కొనసాగుతుందనీ, ఎవ్వరికీ అసౌకర్యం కలగకుండా విద్యుత్ శాఖకు లేఖ రాయాలని సెక్రెటరీకి సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఇ ద్వారా ఆర్థిక సహాయం అందించే విశ్వకర్మ పథకం గురించి అందరికీ అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి జిల్లా నుంచి 35వేల మంది లబ్దిదారులను గుర్తించాలని సూచించారు. ఇప్పటి వరకు 33 వేల దరఖాస్తులు చేయించిన నల్లగొండ జిల్లా అధికారిని అభినందించారు. మిగతా జిల్లాల అధికారులు త్వరగా లబ్దిదారులను గుర్తించాలి. ఈ పథకంపై అవగాహన కల్పించడంలో వెనుకబడిన వారికి ఒక ఇంక్రిమెంట్ కట్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, కమిషనర్ బాల మాయాదేవి, మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి బడుగు సైదులు, సంయుక్త కార్యదర్శి తిరుపతి, మద్దిలేటీ, ఇతర ఉన్నతాధికారులు, ఆర్ సిఓలు, ప్రిన్సిపాల్స్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలను వెలికితీయడంలో 'నవతెలంగాణ' దిట్ట

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-జహీరాబాద్
ప్రజా సమస్యలను వెలికితీయడంలో నవతెలంగాణ పత్రికకు తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నవతెలంగాణ-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ జైపాల్‌రెడ్డితో కలిసి ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండాలన్నారు. సమస్యలన్నింటినీ ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు చేపడుతున్న కార్యక్రమాలు, ఉద్యమాలను ప్రజల దగ్గరికి తీసుకువెళ్లేందుకు పత్రికలు చేపడుతున్న పాత్ర ఎంతో కీలకమైందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ.. నవతెలంగాణ పత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ మేనేజర్ రేవంత్‌కుమార్, నియోజకవర్గ విలేకరి సయ్యద్ మహబూబ్ అలీ, కోహీర్, ఝరాసంఘం, రాయికోడ్, న్యాల్కల్ మండలాల విలేకరులు నర్సింలు, చిరంజీవి, శంకర్, సిద్ధు, మాజీ మార్కెట్ చైర్మెన్లు గుండప్ప, రామకృష్ణారెడ్డి, మాజీ ఆత్మ చైర్మెన్ విజయ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెవిలో పూలతో 'సమగ్ర శిక్ష' ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-మహబూబాబాద్
తమ సమస్యల పరిష్కారానికి 23 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు.. బుధవారం వారి పిల్లలతో కలిసి దీక్షలు చేపట్టారు. నూతన సంవత్సరం సెలవుదినం కావడంతో సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ పిల్లలను దీక్షా శిబిరానికి తీసుకువచ్చి చెవిలో పూలతో నిరసన చేపట్టారు. మా హక్కులను సాధించుకునే వరకూ దీక్షలు విరమించేది లేదంటూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న దీక్షలో సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రెండుసార్లు చర్చలు జరిపినప్పటికీ అవి విఫలం కావడం వల్ల సమ్మెను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మహంకాళి వీరన్న, రాష్ట్ర నాయకులు ఖాదర్ భాస్కర్, 16 కేజీబీవీల ప్రత్యేక అధికారి సరస్వతి, మున్నీ నీలిమ, సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభాకర్, నది, గణేష్, రవి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

16 మంది ఉపాధ్యాయులపై వేటు

- సుదీర్ఘకాలంగా విధులకు గైర్హాజరుతో తొలగింపు

నవతెలంగాణ- భువనగిరి కలెక్టరేట్
యాదాద్రి భువనగిరి జిల్లాలో 16 మంది ఉపాధ్యాయులపై విద్యాశాఖ వేటు వేసింది. సుదీర్ఘకాలంగా విధులకు గైర్హాజరుపై వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో 16 మందిని సర్వీసు నుంచి తొలగించింది. గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి శాశ్వతంగా తొలగించినట్టు యాదాద్రి భువనగిరి జిల్లా డీఈఓ సత్యనారాయణ తెలిపారు. తొలగించిన వారిలో వై.విజయలక్ష్మి, కె.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఉమారాణి, బి.ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ అమీద్, సిహెచ్.స్వప్న, జి.మాధవి, ఎస్.నవీన్‌కుమార్, ఎం.ఉమాదేవి, బి.క్రాంతికిరణ్, జె.ఉమాదేవి, గీతారాణి, ఎ.నర్సింహారావు, ఎం.శైలజ, సీహెచ్.భాగ్యలక్ష్మి, సీహెచ్.కిరణ్‌కుమారి ఉన్నారు.



ప్రయివేట్ ఫైనాన్స్ వేధింపులతో.. గుండెపోటుతో వంగపల్లి వాసి మృతి


(ఫైల్)

నవతెలంగాణ-కమలాపూర్
ప్రయివేట్ ఫైనాన్స్ వద్ద చేసిన అప్పు తీర్చనందుకు వారు ఇబ్బందులకు గురిచేయడంతో మనస్తాపానికి గురైన వ్యక్తి గుండెపోటుతో మృతిచెందిన ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వంగపల్లిలో జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వంగపల్లికి చెందిన ఆకునూరి రాకేష్(25) గతేడాది జనవరిలో ఓ ప్రయివేట్ ఫైనాన్స్‌లో రూ.75వేలు రుణం తీసుకున్నాడు. ఇందుకు ప్రతి నెలా రూ.4,350 చొప్పున 24 నెలలు చెల్లించాలి. కానీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా నాలుగు నెలలుగా కిస్తీలు కట్టలేదు. దాంతో ఫైనాన్స్ వాళ్లు రాకేష్ ఇంటికి వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. అంతటితో ఆగకుండా రాకేష్ కుటుంబం గూడూరులోని బంధువుల ఇంట్లో ఉండగా అక్కడికి కూడా వెళ్లి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని కుటుంబసభ్యులు ఆరోపించారు. ఫైనాన్స్ వేధింపులు తట్టుకోలేక రాకేష్ గుండెపోటుకు గురయ్యాడని, చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్టు చెప్పారు. మృతునికి భార్య, ఏడు నెలల పాప ఉన్నారు. రాకేష్ మృతికి కారణమైన ప్రయివేట్ ఫైనాన్స్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు. కాగా ఈ విషయమై ఇన్‌స్పెక్టర్ హరికృష్ణను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ఉరి శిక్షను రద్దు చేసిన జింబాబ్వే

హరారె : ఉరి శిక్షను జింబాబ్వే రద్దు చేసింది. దాదాపు 20ఏండ్ల క్రితం చివరిసారిగా దేశంలో మరణశిక్షను అమలు చేశారు. ఈ నేపథ్యంలో ఇటువంటి చర్య తీసుకుంటారని అందరూ భావిస్తున్నారు. ఉరిశిక్షను రద్దు చేస్తూ పార్లమెంట్‌లో బిల్లును ఆమోదించిన తర్వాత ఈ వారంలో అధ్యక్షుడు ఎమ్మర్సన్ మంగగ్వా ఆమోద ముద్ర లభించింది. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న సమయంలో 1960ల్లో అధ్యక్షుడు కూడా మరణ శిక్షను ఎదుర్కొనాల్సి వచ్చింది. ప్రస్తుతం దేశంలో 60మంది ఖైదీలు మరణశిక్షను ఎదుర్కొంటున్నారు. ఈ కొత్త చట్టంతో వీరందరికీ మినహాయింపు లభిస్తుంది. 2005లో దేశంలో చివరిసారిగా మరణశిక్షను అమలు చేశారు. ఉరి శిక్ష అమలు బాధ్యతను ఎవరూ తీసుకోవడానికి సంసిద్ధంగా లేకపోవడంతో తర్వాత ఈ శిక్షలను అమలు చేయలేకపోయారు. ఈ ప్రాంతంలో ఉరి శిక్ష రద్దు ఉద్యమానికి ఈ చట్టం ఒక ఆశాకిరణమని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ మంగళవారం వ్యాఖ్యానించింది. కెన్యా, లైబేరియా, ఘనా వంటి ఇతర ఆఫ్రికన్ దేశాలు కూడా ఇటీవల ఉరి శిక్ష రద్దుపై సానుకూల చర్యలు తీసుకున్నాయి, కానీ అవి ఇంకా అమలు రూపం ధరించలేదని మానవ హక్కుల గ్రూపు వ్యాఖ్యానించింది.

వచ్చే ఏడాది 14 రోజులకు పెంపు అంశాన్ని పరిశీలిస్తాం

- పుస్తకాల వితరణ బాక్స్‌కు విశేష ఆదరణ
- 15 లక్షల దాకా పుస్తకప్రియుల హాజరు
- సీఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్లు జిష్ణుదేవ్ వర్మ, బండారు దత్తాత్రేయకు ధన్యవాదాలు
- సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రత్యేక శ్రద్ధ వహించిన మంత్రి జూపల్లికి కృతజ్ఞతలు :హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షులు కవి, డాక్టర్ యాకూబ్, కార్యదర్శి ఆర్.వాసు

పుస్తక ప్రదర్శనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
వచ్చే ఏడాది పుస్తక ప్రదర్శనను 14 రోజులకు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు కవి, డాక్టర్ యాకూబ్, కార్యదర్శి ఆర్.వాసు తెలిపారు. పుస్తక ప్రదర్శనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో హైదరాబాద్ బుక్ ఫెయిర్ కమిటీ మీడియా సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా డాక్టర్ యాకూబ్ మాట్లాడుతూ..బుక్‌ఫెయిర్‌కు నిరంతరం అండదండగా నిలిచి సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు, విజయవంతానికి విలువైన సలహాలిచ్చిన రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మెన్ డాక్టర్ రియాజ్, తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, గౌరవ సలహాదారులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, కె.రామచంద్రమూర్తి, జస్టిస్ రాధారాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పుస్తకాల వితరణ బాక్స్‌కు విశేష ఆదరణ లభించిందన్నారు. 11 రోజుల పుస్తక ప్రదర్శనలో 13 లక్షల నుంచి 15 లక్షల వరకు పుస్తక ప్రియులు హాజరయ్యారనీ, పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి, ముగింపు సభకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారని వివరించారు. ప్రతిఏటా మాదిరిగానే ఈసారి కూడా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సందర్శించారన్నారు. పిల్లలను, యువతను పుస్తక ప్రదర్శనకు రప్పించడంలో హైదరాబాద్ బుక్‌ఫెయిర్ విజయవంతమైందని చెప్పారు. విజయవంతానికి సహకరించిన సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులకు, పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్.వాసు మాట్లాడుతూ.. 354 స్టాళ్లలో 14 ప్రభుత్వ శాఖల స్టాళ్లు కేటాయించామని తెలిపారు. 27 మంది రచయితలు ప్రత్యేక స్టాళ్లలో పుస్తకాలు అమ్ముకున్నారనీ, స్టాళ్ల నిర్వాహకులు కూడా గతం కంటే పుస్తకాలు బాగా అమ్ముడుపోయాయని చెప్పారని తెలిపారు. హీల్‌కేర్ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌నకు ప్రశంసలు వచ్చాయన్నారు. గ్రామీణ గ్రంథాలయాలకు పుస్తకాల వితరణ కోసం ఏర్పాటు చేసిన బాక్సుకు మంచి ఆదరణ లభించిందనీ, 5 వేలకుపైగా పుస్తకాలను వితరణ చేశారని వివరించారు. ఆ పుస్తకాలను ఇప్పటికే ఆరు గ్రంథాలయాలకు ఉచితంగా ఇచ్చామని చెప్పారు. ఉపాధ్యక్షులు మలుపు బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పుస్తక ప్రదర్శనకు ఉచితంగా గ్రౌండ్ ఇచ్చి అన్ని విధాలా సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 350 మందికిపైగా యువ రచయితలు పుస్తక ప్రదర్శనలోని వేదికల్లో తమ సందేశాలను ఇచ్చారని తెలిపారు. పిల్లలతో బాలోత్సవం కమిటీ నిర్వహించిన కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలు పుస్తక ప్రదర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు. కోశాధికారి నారాయణరెడ్డి మాట్లాడుతూ..చదువు..చదివించు థీమ్ బుక్‌ఫెయిర్‌కు జనాలను రప్పించడంలో విజయవంతమైందన్నారు. గతేడాది కంటే ఈసారి 30 శాతం అమ్మకాలు పెరిగాయని ప్రకటించారు. ఈ మీడియా సమావేశంలో పి.నారాయణరెడ్డి, స్వరాజ్‌కుమార్, సాంబశివరావు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

జేబీఎస్‌లో మంత్రి పొన్నం ఆకస్మిక తనిఖీ





నవతెలంగాణ-సిటీబ్యూరో
సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్‌ను(జేబీఎస్) బుధవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్‌స్టేషన్‌లోని టాయిలెట్స్ పరిశీలించారు. అనంతరం ప్రయాణికులతో ముచ్చటించారు. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్లతో మాట్లాడి.. రోడ్డు సేఫ్టీపై వారికి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. క్యాంటీన్‌లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు. క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. జేబీఎస్‌లోని కార్గో సెంటర్‌ను పరిశీలించారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. బస్ స్టేషన్‌లోని షాపులను పరిశీలించారు. నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని, కాలం చెల్లిన ఆహార వస్తువులు, అదనపు రేట్లకు వస్తువులు అమ్మిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రింకింగ్ వాటర్, ప్లాట్ ఫామ్‌లపై డిస్‌ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

మహాత్మా జ్యోతిరావుపూలే గరుకుల పాఠశాల సందర్శన

అంతకుముందు సికింద్రాబాద్ లాలాపేటలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను మంత్రి పొన్నం తనిఖీ చేశారు. విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వం తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులపై వారితో చర్చించారు. విద్యార్థులకు పెడుతున్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు.

నాణ్యమైన ఆహారం అందించాలని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పిల్లలకు జనవరి 26లోపు ఐరన్ ర్యాక్స్, బెడ్స్ అందిస్తామని తెలిపారు. తాగునీరు సరిపోవడం లేదని విద్యార్థులు చెప్పగా, వెంటనే బోర్ ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలను విద్యార్థులకు అందించాలన్నారు. వంట గది, డైనింగ్ హాల్ పరిశీలించారు. అలాగే లాగిన్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డితో కలిసి కూర్చొని వారి సమస్యలను విని సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి పొన్నం ఆదేశించారు. మంత్రి వెంట జాయింట్ సెక్రటరీ తిరుపతి, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారులు నర్సింహులు, కృష్ణమాచారి, వార్డెన్ స్వర్ణలత ఉన్నారు.

నేటినుంచి టెట్ పరీక్షలు

- 20 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహణ
- 2.75 లక్షల మంది దరఖాస్తు
- 92 కేంద్రాల ఏర్పాటు

15 నిమిషాల ముందే గేట్లు మూసివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 20 వరకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానం (సీబీఆర్టీ)లో రాతపరీక్షలు జరుగుతాయి. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా టెట్ పేపర్-1కు 94,327 మంది, పేపర్-2కు 1,81,426 మంది కలిపి మొత్తం 2,75,753 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారికోసం రాష్ట్రంలోని 17 జిల్లాల్లో 92 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈనెల 8, 9, 10, 18 తేదీల్లో పేపర్-1, 2, 5, 11, 12, 19, 20 తేదీల్లో పేపర్-2 పరీక్షలు జరుగుతాయి. ప్రతిరోజూ రెండు విడతల్లో ఈ పరీక్షలను నిర్వహిస్తారు. మొదటి విడత ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు, రెండో విడత మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతుంది. బయోమెట్రిక్ హాజరు విధానం అమల్లో ఉన్నందున త్వరగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. పరీక్ష ప్రారంభానికి రెండు గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిస్తారు.

మొదటి విడత పరీక్షకు ఉదయం 7.30 గంటల నుంచి, రెండో విడతకు మధ్యాహ్నం 12.30 గంటల నుంచి అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉంటుంది. మొదటి విడతకు ఉదయం 8.45 గంటలకు, రెండో విడతకు మధ్యాహ్నం 1.45 గంటలకు అంటే పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేస్తారు. అభ్యర్థులు బ్లాక్/బ్లూ పెన్ను, హాల్‌టికెట్‌తోపాటు ఫొటో గుర్తింపు కార్డు (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు, పాన్, ఓటరు గుర్తింపు)ను వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. అభ్యర్థులు క్యాలిక్యులేటింగ్ పరికరాలు, లాగరిథమ్ టేబుళ్లు, పేజర్, సెల్‌ఫోన్లు (స్విచ్ఛాఫ్ చేసి కూడా), స్మార్ట్ వాచ్‌లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు వంటివి పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావడానికి అనుమతి లేదు.

రెండు విడతల్లో జేఈఈ మెయిన్ (సెషన్-1) పరీక్ష

- జనవరి 22 నుంచి నిర్వహణ..ఎన్‌టీఏ

న్యూఢిల్లీ: జేఈఈ మెయిన్ సెషన్- 1 2025.. పరీక్షా తేదీలను నిర్వహిస్తామన్న ఎన్టీఏ.. తాజాగా పూర్తి స్థాయి తేదీలను ప్రకటించింది. జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ -1 (బీఈ/బీటెక్) పరీక్ష నిర్వహించనున్నట్టు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్టీఏ) బుధవారం విడుదల చేసిన పబ్లిక్ నోటీసులో పేర్కొంది.రెండు విడతల్లో జేఈఈ మెయిన్ పరీక్ష జరగనుండగా.. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి సెషన్‌బీ మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు రెండో సెషన్ పరీక్ష నిర్వహిస్తారు. జనవరి 30వ తేదీన (పేపర్ 2ఏ (బీఆర్క్), పేపర్-2బి (బి.ప్లానింగ్, పేపర్ 2ఎ, బీ(బీఆర్క్, బి.ప్లానింగ్) పరీక్షలు నిర్వహించనున్నట్టు ఎన్టీఏ తెలిపింది. ఈ పరీక్ష రెండో సెషన్‌లో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6.30గంటల వరకు జరగనుంది. దేశవ్యాప్తంగా పలు నగరాలతో పాటు విదేశాల్లోని 15 నగరాల్లో ఈ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలోనే సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు, అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ కోసం అందుబాటులోకి తేనున్నారు.

గురుకులాలు, స్కూళ్లు, సంక్షేమ హాస్టళ్లపై నిరంతర పర్యవేక్షణ

15 రోజులకోసారి రాత్రిపూట బస చేయాలి

- ప్రతినెలా కలెక్టర్లు సమీక్ష జరపాలి
- నెలవారీ ప్రగతి నివేదికను సమర్పించాలి
- అదనపు కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశం
- మార్గదర్శకాలు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థలు, గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లపై అదనపు కలెక్టర్ల (స్థానిక సంస్థలు) నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం మార్గదర్శకాలను విడుదల చేశారు. గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, మౌలిక వసతుల కల్పన, వాటి పనితీరుపై అదనపు కలెక్టర్ల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లాల్లో అమలు పటిష్టంగా ఉండేందుకు మార్గదర్శకాలను విడుదల చేశామని పేర్కొన్నారు. గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో పూర్తిస్థాయి పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. వాటిలో మౌలిక వసతులు, మరమ్మతులు, తరగతి గదులు, హాస్టళ్లు, డార్మిటరీ, సానిటేషన్ సౌకర్యాలు, భోజనశాల వంటి వాటిని పరిశీలించాలని సూచించారు. విద్యాపరమైన ప్రమాణాలను ఆయా శాఖలు నిర్దేశించిన వాటి ప్రకారం పెంపొందించాలని కోరారు. కామన్‌డైట్ అమలవుతుందో లేదో పరిశీలించాలని తెలిపారు. నాణ్యతను పరిశీలించాలనీ, సమయపాలన పాటిస్తున్నారా? లేదా?, తనిఖీలు చేపట్టాలనీ, రాత్రిపూట బస చేయాలని పేర్కొన్నారు. ఏమైనా సమస్యలుంటే వాటిని పరిష్కరించాలని సూచించారు. కనీసం 15 రోజులకోసారి ఆయా విద్యాసంస్థల్లో రాత్రిపూట బస చేయాలని అదనపు కలెక్టర్లను కోరారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలు, సవాళ్లను తెలుసుకోవాలని వివరించారు. నాణ్యమైన సేవలు అందించడం కోసం పరిశీలించిన అంశాలను నెలవారీ ప్రగతి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. నిరంతరం తనిఖీలు చేయాలని తెలిపారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, సానిటేషన్, విద్యాపరమైన ప్రమాణాలను పరిశీలించాలని పేర్కొన్నారు. సిఫారసులను ఆయా జిల్లాల కలెక్టర్లకు సమర్పించాలని వివరించారు. గ్రామీణ, మారుమూల, గిరిజన ప్రాంతాల్లోని గురుకులాలు, విద్యాసంస్థలు, హాస్టళ్లపై ప్రత్యేకంగా పర్యవేక్షణ ఉండాలని కోరారు. ఫిర్యాదులు, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఆయా సంస్థలకు కేటాయించిన నిధులు సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. నెలావారీగా కలెక్టర్లు సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్లకు పూర్తి సహకారం ఉంటుందని వివరించారు.

బాలికల గురుకులాల్లో మహిళా ఐఏఎస్‌లు రాత్రిపూట బస చేయాలి

బాలికల గురుకుల విద్యాసంస్థలను మహిళా ఐఏఎస్ అధికారులు సందర్శించాలనీ, రాత్రిపూట తప్పనిసరిగా బస చేయాలని శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి అధికారి సందర్శించిన ఏడు రోజుల్లో నివేదికను సమర్పించాలని కోరారు. అందులో పరిశీలనలు, చర్యలు, సిఫారసులు, వెంటనే చేపట్టే అంశాలుండాలని సూచించారు.ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శితో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.నెలలో ఒకే విద్యా సంస్థను ఒకసారి కంటే ఎక్కువసార్లు సందర్శించ కుండా ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి షెడ్యూల్‌ను రూపొందించాలని పేర్కొన్నారు. మహిళా ఐఏఎస్ అధికారుల నివేదికను ఆయా శాఖలు పరిశీలించాలని సూచించారు.ప్రగతి నివేదికను సాధారణ పరిపాలన శాఖకు త్రైమాసికానికి పంపించాలని కోరారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తాం : రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
రాష్ట్రంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెగ్యులరైజ్ అయ్యేలోపు పేస్కేల్‌ను అమలు చేయాలని బుధవారం ఒక ప్రకటనలో కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈవి నరసింహారెడ్డితో జరిగిన చర్చలు సఫలం కాలేదని తెలిపారు. దీంతో సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తామని వివరించారు.23 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురై సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం కేజీబీవీ పీఈటీ డి అనితకు దీక్షా శిబిరం వద్ద గుండెపోటు వచ్చిందని పేర్కొన్నారు. ఆమెను వెంటనే ఆస్పత్రిలో చేర్పించారని తెలిపారు.సమ్మె చేస్తున్న కాలంలో ముగ్గురు ఉద్యోగులు మరణించారని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కాలేదన్న ఆవేదనతో రాష్ట్రంలోని ఉద్యోగులందరూ తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భయాందోళనలతో, నిరాశా నిస్పృహలతో ఏం జరుగుతుందోననే ఆవేదనతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి పేస్కేల్‌ను అమలు చేయాలనీ, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

ఎన్‌ఎస్ఏపీ కింద పెన్షన్ పెంపు సబబే

- నిపుణుల కమిటీల సిఫారసులకు పార్లమెంటరీ ప్యానెల్ సమర్థన

న్యూఢిల్లీ : దారిద్ర్య రేఖ (బీపీఎల్)కు చెందిన వృద్ధులు, వితంతువులు, శారీరక వికలాంగులకు కేంద్ర పథకం జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్ఎస్ఏపీ) కింద పెన్షన్ పెంపును పార్లమెంటరీ ప్యానెల్ సమర్థించింది.ఈ మేరకు నిపుణుల కమిటీల సిఫారసులను ఆమోదించింది. కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి ఉలక నేతృత్వంలోని గ్రామీణాభివృద్ధిపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తన నివేదికలో గ్రామీణాభివృద్ధి శాఖ (డీఆర్‌డీ)కి గ్రాంట్‌ల డిమాండ్‌పై ఎన్ఎస్ఏపీ కింద చెల్లించిన మొత్తం అత్యల్పంగా ఉన్నదని పేర్కొన్నది. నిటి ఆయోగ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా ఎన్ఎస్ఏపీ రెండు మూల్యాంకన అధ్యయనాలు పెన్షన్, కవరేజీని పెంచాలని సిఫారసు చేశాయి. 2022, జనవరి 19న జరిగిన సమావేశంలో ఎన్ఎస్ఏపీని ప్రస్తుత రూపంలో 2026 వరకు కొనసాగించటానికి క్యాబినెట్ ఆమోదించిందని ప్యానెల్‌కు డీఆర్‌డీ తెలిపింది.

మణిపూర్‌లో రెచ్చిపోయిన మిలిటెంట్లు

- ఇంఫాల్ వెస్ట్ జిల్లాలో దాడులు
- శాంతి కోసం సీఎం పిలుపునిచ్చిన మరుసటి రోజే ఘటన

ఇంఫాల్ : మణిపూర్‌లో అనుమానిత మిలిటెంట్లు రెచ్చిపోయారు. ఇంఫాల్ వెస్ట్ జిల్లాలోని కడంగ్‌బండ్ ప్రాంతంలో దాడికి దిగారు. కాంగ్‌పోక్పి జిల్లాలో కొండ ప్రాంతాల్లో ఉన్న తమ స్థావరాల నుంచి లోతట్టు ప్రాంతమైన కడంగ్‌బండ్ ప్రాంతంపై ఆయుధాలతో పలు రౌండ్ల కాల్పులు జరిపారు. బాంబులు విసిరారు. బుధవారం ఉదయం 1 గంటలకు ఇది చోటు చేసుకున్నదని పోలీసులు తెలిపారు. దీంతో అక్కడ గ్రామ వాలంటీర్లు మోహరించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావటానికి అక్కడ అదనపు బలగాలు మోహరించినప్పటికీ.. ఇలా జరగటం గమనార్హం. అయితే, కాల్పుల్లో ఎవరికీ గాయాలు కాలేదని పోలీసులు చెప్పారు. కాల్పుల ఘటనతో పలువురు స్థానికులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారని తెలిపారు. గతేడాది మేలో మణిపూర్‌లో జాతి హింస చెలరేగినప్పటి నుంచి కడంగ్‌బండ్ ప్రాంతంలో అనుమానిత మిలిటెంట్లు పలుసార్లు దాడులు జరిపారు. కాగా, శాంతి కోసం రాష్ట్ర సీఎం పిలుపునిచ్చిన తర్వాతి రోజు మిలిటెంట్లు దాడులకు దిగటం గమనార్హం.

అనుమతి లేకుండా మందుల తయారీ

- అక్రాన్ ఫార్ములేషన్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్‌పై డీసీఏ దాడి
- రూ.2 కోట్ల నిల్వలు స్వాధీనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
అనుమతి లేకుండా మందులు తయారు చేస్తున్న అక్రాన్ ఫార్ములేషన్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్‌పై డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులు దాడులు చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన రూ.2 కోట్ల విలువైన మందులను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం, బొల్లారం గ్రామంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న అక్రాన్ కంపెనీపై దాడి చేసి డ్రగ్ లైసెన్స్ లేకుండా చట్ట విరుద్ధంగా ఎనిమిది రకాల మందులను తయారు చేస్తున్నట్టు గుర్తించారు. ఈ మందులను స్వాధీనం చేసుకున్న అధికారులు నమూనాలను పరీక్షలకు పంపించారు. విచారణ కొనసాగుతున్నదనీ, ఇందులో ఉన్న అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్ ప్రకారం మందుల తయారీదారులు రాష్ట్ర డీసీఏ నుంచి తప్పనిసరిగా డ్రగ్స్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. సిక్కింకు చెందిన సన్ ఫార్మా ల్యాబొరేటరీస్ లిమిటెడ్ తయారుచేస్తున్న మాంటెక్-ఎల్సీ మందుల పేరుతో నకిలీ మందులను అమ్ముతున్నట్టు హైదరాబాద్ మలక్‌పేటలో గుర్తించారు. సంతోష్‌నగర్‌లోని హైపర్ ఫార్మాలో ఈ నకిలీ మందులను గుర్తించి సన్ ఫార్మాతో క్రాస్ చెక్ చేయించి నకిలీ మందులుగా నిర్ధారించుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. మూత్రపిండాల్లో రాళ్లకు చికిత్స పేరుతో తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేసి అమ్ముతున్న కొండ పిండి చూర్ణం (ఆయుర్వేదిక్ మెడిసిన్)ను డీసీఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లోని మెహిదీపట్నంలో ఈ మందును స్వాధీనం చేసుకోగా, నిజామాబాద్‌లో కంటి ఇన్ఫెక్షన్స్‌కు చికిత్స పేరుతో అమ్ముతున్న పిమైసెటిన్ ఆయింట్‌మెంట్‌ను స్వాధీనం చేసుకున్నారు.

సాయి బాబాను దర్శించుకున్న ఉప్పల దంపతులు



నవతెలంగాణ -నాగోల్

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ నిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త తన సతీమణి ఉప్పల స్వప్నతో కలిసి దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా మందిరాన్ని బుధవారం దర్శించుకున్నారు. తర్వాత ప్రత్యేక పూజలు చేశారు.



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజక వర్గం బడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు వినాయక హిల్స్, ఫేజ్ 2 రోడ్ నంబర్ 17లో జాట్ సామ్రాట్ ఆధ్వర్యంలో తేజాజి మందిర్(గుడి నిర్మాణం) గురించి ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి 5వ డివిజన్ కార్పొరేటర్ బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణ ,దేవేందర్ రెడ్డి, శంకర్ రావు, రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీలను జాట్ సామ్రాట్‌లకు ఘనంగా స్వాగతం పలికి.. సన్మానం చేశారు.

ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు



కమిషనర్ డాక్టర్ సుధీర్ బాబు

నవతెలంగాణ-హయత్‌నగర్

నూతన సంవత్సర వేడుకలు రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రశాంతంగా ముగిశాయని రాచకొండ కమిషనర్ డాక్టర్ సుధీర్ బాబు అన్నారు. 2025 నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా రాచకొండ కమిషనర్ డాక్టర్ సుధీర్ బాబు కమిషనరేట్ పరిధిలోని సరూర్ నగర్, ఉప్పల్, పహాడి షరీఫ్, ఎల్బీనగర్, గూడూరు టోల్గేట్ వంటి ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు అవసరమై, జాగ్రత్తలు తీసుకోవడంతో సివిల్, ట్రాఫిక్, షీ టీమ్స్ వంటి అన్ని విభాగాల పోలీసు సిబ్బంది అవిశ్రాతంగా పనిచేయడంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వేడుకలు ప్రశాంతంగా జరిగాయని వెల్లడించారు. ఈ వేడుకల్లో మల్కాజ్ గిరి డీసీపీ పద్మజ, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాస సూపర్ మార్కెట్ ప్రారంభం



నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి కాలనీ ఫేస్ 2, హయత్‌నగర్ పాత జాతీయ రహదారి మీద సాయి శ్రీనివాస సూపర్ మార్కెట్‌ను నూతన సంవత్సరం సందర్భంగా కాలనీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెదగోని శ్రీనివాస్, లచ్చుమల్ల వెంకన్నలు బుధవారం సూపర్ మార్కెట్ యాజమాని ఉజ్జిని సతీష్ చంద్రతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ వాసులకు అనుగుణంగా తక్కువ ధరకు అందుబాటులో ఉండే విధంగా సూపర్ మార్కెట్‌ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాధవరం వంశీ రావు, ఐతగోని లింగస్వామి గౌడ్, కుందేరు రాజారావు, వాసుగౌడ్, యాదయ్య చారి, శేఖర్ రెడ్డి, జంగారెడ్డి సుధీర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, చంద్రారెడ్డి, పూర్ణచందర్, గుర్రం మార్కండేయ, కాలనీ వాసులు, రామలింగం, రామారావు, శ్రీకాంత్, కృష్ణరెడ్డి, పుల్లయ్య, జెనిగే విష్ణు, మోహన్ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి బుధవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్ మండలం, కోహెడ రెవెన్యూ పరిధిలోని నూతనంగా చేపట్టబోయే నూతన మార్కెట్ పనులకు త్వరగా ఆమోదం తెలిపి.. మార్కెట్ నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరినట్లు చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు.

అలాగే ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలను కూడా మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు.

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్



రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని బంజారా హిల్స్‌లోని ఆయన నివాసంలో బుధ వారం టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రిని ఉప్పల శ్రీనివాసగుప్త శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

నవతెలంగాణ- నాగోల్



అబ్దుల్లాపూర్‌మెట్ మండల మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్‌ను బుధవారం తాజా, మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ పాషాలు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర లింగం గౌడ్, నాయకులు మందుగుల రమేష్ గౌడ్, కాకి గిరి గౌడ్, బుర్ర ప్రశాంత్ గౌడ్, పాలెం శివ సాయి గౌడ్, సాయి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ అబ్దుల్లాపూర్‌మెట్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని నూతన సంవత్సర సందర్భంగా యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ భీమిడి రామకృష్ణ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ-హయత్‌నగర్

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డిని బుధవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్‌పల్లి మున్సిపల్ నుండి అనేక మంది ప్రజా ప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేసి..పుష్పగుచ్ఛాలను అందజేశారు.





ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలను అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కవాడిపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మాట్లాడుతూ అబ్దుల్లపూర్‌మెట్ మండలం, కవాడిపల్లి గ్రామంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశామన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే మూడు ఆశయాలు కోసం ఆవిర్భవించి, అందరికీ విద్య అందించడం కోసం నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. విద్యార్థి ఉద్యమ పోరాటంలో అనేక మంది విద్యార్థులు ప్రాణాలు అర్పించారని, అమరవీరుల స్ఫూర్తితో ఎస్ఎఫ్ఐ మరింత ముందుకు వెళ్తుందన్నారు. అధ్యయనం పోరాటం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ దేశంలో విద్యార్థులు సమస్యలపై పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్ధూ, హర్షిత్, శివ, వేణు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలి
- నాగోల్ ఇంచార్జి ఆర్టీవో అమర్నాథ్









నవతెలంగాణ-నాగోల్

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి.. సురక్షితంగా తమ గమ్యాలకు చేరుకోవాలని నాగోల్ ఇంచార్జి ఆర్టీవో అమర్నాథ్ సూచించారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈ నెల ఒకటో తారీకు నుండి 31 వరకు నిర్వహించే జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను బుధవారం నాగోల్లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డ్రైవింగ్ పరీక్ష విధాన ప్రాంగణలో ఆయన ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం- రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం' అనే నినాదంతో మూడు కిలో మీటర్ల మేర ర్యాలీ చేపట్టినట్టు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో హెల్మెట్ ధరించకుండా, సీటు బెల్టు పెట్టకుండా తదితర ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి పుష్పగుచ్ఛాలు అందించి.. వినూత్నంగా అవగాహన కల్పించినట్టు తెలిపారు. నిబంధనలను పాటించకుండా వాహనాల నడిపితే జరిగే అనర్థాలను వివరించినట్టు వెల్లడించారు. గమ్యానికి చేరుకోవడానికి బయలుదేరే ముందు ఆత్రుతతో కాకుండా సకాలంలో బయలుదేరి రోడ్డు నియమ నిబంధనలను పాటించి.. సురక్షితంగా తమ తమ గమ్యాలకు చేరుకోవాలని సూచించారు. ఎంతో భవిష్యత్తు కలిగి ఉండి నిబంధనలను పాటించకుండా కొద్దిపాటి తొందరపాటు వల్ల క్షణకాలంలో విలువైన ప్రాణాలను కోల్పోయి, తమ మీద ఆధారపడి ఉన్న భార్యా పిల్లలకు, కన్న తల్లిదండ్రులకు తీవ్ర శోకాన్ని మిగిల్చడమో, అంగవైకల్యాలకు గురికావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలా కాకుండా ఏమాత్రం తొందరపాటు చేయకుండా వేగాన్ని తగ్గించుకొని నిబంధనలను సక్రమంగా పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యాలకు చేరుకోవాలని అన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం అది మరింత ప్రమాదకరమని, నేరమని కూడా చెప్పారు. ఈ ర్యాలీలో నాగోల్ పోలీసులు, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ అనితారెడ్డి, శ్రీధర్, విష్ణుదీపక్ రెడ్డి, నాగోల్ ఎస్ఐ శివనాగప్రసాద్, మినిస్ట్రియల్ స్టాఫ్, నాగోల్ ఆర్టీఏ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో '619'



నవతెలంగాణ-హయత్‌నగర్

నూతన సంవత్సర సందర్భంగా ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, తోటి వాహనదారులకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు గాను వాహనాల తనిఖీల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. 11ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 619 మంది పట్టుబడ్డారని రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ సుధీర్ బాబు వెల్లడించారు. మల్కాజిగిరి ట్రాఫిక్ డివిజన్ పరిధిలో ఉన్న 4 పోలీస్ స్టేషన్లలో 230మంది, భువనగిరి డివిజన్‌లోని 3 పోలీస్ స్టేషన్ల పరిదిలో 84 కేసులు, ఎల్బీనగర్ డివిజన్‌లోని 2 పోలీస్ స్టేషన్లలో 232 కేసులు, మహేశ్వరం డివిజన్ పరిధిలోని 2 పోలీస్ స్టేషన్లలో 247 కేసులు నమోదైనట్టు పేర్కొన్నారు. 339 పాయింట్లు అత్యధికంగా నమోదు అయినట్టు చెప్పారు. గురువారం వారిని కోర్టులో హాజరు పర్చగా ఎంత మందికి జైల్ శిక్ష పడుతుందో తెలుస్తుంది.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హయత్‌నగర్

భూలక్ష్మీ నగర్ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులందరూ కలిసికట్టుగా ఉంటూ ప్రతి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. తర్వాత



నూతనంగా ఎన్నికైన కాలనీ కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించారు. కాలనీలోని సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం భూలక్ష్మీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు, కాలనీవాసులకు హయత్ నగర్ డివిజన్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. క్యాలెండర్ ఆవిష్కరణలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, కాలనీ ప్రధాన కార్యదర్శి రవి కిరణ్, ఉపాధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి సామ దామోదర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు విజయ రంగి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు విద్యాలత, నాలినికిరణ్, విజయలక్ష్మి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని అభయాంజనేయ ఆలయ ప్రాంగణంలో అశోక్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ, ఇరుముడి పూజ మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. తర్వాత స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, రైతు సహకార సంఘం బ్యాంక్ మాజీ చైర్మెన్ పెత్తుల పుల్లారెడ్డి, డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మల్లన్న కల్యాణానికి రావాలని
కేటీఆర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-చంపాపేట్

తెలంగాణ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ యాదవ్ బుధవారం మాజీ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 12న నిర్వహించనున్న మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి రావాలని కోరుతూ కేటీఆర్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. తర్వాత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో పవన్, అశ్రఫ్, సాయి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

నేడు డాక్టర్స్ కాలనీకి
రానున్న కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ -ఎల్బీనగర్

డాక్టర్స్ కాలనీని కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి గురువారం సందర్శించనున్నట్లు కాలనీ ప్రధాన కార్యదర్శి వంక్క లంక శ్రీనివాస్ రావు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం మరియు టీపీసీసీఐ సభ్యులుగా ఉన్న లక్ష్మారెడ్డి డాక్టర్స్ కాలనీ, జింకలాభావి కాలనీ, వికాస్ నగర్, క్రాంతి నగర్, సాయి కృష్ణ నగర్, నరసింహపురి కాలనీలో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అనిత దయాకర్ రెడ్డి, మాజీ మార్కెటింగ్ వైస్ చైర్‌మెన్ బోయిన మహేందర్ యాదవ్, సరూర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయిన శంకర్ యాదవ్‌లు హాజరు కానున్నట్లు తెలిపారు. కాలనీ వాసులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వక్క లంక శ్రీనివాస్ రావు కోరారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- హైదరాబాద్ జోన్ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జోనల్ స్పోర్ట్స్ మీట్ వేడుకలు
- ఎంఈఓ కాస్యానాయక్



నవతెలంగాణ- బడంగ్‌పేట్

నేటి సమాజంలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మహేశ్వరం మండల విద్యాధికారి కాస్యా నాయక్ అన్నారు. హైదరాబాద్ జోన్ శ్రీ చైతన్య స్కూల్స్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ఖేల్ మహోత్సవ్ 2024-25 అనే పేరుతో ఘనంగా బడంగ్ పేట్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేశ్వరం మండల విద్యాశాఖ అధికారి కాస్యా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఎంతైనా ఉందన్నారు. సమయపాలన, భవిష్యత్తు ఆలోచన, క్రమశిక్షణ ఉన్నప్పుడే విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తారని సూచించారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు మనోధైర్యం కలుగుతుందన్నారు. తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మెన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ.. శ్రీ చైతన్య విద్యార్థులకు అత్యున్నతమైన అకాడమిక్ కరిక్యులంతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఆటలు, పాటలు, వ్యాయామాలు, కో-కరిక్యులర్ యాక్టివిటీస్‌కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లోకల్ జోన్ స్కూల్స్ ఏ.జీ.ఎం.సయ్యద్ ఖాసీం అలీ మాట్లాడుతూ.. శ్రీ చైతన్య యాజమాన్యం తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు, విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం వినూత్నంగా ఆలోచిస్తూనే ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే విద్యార్థులను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులను చేయటం కోసం ఈ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్‌కు విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పీఈటీలకు, వైస్- ప్రిన్సిపల్స్ కు, ప్రిన్సిపల్స్ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. వివిధ బ్రాంచీల విద్యార్థులు ప్రదర్శించిన పలు సందేశాత్మక సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఎంతో వేడుకగా జరిగిన ఈ స్పోర్ట్స్ మీట్ లో అకాడమిక్ కో-ఆర్డినేటర్స్ రమేష్, తులసి, మహాలక్ష్మి రమ్య, ప్రిన్సిపల్స్ నాగరాజు, సుదర్శన్ రెడ్డి, విజయలక్ష్మి, రాజేందర్, లక్ష్మీనారాయణ ప్రసాద్, సుమలత, ప్రకాష్ నాథ్, అకాడమిక్ డీన్స్, ప్రైమరీ, ప్రీ- ప్రైమరీ ఇంచార్జిలు, పీఈటీలు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అత్యధిక వ్యవసాయ రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే

- టీపీసీసీ కార్యదర్శి కే.సంజయ్ కుమార్‌యాదవ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

భారతదేశ చరిత్రలో అత్యధిక వ్యవసాయ రుణాలను మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని కాంగ్రెస్ టీపీసీసీ కార్యదర్శి కె.సంజయ్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం గౌలిగూడలోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. దశాబ్దాల నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రపరిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు, చౌక గ్యాస్ సిలిండర్లు ,ఉచితవిద్యుత్తు ప్రభుత్వం అందిస్తుందన్నారు. పేద ప్రజలకురాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల యూనివర్సల్ హెల్త్‌కేర్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-చర్లపల్లి

హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌లను బుధవారం చర్లపల్లి డివిజన్ మహిళ కాంగ్రెస్ నాయకురాలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ డివిజన్ ప్రెసిడెంట్ సత్తమ్మ, రమా, నవనీత, అరుణ, మున్ని, సంధ్య, నిర్మల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి



- 5న ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థులతో భారీ బహిరంగ సభ
- 16 లక్షల 75 వేల మంది విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలి
- రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బీసీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు బకాయిలు, మెస్ చార్జీలు వెంటనే చెల్లించాలని, లేకపోతే ఈనెల 5న ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్టు రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ అధ్యక్షతన గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బహిరంగ సభకు సంబం ధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టల్స్, 271 బీసీ గురుకుల పాఠశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్నాయని, ఈ హాస్టల్స్ మొత్తం అద్దె భవనాల్లో నడుస్తున్నాయన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టల్స్‌లో సరైన వసతి సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ ఆఫీసులకు సొంత భవనాలు నిర్మించారని, కానీ 15 ఏండ్లు గడుస్తున్న ఇంత వరకు బీసీ హాస్టళ్లకు సొంత భవనాలు కరువయ్యాయని విమర్శించారు. 8 నుంచి 14 శాతం కాంట్రాక్టర్ల వద్ద ప్రభుత్వం కమిషన్లు తీసుకుంటుందని, కానీ విద్యార్థులు చదువుకునే హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించడానికి నిధులు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని, బీసీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న 16 లక్షల 75 వేల మంది విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల తమ సంఘం తరపున ప్రధాని నరేంద్రమోడీని కలిసి కాలేజీ హాస్టళ్లకు, గురుకుల పాఠశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయించాలని కోరడం జరిగిందని గుర్తు చేశారు. దీంతో ప్రధాని స్పందించి బడ్జెట్ విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని చెప్పారు. హాస్టల్స్ సొంత భవన నిర్మాణాలకు స్థలాలు కేటాయిస్తూ ప్రతిపాదనలు బడ్జెట్ అంచనాలతో కేంద్రానికి పంపిస్తే 60 నుంచి 80 శాతం బడ్జెట్ గ్రాంట్‌గా ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్, డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు నిమ్మల వీరన్న, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నందగోపాల్, ఉదయ్ కుమార్, రాజు నేత, మోడీ రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనే లక్ష్యం..

- విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం
- సంక్షేమ, వసతి గృహాల, గురుకులాల భవనాల అద్దెలను 50శాతం చెల్లించాం
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్
- లాలాపేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల మంత్రి ఆకస్మిక తనిఖీ





నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన లక్ష్యంగా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్ లాలాపేటలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనం గురించి అడిగి తెలుసుకు న్నారు. ప్రభుత్వం 40శాతం మేర డైట్ చార్జీలు పెంచిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో అందరూ బాగా చదువుకోని మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. పిల్లలకు జనవరి 26 లోపు ఐరన్ ర్యాక్స్, బెడ్స్ అందిస్తామని తెలిపారు. తాగునీరు సరిపోవడంలేదని విద్యార్థులు వివరించగా వెంటనే బోర్ ఏర్పాటు చేపట్టాలని అధికా రులను మంత్రి ఆదేశించారు. పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలను విద్యార్థులకు అందించాలన్నారు. ప్రభుత్వం విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిందని, గుణాత్మకమైన విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాలలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల అద్దెలను 50శాతం మేర చెల్లించామన్నారు. పిల్లల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వంట గది, డైనింగ్ హాల్, లాగిన్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలతో కూర్చొని వారి సమస్యలను విని అక్కడికక్కడే అధికారులకు సత్వర చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ తిరుపతి, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారులు నర్సింహులు, కృష్ణమాచారి, వార్డెన్ స్వర్ణలత సిబ్బంది తదితరులున్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి

- బస్ స్టేషన్ షాపుల్లో నాణ్యమైన ఆహార వస్తువులు విక్రయించాలి
- బస్ స్టాండ్ పరిసరాలు ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండాలి
- బస్ స్టేషన్లలో నిరంతరం పోలీసులు గస్తీ, షీ-టీమ్స్ నిఘా పెట్టాలి
- జూబ్లీ బస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, ప్రయాణ ప్రాంగణంలోని దుకాణాలలో నాణ్యమైన ఆహార వస్తువులు విక్రయించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సికింద్రాబాద్ జూబ్లీబస్‌స్టేషన్‌ను మంత్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్‌స్టేషన్‌లోని టాయిలెట్స్ పరిశీలించారు. ప్రయాణికులతో ముచ్చటించి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి బస్‌స్టేషన్‌లో నిరంతరం పోలీసులు గస్తీ చేపట్టాలని ముఖ్యంగా షీ-టీమ్స్ ఎక్కువగా నిఘా పెట్టాలని అధికారులను సూచించారు. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్లతో మాట్లాడి రోడ్డు భద్రతపై ఎక్కువగా అవగాహన కల్పించాలని సూచించారు. క్యాంటీన్‌లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు. క్యాంటీన్‌లో ప్రయాణికులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. జేబీఎస్ బస్టాండ్‌లోని కార్గో సెంటర్‌ను పరిశీలించి ప్రయాణికుల వస్తువులను ఎప్పటికప్పుడే పంపించాలని, డోర్ డెలివరీ పారదర్శకంగా ఉండాలని ఆదేశించారు. రోజూ జేబీఎస్ నుంచి వెళ్లే ప్రయాణికుల సంఖ్య, కార్గో, పార్శిల్ తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ సిబ్బందితో మాట్లాడి బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. బస్ స్టేషన్‌లోని షాపులను పరిశీలించి.. వాటిల్లో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలన్నారు. కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు. స్టాల్స్‌లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి ఫిర్యాదులొస్తే చర్యలు తప్పవన్నారు. డ్రింకింగ్ వాటర్‌ను, ఫ్లాట్ ఫాంలను పరిశీలించి.. వాటిపై డిస్‌ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు మంత్రి నూతన సంవత్సరం సందర్భంగా సికింద్రాబాద్‌లోని శ్రీ సిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఆర్టీసీ చీఫ్ కమర్షియల్ అధికారి శ్రీధర్, ఆర్ఎం. శ్రీలత, డీఎం రవీందర్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

'ప్రార్థించే పేదవుల కన్నా సాయపడే చేతులు మిన్న'

- 8వ ఏఎంఎస్ స్పెషల్ జడ్జి ఫర్ ఎకనామిక్ కేసెస్ జె.మైత్రేయి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రార్థించే పేదవుల కన్నా సాయపడే చేతులు మిన్న.. సేవనుమించిన దైవం లేదు.. సేవలోనే దేవుడు దాగి ఉన్నాడన్నది అక్షర సత్యం.. ఇదే స్ఫూర్తిని కలిగిస్తూ సేవలకు ప్రతి రూపంగా నిలుస్తున్న కాసుల అనసూయ వెంకటేశం చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని 8వ ఏఎంఎస్ జె స్పెషల్ జడ్జి ఫర్ ఎకనామిక్ కేసెస్ జె.మైత్రేయి అన్నారు. కాసుల అనసూయ వెంకటేశం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాసుల అనసూయ వెంకటేశం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తికి మందుల కోసం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రముఖ సంఘ సేవకురాలు కాసుల అనసూయమ్మ శ్రీ వీరభద్రస్వామి సేవా సమితిని స్థాపించి పలు అధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించి అందరికి ఆదర్శ ప్రాయంగా నిలిచిందన్నారు. కాసుల అనసూయమ్మ అడుగుజాడల్లో వారి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి జన్మనిచ్చిన తల్లిదండ్రులు పేరుతో చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభిందనీయమన్నారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సభ్యులు భూరం శంకర్, మేనేజింగ్ ట్రస్టీ కాసుల మల్లికార్జున్, అడ్వొకేట్ కాసుల వినోద్, డాక్టర్ ఎస్. సూర్య ప్రకాష్, డాక్టర్ అఖిల్ కుమార్, కొండూరు వినోద్ కుమార్, ప్రమోద్, మహిపాల్, నరేందర్, చింతరంజన్, అంతరామ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

టీడీపీ చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తోందని టీడీపీ రాష్ట్ర వాణిజ్య శాఖ సెక్రెటరీ కేడీ దినేష్ అన్నారు. బుధవారం జాంబాగ్ పూల మార్కెట్‌లోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గోషామహల్ నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వ నమోదు చేపట్టి ఆన్‌లైన్‌లో సభ్యులకు గుర్తింపు కార్డులను అందిస్తు న్నామన్నారు. నమోదును విజయవంతం చేసి పార్టీకి పూర్వవైభవం తీసుకవస్తున్నామని చెప్పారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలో టీడీపీ విజయం సాధిస్తుందన్నారు. తాము అనుకున్న లక్ష్యానికి చేరుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. టీడీపీ ప్రజల గుండెల్లో ఉందని, అందుకే స్వచ్ఛందంగా సభ్యత్వం స్వీకరిస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలలో చైతన్యం తీసుకవచ్చి రాజకీయంగా ప్రోత్సహించిన ఎన్టీఆర్ ప్రజల హృద యాలలో చిరస్థాయిగా నిలిచిపోయాం న్నారు. సభ్యత్వ నమోదును ప్రజలు ఆదరి స్తున్నారని, వారికి పేరుపేరున దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలం గాణపై దృష్టి సారిస్తే తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం వస్తుందన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తమ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.

రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేద్దాం..

- రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యపరిచేందుకు హెల్మెట్ ర్యాలీ
- ఈనెల 31వరకు ఆర్టీఏ కార్యాలయాల్లో అవగాహన సదస్సులు





నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను ఈ ఏడాది రవాణాశాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈ మాసోత్సవాలను విజయవంతం చేసేందుకు ఇప్పటికే ఆ శాఖ ఉన్నతాధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ఈనెల 31వరకు వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో 'ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం..' అనే నినాదంతో నెల రోజుల పాటు జరిగే రహదారి భద్రతా మాసోత్సవాలను హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ సి.రమేష్, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ జేటీసీ చంద్రశేఖర్ గౌడ్, డీటీసీ, టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రవీంద్ర కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తూ.. బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. జేటీసీలు రమేష్, చంద్రశేఖర్ గౌడ్, రవీంద్ర కుమార్ బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఖైరతాబాద్‌లోని రవాణాశాఖ కేంద్ర కార్యాలయం నుంచి ట్యాంక్ బండ్ మీదుగా సాగింది. నాగోల్ ఆర్టీవో పరిధిలో ఎంవీఐలు, ఉద్యోగులు కలిసి రోడ్డు సేఫ్టీ నినాదాలతో కూడిన బ్యానర్లతో చేతపట్టుకొని వాహనదారులకు అవగాహన కల్పిస్తూ.. పాదయాత్ర నిర్వహించారు. వారు మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రాణాలు రక్షించుకోవాలని వాహనదారులకు సూచించారు. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్టును తప్పక పెట్టుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. ఆర్టీఏ నియమాలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనాలపై పరిమితికి మించి ప్రయాణం చేయవద్దని, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్‌లో మాట్లాడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవోలు పురుషోత్తం రెడ్డి, కిష్టయ్య, తిరుమలగిరి ఇన్‌చార్జి ఆర్టీవో యత్రి స్వామి, ఎంవీఐలు సురేష్ రెడ్డి, పర్వీందర్ రాజు, రామేశ్వర్ రెడ్డి, శీతల్ చౌహాన్, కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు సేఫ్టీపై నెల రోజుల పాటు ఇలా..

గ్రేటర్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని ఆర్టీఏ కార్యాలయాల్లో నెల రోజుల పాటు ఒక్కరోజు ఒక్కోక్క అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. దీంతోపాటు స్కూళ్లు, కాలేజీల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులను చైతన్యపరచనున్నారు. ప్రయివేటు, ప్రభుత్వ వాహన డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై సాంకేతిక పరిజ్ఞానంతో అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన నగరాలు, పట్టణాలలో ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లు, కరపత్రాల పంపిణీ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత నిబంధనలను సంబంధించిన విస్తృత ప్రచారం కల్పించి ప్రజలను మరింత చైతన్యపరిచేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రమాదాలు తగ్గించే దిశగా ప్రతిఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని రవాణాశాఖ అధికారులు కోరుతున్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సీనియర్ నాయకులు తేజ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు తేజ గౌడ్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతన సంవత్సరం ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా బాధ్యతతో నడుస్తూ ముందుకెళ్లాలని సూచించారు. పట్టు వీడని ఆత్మస్థైర్యంతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు.

ఎంపీ అనిల్ కుమార్‌ను కలిసిన యూత్ కాంగ్రెస్ నేత అనీష్ కుమార్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌ను యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు అనీష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపా రు. బుధవారం న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎంపీని శాలువాతో సత్కరించి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఈ సందర్భంగా అనీష్ కుమార్ కోరారు.

విద్యుత్ ఉద్యోగి కిరణ్ ధైర్యసాహసాలు అభినందనీయం



- బీజేపీ సీనియర్ నాయకులు నవీన్ గౌడ్

నవ తెలంగాణ-ముషీరాబాద్

విద్యుత్ ఉద్యోగి కిరణ్ కుమార్ ధైర్యసాహసాలు అభినందనీయమని బీజేపీ సీనియర్ నాయకులు నవీన్ గౌడ్ తెలిపారు. రాంనగర్ బ్రహ్మం గుడి వీధిలో పాడుబడ్డ ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించగా గల్లీ చిన్నదిగా ఉండడంతో ఫైర్ ఇంజన్ లోపలికి రాకపోగా తీవ్ర మంటలు వ్యాపించడంతో విద్యుత్ ఉద్యోగినైనటువంటి అసిస్టెంట్ లైన్మెన్ కిరణ్ కుమార్ తన ప్రాణాలకు తెగించి స్థానికులు పోలీసు వారి సహాయంతో 40 నిమిషా ల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. అక్కడ ఇంటి యజమాని ఇమాన్యుయల్ కాలిన గాయాలతో మంటలు చిక్కుకొని ఉండడానికి గమనించి వెంటనే తనను తీసుకొని బయటకు వచ్చి పోలీసుల సహాయంతో ఆస్పత్రికి తరలించి నిండు ప్రాణాన్ని కాపాడిన విద్యుత్ ఉద్యోగి కిరణ్ కుమార్ ధైర్యసహసాల అభినందనీయమ న్నారు. ఆయనను బీజేపీ నాయకులు నవీన్ గౌడ్ ఘనంగా సన్మానించారు.

'ఐక్య కార్మిక ఉద్యమాలతో కార్మిక హక్కుల్ని సాధిద్దాం'

ఏఐటీయూసీ డైరీ ఆవిష్కరణలో నాయకుల పిలుపు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కార్మిక సంఘాలన్నీ ఐకమత్యంతో భవిష్యత్తు పోరాటాలు నిర్వహించి ప్రభుత్వాల మెడలు వంచి, కార్మిక హక్కులను సాధించుకుందాం అని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, కార్యదర్శి జి.వెంకటేష్, టీయుసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యంలు పిలుపునిచ్చారు. బుధవారం హిమాయత్ నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఏఐటీయూసీ 2025 నూతన సంవత్సర డైరీని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవైపు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి యజమానులకు అనుకూలంగా ఉండే విధంగా నాలుగు కోడ్లను తీసుకువచ్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుంటే, మరొకవైపు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల అమలులో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ కార్మిక వర్గానికి అన్యాయం చేసే ప్రయత్నాన్ని కార్మిక సంఘాలన్నీ ఐక్య కార్యాచరణతో తిప్పికొట్టాలని కోరారు. రైతు పోరాటాల స్ఫూర్తితో కార్మిక సంఘాలన్నీ కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహించి, 'మేడే' స్ఫూర్తితో సాధించుకున్న పని గంటల అమలు, కార్మిక హక్కుల రక్షణ, ఉద్యోగ భద్రత, చట్టాల అమలు కోసం పోరాటాలు నిర్వహించేందుకు కార్మికులంతా సిద్ధమై 2025 సంవత్సరంలో కార్మిక పోరాటాల సంవత్సరంగా నిలవాలని వారు అభిలాషించారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, పి.ప్రేమ్ పావని, వి.రత్నాకర్ రావు, కార్యదర్శి బి.వెంకటేశం, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ హసీనా బేగం, ఆటో యూనియన్ నాయకులు ఉమర్ ఖాన్, బిక్షపతి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చేనేత బట్ట సంచులను ఉపయోగించాలి

- ఎంపీ ఈటల రాజేందర్



నవతెలంగాణ-ముషీరాబాద్

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి ప్రతి ఒక్కరూ చేనేత బట్ట సంచులను ఉపయోగించాలని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ ప్రకృతి ప్రేమికుడు డాక్టర్ చిక్కా దేవదాసు రూపొందించిన హ్యాండ్లూమ్ (చేనేత బట్ట సంచిని) ఈటెల రాజేంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు చేనేత సమస్యల కొరకు చిక్కా దేవదాసు చేస్తున్న కృషిని అభినందించారు. నూతన సంవత్సరంలో అందరికీ కొత్త ఆశలు ఆకాంక్షలు జీవితంలో లక్ష్యాలను సాకారం చేసుకునేందుకు పర్యావరణ నేస్తం, చేనేత వస్త్రం, ప్లాస్టిక్ ను నిషేధిద్దాం హ్యాండ్లూమ్ సంచుల్ని వాడుదాం, చేనేతకు చేయూత, నేతన్నకు భరోసా అన్న నినాదంతో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమి వేసి ప్రకృతిని కాపాడాలని చిక్కా దేవదాసు కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ ను ఘనంగా సన్మానించరు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ దాసి సాంబయ్య, వంగాల బాలరాజు గౌడ్, నిర్మల, అంజన్ గౌడ్ మంజుల తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-అంబర్‌పేట

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అంబర్‌పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్, మల్లేష్ యాదవ్, రంగు సతీష్ గౌడ్, అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, సంతోష్ చారి, లవంగు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

మాజీ పీసీసీ అధ్యక్షులు వీహెచ్ హనుమంతరావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు గడ్డం శ్రీధర్ గౌడ్, గడ్డం లక్ష్మణ్ గౌడ్, తోలుపునూరి నరేష్ గౌడ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ ఆంగ్ల నూతన సంవత్సరం 2025 శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి

నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు శుభాకాంక్షల వెల్లువ. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా.. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభివానులు, నూతన సంవత్సరం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం పురస్కరించుకుని.. ఎవ్వరూ కూడా బొకేలు, శాలువాలు తీసుకురావొద్దని వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా పెన్నులు, నోట్ బుక్‌లు తీసుకురావాలని సూచించడంతో, పెన్నులు, పుస్తకాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



బండి రమేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

టీపీసీసీ లేబర్ సెల్ తరపున, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌ను, సప్పిడి భాస్కర్, గోకర్ల లక్ష్మి నారాయణలు కలిసి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా నాయకులు, ఎండీ.నయీమ్, నభి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో ఎర్రబెల్లి

ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని, శిల్పా బృందావన్‌లో, కాలని వాసులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలని వాసులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరంలోను అన్ని రంగాల్లో విజయాలను అందుకుంటూ, సుఖ, సంతోషాలతో ఉండాలని కాంక్షిస్తున్నానని తెలిపారు.





శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు

అనంతరం తన కార్యాలయంలో సత్య సాయి సేవా సంస్థలు, భాగ్యనగర్ సమితి సభ్యులు, పలువురు కార్యకర్తలు ,అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ సంతోషంగా ఉండాలని కోరుతూ.. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, రామకృష్ణ, అనిల్, సంతోష్, సమితి కన్వీనర్ వాసుదేవ రెడ్డి, సంస్థ సభ్యులు రామకృష్ణ, శ్రీకాంత్, నారాయణ, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని బుధవారం కలిసి ఆంగ్ల నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఈ నూతన ఆంగ్లనామ సంవత్సరంలో ప్రజలంతా నూతన ఉత్తేజంతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు.
నవతెలంగాణ-దుండిగల్



కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నూతన సంవత్సర సందర్భంగా.. కార్యకర్తలతో కలిసి కలిశారు. పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు బండి రమేష్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయాలపై నేతలు ఇరువురు చర్చించారు. పార్టీకి ప్రభుత్వానికి ఈ సంవత్సరం ఆశాజనక పరిస్థితులు ఉన్నట్లుగా పేర్కొన్నారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి



కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ని కలిసి ఆంగ్ల నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ నూతన ఆంగ్లనామ సంవత్సరంలో ప్రజలంతా నూతన ఉత్తేజంతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



నూతన సంవత్సరం సరికొత్త ఆనందాలను, అంతులేని ఐశ్వర్యాలను, సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని 130 సుభాష్ నగర్ డివిజన్ మున్నంగి కిరణ్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కుత్బుల్లాపూర్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. సుభాష్ నగర్ డివిజన్ అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా మున్నంగి కిరణ్ రెడ్డి ఆకాంక్షించారు. నూతన ఏడాదిలో ప్రతి ఒక్కరి స్వప్నం సాకారం కావాలని, యువత, మహిళలు, రైతులు, నిరుద్యోగుల జీవితాలలో కొత్త వెలుగు రావాలని భగవంతుని మరొక్కసారి ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయనతోపాటు ఎం.కె.ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్



నూతన సంవత్సరం సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని బుధవారం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయనకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరములో మన కాలనీ వాసులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్ రామచంద్రరావు, జి ప్రసాద్, ఎస్.శ్రీధర్ రావు, సూర్యనారాయణ, ఏక్ నాథ్, జి రాఘవేందర్, ప్రసాద్, శ్రీనివాసరావు, కాలనీ వాసులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భం గా..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని, తెలంగాణ భవన్‌లో డివిజన్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి, మూసా పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, తుకారాం, విష్ణు, వెంకట్ స్వామి, జైరాజ్, అరుణ్, కృష్ణ ముదిరాజ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం బంజారా హిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో నూతన సంవత్సరం సందర్భంగా కేటీఆర్‌కి పూల బోకె ఇచ్చి శాలువాతో సత్కరించి శంభీపూర్ క్రిష్ణ శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-దుండిగల్



నూతన సంవత్సర సందర్భంగా.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డికి, డివిజన్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళ నాయకురాళ్లు, ఐఎన్టియుసి నాయకులు, మైనారిటీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతు నియోజకవర్గ ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. నియోజకవర్గ ప్రజలు, అందరికి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ కాలనీలా, బస్తీలా సంక్షేమ సంఘం అధ్యక్షులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్మిక నాయకులు, అభిమానులు నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, కె.యం.ప్రతాప్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. నూతన సంవత్సరం 2025 ప్రజలందరికీ మంచి జరగాలని భగవంతుని కోరుకున్నట్లు పేర్కొన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు, అందుబాటులో ఉంటూ, తన వంతు సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తానన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



● ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రూపొందించిన నవతెలంగాణ - 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద బుధవారం పేట్ బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో నవతెలంగాణ పత్రికకు మంచి ఆదరణ లభించాలని.. నేటి పోటీ ప్రపంచంలో మిగతా పత్రికల కంటే దీటుగా ఎదగాలని ఆకాంక్షించారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో నవతెలంగాణ పాత్ర ప్రత్యేకమైనదన్నారు. ఏ పార్టీకి కొమ్ము కాయకుండా, ప్రజల కష్టాలను, కార్మికుల సమస్యలను తెలుసుకుంటూ.. అధికారులకు, పాలకులకు వారధిగా పని చేసి ప్రజా సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలన్నారు. ఎలాంటి అవరోధాలు, ఇబ్బందులు రాకుండా ప్రజలందరూ నూతన సంవత్సరములో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అలాగే నాయకులకు, అధికారులకు, ప్రజలకు, పత్రిక యజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ మేనేజర్ జే.ఉపేందర్, కుత్బుల్లాపూర్ రిపోర్టర్ మన్నె వినోద్, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్..

దుండిగల్ : కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మూడే రవి నాయక్, హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ తూటే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం (2025) వేడుకలు





నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నూతన ఆంగ్ల సంవత్సరం (2025) కి స్వాగతం తెలుపుతూ బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో నెటిజన్లు కేకులు కట్ చేసుకుంటూ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ గిరినగర్‌లోని సీనియర్ జర్నలిస్ట్ ఎస్. నరేందర్ రాజు నివాసంలో ఆయన కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి భారతమ్మ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఎస్.నీరజ, ఎస్.గిరిధర్ రాజు, ఎస్.నిఖిల్ రాజు, బి.మల్లిక, బి.శృతిక, ఎస్ శ్రీకర్ రాజు పాల్గొన్నారు. గాజులరామారం డివిజన్‌లోని చిత్తమ్మదేవి నగర్‌లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి కాలని వాసులు, కుటుంబ సభ్యులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్‌లకు ఆయా డివిజన్ ప్రజలు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్‌లోను ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ (తిరుమల ఎంటర్ప్రైజెస్ మేనేజింగ్ పార్టనర్స్) ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.భాస్కర్ రెడ్డి, డాక్టర్ బండారు శ్రీనివాస్, కే.కరుణాకర్ రాజు తేరాల శ్రీనివాస్ గుప్తా, ఆర్.ప్రవీణ్ గుప్తా, ఉప్పల రమేష్ గుప్తా, బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షులు బొగ్గుల సురేష్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలేపల్లి శేషారెడ్డి,బింగి శ్రీనివాస్, పాండాల శ్రీనివాస్ గౌడ్,పి. వీరాచారి, ఎస్. నరేందర్ రాజు, జె. జగన్మోహన్, ఆర్.నరేష్ రెడ్డి, నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు.



నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న ఫ్రెండ్స్ యూత్,తిరుమల మేనేజింగ్ పార్ట్నర్స్.

'కొలుకులు' జైహింద్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ సోదరులు,బిఆర్ఎస్ యువ నాయకులు, సంఘ సేవకులు కొలుకులు జైహింద్ జన్మదిన వేడుకలు బుధవారం సాయంత్రం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూం నగర్, రింగుబస్తీలోని ఆయన నివాసం వద్ద కుటుంబ సభ్యులు, సన్నిహితులు మిత్రులు, శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘనంగా జరిగాయి. పలువురు ఆయన చే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు ఇంతటి పండుగ వాతావరణంలో జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, స్థానిక ఎమ్మెల్యే కె.పి.వివేకానందతో పాటు పలువురు కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ,రావుల శేషగిరిరావు, జి.సురేష్ రెడ్డి, పలువురు జర్నలిస్టులు సరస్వతి నరేందర్ రాజు, పోలేపల్లి శేషారెడ్డి,వాసాల బాలరాజు, శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కొలుకుల సత్యనారాయణ,లక్ష్మి, కొలుకుల శశికళ జగన్, సాయి కార్తీక్, కీర్తి,డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రాయి విగ్నేష్ మహమూద్, ఎ.వినోద్, అంజి, రాయి రాజేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్ధారించుకోవాలి



● జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మెన్ డాక్టర్ బొట్ల బిక్షపతి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్ధారించుకుని నిరంతరం శ్రమిస్తూ క్రమశిక్షణతో ప్రణాళిక బద్ధంగా ఉన్నత లక్ష్యాలను సాధించాలని జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మెన్ డాక్టర్ బొట్ల బిక్షపతి అన్నారు. జేఎన్‌టీయూహెచ్ జేఏసీ ఆధ్వర్యంలో.. రూపొందించిన జేఏసీ నూతన సంవత్సర క్యాలెండర్ 2025ను బుధవారం జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ ప్రాంగణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జేఏసీ రాష్ట్ర, యూనివర్సిటీ నాయకుల ఆధ్వర్యంలో.. కేక్ కట్ చేసి జేఎన్‌టీయూహెచ్ జేఏసీ క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం వద్ద మొక్కలు నాటి కమిటీ సభ్యులు నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ అంబటి తేజ, ప్రసిడెంట్ బల్గర్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్యం విక్రాంత్, జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కమిటీ అధ్యక్షులు ఆదిమల్ల పవన్ కుమార్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కె.దిలీప్, ఉపాధ్యక్షులు పి. సుకుమార్ రెడ్డి, టి.తేజ, సోషల్ మీడియా ఇన్‌చార్జీ సెక్రటరీలు యు. శ్రావణ్, ఆర్. శివాజీ ఆల్మాని ట్రస్టీ డి. స్వరూప్ రాజా, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

పని చేసే వారికి గుర్తింపు ఉంటుంది

● కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, పార్టీ కోసం పని చేసే వారికే నామినేటెడ్ పోస్టులు ఇస్తామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకున్నారు. సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలో ఉన్న ప్రసిద్ధిగాంచిన శ్రీ గణపతి దేవాలయం ధర్మకర్తగా అవకాశం కల్పించాలని రెజిమెంటల్ బజార్‌కు చెందిన పి.ప్రభాకర్ ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. గణపతి దేవాలయంలో పదవి ఇప్పించుటకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన టౌన్ ప్లాన్ ఏసీపీ



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ సర్కిల్ 29 టౌన్ ప్లాన్ ఏసీపీ వి.బి.శ్రీనివాసరావు తన కార్యాలయంలో నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్స్‌ను నవతెలంగాణ సీనియర్ రిపోర్టర్, ఓయూ పరిశోధన విద్యార్థి తలారి. శ్రీనివాస రావుతో కలిసి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. సర్కిల్‌ను జోనల్ కమీషనర్, డీసీల ఆదేశాలు అమలు చేస్తు తమ పరిధిలో నిర్మాణాలు సక్రమంగా నిబంధనల ప్రకారం చేసేందుకు సన్నాహాలు చేస్తాన్న న్నారు. నిబంధనలు ఎవరు ఉల్లఘించిన శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫుట్‌పాత్ అక్రమిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ సైయ్యాద్ అష్రాఫ్ అహ్మద్, వార్డ్ టౌన్ ప్లానర్ భూక్య ప్రకాష్ పాల్గొన్నారు. సర్కిల్ ఉద్యోగులకు, సిబ్బందికి, నవతెలంగాణ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నవతెలంగాణ నూతన సంవ త్సర క్యాలెండర్‌ను ఎస్సార్‌నగర్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి, సీనియర్ రిపోర్టర్ ప్రసాదరావు, అమీర్‌పేట్ జోన్ ఇన్‌చార్జి రమేష్‌తో కలిసి ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కమ్యూనిస్టు భావజాలాల తో నడిచే పత్రిక నవతెలంగాణ అని, రాజకీయా లకు అతీతంగా ప్రజల సమస్యలపై కథనాలు వ్రాస్తూ.. ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేసే పత్రిక నవతెలంగాణని అభినందించారు.

ప్లాస్టిక్ వద్దు.. కాటన్ ముద్దు..



నవతెలంగాణ-ఓయూ

నూతన సంవత్సరం పురస్కరించుకొని సౌత్ సెంట్రల్ రైల్వే స్టేషన్ పరిధిలోని ఆర్ట్స్ కాలేజీ రైల్వే స్టేషన్ ఓయూ, వారసిగూడ సికింద్రాబాద్‌లో స్వచ్ఛ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛందంగా ప్లాస్టిక్ కవర్స్ ఏరివేత కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ బాటిల్స్ ఏరివేత కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి ఎనలేని హాని కలుగుతుందని తెలియజేశారు. ఈ ప్లాస్టిక్ కవర్లు బాటిల్స్ కొన్ని మిలియన్ల సంవత్సరాల వరకు భూమిలో కలిసిపోదని భూ సారాన్ని తగ్గిస్తుందని తెలియజేస్తూ.. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించి కాటన్ బ్యాగులను వినియోగించాలని నూతన ఆవిష్కరణ వల్ల సమాజంలో మార్పు తేవచ్చునని సందేశం ఇచ్చారు. పర్యావరణ స్లొగన్స్‌తో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఓయూ స్టూడెంట్స్, ఇస్లావత్ వెంకన్న (రాక్ ఆర్టిస్ట్), ఓయూ లైబ్రరీ ఉద్యోగి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హరిత, ప్రమీల, రాజీవ్, సుధాకర్, బాలసుబ్రమణ్యం, రాజేందర్, నవీన్, మహేష్, చింటూ పాల్గొన్నారు.

ఓటర్లు, కార్యకర్తలే మా బలం



● కార్పొరేటర్ సతీమణి హబీబా సుల్తానా

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్‌లో ఓటర్లు, కార్యకర్తలే మా బలం అని కార్పొరేటర్, మాజీ జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా అన్నారు. అమె పుట్టినరోజు సందర్భంగా బోరబండ డివిజన్ బస్ స్టాప్ వద్ద వినాయక్ రావునగర్ అధ్యక్షులు కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయించారు. పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు బస్తీ అధ్యక్షులు, మహిళలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా వీకర్ సెక్షన్‌లో, సైట్-4,5 డివిజన్‌లోని అన్ని బస్తీలలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దానం



నవతెలంగాణ-బంజారాహిల్స్

సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఖైరతాబాదు ఎమ్మెల్యే దానం నాగేందర్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్యే దానం నాగేందర్ నివాసంలో ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

2025 క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జూబ్లీహిల్స్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీనియర్ రిపోర్టర్ ప్రసాదరావుతో కలిసి జూబ్లీహిల్స్‌లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవతెలంగాణ యాజమాన్యానికి, రిపోర్టర్లకు, జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఈఈ




నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ సర్కిల్ 29 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భావరాజు. వెంకట సూర్య పేరాజు తన కార్యాలయంలో నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను నవతెలంగాణ సీనియర్ రిపోర్టర్, ఓయూ పరిశోధన విద్యార్థి తలారి.శ్రీనివాసరావుతో కలిసి మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. సర్కిల్‌ను జోనల్ కమీషనర్, డీసీల ఆదేశాలు అమలు చేస్తు తమ పరిధిలో అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. డిప్యూటీ ఇంజినీర్ (డీఈ), అసిస్టెంట్ ఇంజినీర్ (ఎఈ)లు, ఉద్యోగులు, తమ ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటు సేవాలు అందిస్తున్నట్టు తెలిపారు. అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి, సర్కిల్ స్థానికులకు, నవతెలంగాణ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రస్తుత భద్రతకే ఓయూలో జాబ్

- పోటీ పరీక్షలకు ఇక్కడే ప్రిపరేషన్..
- పని లేని పోస్టింగ్‌కై ప్రయత్నాలు, యత్నాలు..
- ధ్యాసంత గ్రూప్స్ ఫలితాలపైనే ..



నవతెలంగాణ-ఓయూ

ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం (టీజీపీఎస్‌సీ) నిర్వహించిన గ్రూప్-4 ద్వారా అర్హత పొందిన 375 మంది జూనియర్ అసిస్టెంట్స్‌ను ఓయూకు కేటాయించిన సంగతి తెలిసిందే. దానిలో భాగంగా ఇప్పటి వరకు సుమారు 276 మంది జూనియర్ అసిస్టెంట్స్ విధుల్లో చేరారని తెలిసింది. మరికొంతమంది ప్రస్తుత చేస్తున్న వివిధ జాబ్స్ నుంచి రిలీవ్ అవుతున్నారు.

పని ఒత్తిడి లేని చోటే పోస్టింగ్‌కు యత్నాలు..

ఇక ఓయూలో చేరిన జూనియర్ అసిస్టెంట్స్‌లో ఎక్కువ మంది అభ్యర్థులు గ్రూప్-1, గ్రూప్-2 ఇతర పోటీ పరీక్షలు రాసిన వారే. ఇవి కాకుండానే ఈ జూనియర్ అసిస్టెంట్స్ పలు ఉన్నతమైన పోటి పరీక్షలకు ప్రిపరేషన్ అవుతున్నారు. దీనితో వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పని ఒత్తిడి ఉన్న కార్యాలయంలో కంటే కాస్త తక్కువ పని ఉండే కళాశాలలు, కార్యాలయలు ఎంపిక చేసుకుంటున్నారు. కొంత మంది ప్రిన్సిపాల్స్, డైరెక్టర్స్, ఇతర అధికారులు తమకు కాస్త పరిచయాలు ఉన్న, ఉద్యోగ నైపుణ్యాలను కలిగిన వారిని ఎంపిక చేసుకొని పోస్టింగ్ తమ వద్ద ఇప్పించుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇక వీరు ఓయూను ఎంపిక చేసుకోవడంలో ఓయూలో బదిలీలు ఉండవని, హైదరాబాద్ నగరంలో పిల్లలు విద్యాభ్యాసం కోసం మొగ్గు చూపారని తెలుస్తోంది.

ఈ జాబ్స్ నుండే రిలీవ్ అవుతున్నారు.

ఇక కొందరు ఇక్కడికి పోలీసు, అగ్నిమాపక, ఫారెస్ట్, ఎక్సైజ్, విభాగలను నుండి రావడం, కొందరు యువకులు 10 సంవత్సరాల పాటు ఇండియన్ ఆర్మీ, డిఫెన్స్ నుండి పని చేసిన ఎక్స్ సర్వీస్ మెన్స్ కూడా రావడమైంది. వీరిలో కొందరు ఇప్పుడు ఇప్పుడే అక్కడి నుండి రిలీవ్ అవుతున్నారు. కొందరు ఐయ్యారు.

మాకేం తెలియదు, మేము చేయం..

ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్నత విద్యాను అభ్యశించిన వారే అయిన కొందరికి కంప్యూటర్ పరిజ్ఞానం లేక పోవడం, కొందరికి ప్రస్తుత కార్యలయంలో వృత్తి రీత్యా అవగాహన కలిగి ఉండక పోవడంతో కాస్త ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు ఏకంగా పోటీ పరీక్షలకు ప్రిపరేషన్ అవుతున్నారే తప్ప ప్రస్తుత వృత్తిపై అంతగా ఆసక్తి కనబర్చడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలువురు ఏకంగా టెక్నీకల్ వర్క్ చేయమని, డిగ్రీలు ఉన్న అంతగా కంప్యూటర్ నాలెడ్జ్ లేకపోవడంతో యూనివర్సిటీలో ఉన్న క్యాంపస్ కళాశాలలోనే ఉండాలని మక్కువ చూపుతున్నారు. ఇక సికింద్రాబాద్ పీజీ కళాశాల, నిజాం కాలేజ్, సైఫాబాద్ పీజీ కళాశాలకు వెళ్లమంటే ససేమిరా అంటున్నారు. వసతి గృహలు, లేడీస్ హాస్టల్, చీఫ్ వార్డెన్ కార్యాలయంలో పోస్టింగ్ పొందిన వారు రూమ్స్, మెస్ కూడా అడుగుతున్నట్టు సమాచారం. అది అక్కడి అధికారులకు తలనొప్పిగా మారింది. కొందరు జూనియర్ అసిస్టెంట్స్ అయితే కొందరు ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న అధికారులు, విద్యార్థి సంఘాలు ప్రతినిధుల ద్వారా పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నామూ.. కాస్త పనిభారం లేని చోట పోస్టింగ్ ఇప్పించాలని మొరపెట్టికుంటున్నారు. వీరికి వివిధ అంశాలపై ఉద్యోగ నైపుణ్యాలపై కనీసం వర్సిటీ అధికారులు శిక్షణ తరగతులు పెట్టితే కాస్త యూనివర్సిటీకి, అటు నూతనంగా విధుల్లో చేరిన జూనియర్ అసిస్టెంట్స్ సౌకర్యం సౌలభ్యం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో జూనియర్ అసిస్టెంట్స్ రావడంతో ఈ ఏడాదిలో ఓయూలో ఎన్‌జీఓఎస్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొత్తగా విధుల్లో చేరిన జూనియర్ అసిస్టెంట్స్‌ను ప్రసన్నం చేసుకొనేందుకు ఓయూలో ప్రస్తుతం ఉన్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, పోటీ చేసేందుకు సన్నాహాలు చేస్తుకుంటున్న వారు వీరికి గ్రాండ్‌గా స్వాగతం పలికాలని, అక్కడే దావత్ ఏర్పాటు చేసి వీరిని ప్రసన్నం చేసుకోవాలని పోటా పోటీగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక ఈసారి ఎన్నికల్లో వీరే గెలుపు ఓటములు నిర్ణయించే వారుగా మారటంతో వీరి ఓట్ల కోసం చేయారని ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తుంది.

ధ్యాస్యంత పోటీ పరీక్షల ఫలితాలపైనే..

గ్రూప్-1, గ్రూప్-2తో పాటుగా కొన్ని (UPSC) ఇతర పోటీ పరీక్షల రాసిన విద్యార్థులు ధ్యాసంత ఆ ఫలితాల పైనే ఉంది. కాని ప్రస్తుతం చేస్తున్న వృత్తి రీత్యా అంతగా దృష్టి సారించడంలేదని అధికారులు బహిరంగనే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

బీసీ హాస్టల్‌ను సందర్శించిన మంత్రి పొన్నం



● విద్యార్థుల సమస్యలపై అధికారులకు కఠిన ఆదేశాలు

నవతెలంగాణఓయూ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని లాలాపేటలోని బీసీ విద్యార్థినిల హాస్టల్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డితో కలిసి బుధవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మంత్రి హాస్టల్‌ను పరిశీలించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నూతన మెనూ అందడం లేదని తెలియజేయడంతో, మంత్రి హాస్టల్ వార్డెన్, సంక్షేమ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. హాస్టల్ విద్యార్థుల అవసరాలు పట్టించుకోవడం మన బాధ్యత. వారి ఆరోగ్యం అభ్యున్నతికి నాణ్యమైన ఆహారం చాలా ముఖ్యం. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మంత్రి అధికారులను గట్టిగా హెచ్చరిస్తూ, కొత్త మెనూ ప్రకారం ఆహారం అందించాలి. మార్పు లేకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సంక్షేమ అధికారుల తీరుపై ఇదేం తీరు అంటు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం ఇవ్వాలని సూచించారు. మార్పు జరుగుతున్న మీరు మరక పోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులతో అయిన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందుతుందని భరోసా ఇచ్చారు. విద్యార్థులు బెడ్స్ కావాలి కోరారు జనవరి 26 వరకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కాటెస్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి అదం సంతోష్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు బ్రహ్మజీ, శైలేందర్, శేఖర్, శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు కోరారు.

ఓయూలో శ్యామ్ బెనెగల్‌కు నివాళి



నవతెలంగాణ-ఓయూ

ఓయూ పూర్వ విద్యార్థి దిగ్గజ చిత్ర దర్శకుడు, రచయిత శ్యామ్ బెనగల్‌కు బుధవారం ఓయూ వీసీ కార్యాలయంలో నివాళులర్పించారు. 90 ఏండ్ల వయసులో ఈ డిసెంబర్ 23న కన్నుమూసిన ప్రముఖ సినీ దర్శకుడు, రచయిత, పూర్వ విద్యార్థి శ్యామ్ బెనెగల్ జీవితం వారసత్వాన్ని పురస్కరించుకుని ఓయూ సంతాప సభ ఏర్పాటు చేసింది. ఓయూ వీసీ ప్రొ.కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొ. జి.నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఎస్. జితేంద్ర కుమార్ నాయక్‌తో పాటు విశ్వవిద్యాలయంలోని అకాడమిక్, అడ్మినిస్ట్రేటివ్ కమ్యూనిటీకి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ కె. స్టీవెన్‌సన్ మాట్లాడుతూ.. భారతీయ సినిమాకు శ్యామ్ బెనెగల్ చేసిన అసాధారణ సేవలను ఓయూలో ఆయనకున్న లోతైన అనుబంధాన్ని ఎత్తిచూపుతూ నివాళులర్పించారు. సికింద్రాబాద్‌లోని తిరుమలగిరిలో జన్మించి, నిజాం కళాశాలలో చదివిన శ్యామ్ బెనెగల్ ఆర్థిక శాస్త్రంలో విద్యాప్రయాణాన్ని ప్రారంభించారని తెలిపారు. వీసీ ప్రొ.కుమార్ మాట్లాడుతూ.. శ్యామ్ బెనెగల్ వంటి ప్రముఖుల నుంచి ప్రేరణ పొందడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులు మేధో ఉత్సుకత, సామాజిక బాధ్యత, కథలు చెప్పే శక్తిని సమాజ పరివర్తనకు సాధనాలుగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూజీసీ డీన్ ప్రొ.లావణ్య పాల్గొన్నారు.

ఓయూ క్యాలెండర్ విడుదల



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయ నూతన సంవత్సర క్యాలండర్, డైరీ, ఇన్‌ఫార్మాటికాను వీసీ ప్రొ.కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సరికొత్త ఉత్సాహం, ఉత్తేజంతో రానున్న రోజుల్లో ఉస్మానియా కుటుంబ సభ్యులు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వీసీ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి కుటుంబంలో నూతన ఏడాది వెలుగులు తీసుకురావాలని అన్నారు. 2025లో ఓయూకు ఉత్తమ గుర్తింపు దిశగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్‌లో మెరుగైన ర్యాంకును సాధించేందుకు పనిచేద్దామని పిలుపునిచ్చారు. గత పది పన్నెండేండ్లలో ఓయూ క్యాలెండర్, డైరీలను ఈ దఫా జనవరి ఒకటో తేదీనే ఆవిష్కరించటం పట్ల ప్రొ. కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకోసం రెండు నెలల ముందు నుంచే డైరీ, క్యాలండర్ కోసం అవసరమైన సమాచారాన్ని సేకరించి కూర్పు చేసిన సిబ్బందిని అభినందించారు. ఓయూ క్యాలెండర్, డైరీ, ఇన్‌ఫార్మాటికా ఓయూ ప్రెస్‌లో రేపటి నుంచి అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. మూడో తేదీ నాటికి ఆయా విభాగాలకు అందుబాటులోకి వస్తాయి. ఉన్నతాధికారులు, అధ్యాపకులు, ప్రయివేటు కళాశాలల వివరాలు సహా ఓయూ సమగ్ర సమాచారంతో కూర్పు చేసిన డైరీ, ఇన్‌ఫార్మాటికాతో పాటు క్యాలండెర్లను ఓయూ అనుబంధ, స్వయం ప్రతిపత్తి, గుర్తింపు పొందిన సంస్థలు వినియోగించుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించిన సమాచారం కోసం ఓయూ ప్రెస్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ. జితేంద్రనాయక్, విశ్రాంత ఆచార్యులు ప్రొ.కె. స్టీవెన్‌సన్, ప్రెస్ డైరెక్టర్ ప్రొ. వి. రమేష్ కుమార్, యూజీసీ డీన్ ప్రొ. లావణ్య, ప్రొ. శ్రీనగేష్, ప్రొ. రాజేంద్ర నాయక్, ప్రొ. శశికాంత్, ప్రొ. శ్రీనివా సులు, ప్రొ. ప్యాట్రిక్, జాయింట్ రిజిస్ట్రార్ ఎం. శ్రీనివాస్ అధ్యాపకులు, ఉన్నతాధికారులు పాల్గొ న్నారు. గత ఏడాది విక్రయించిన ధరలకే వీటిని విక్రయించనున్నట్టు డైరెక్టర్ ప్రో.రమేష్ కుమార్ పేర్కొన్నారు. వీసీ ప్రత్యేక చొరవతో ఇలా సకాలంలో విడుదల చేసినట్టు ప్రో.రమేష్ కుమార్ చెప్పారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నవతెలంగాణ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను, ఎస్సార్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు, సీనియర్ రిపోర్టర్ ప్రసాదరావు, అమీర్‌పేట్ జోన్ ఇన్‌చార్జి రమేష్‌తో కలిసి ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.



సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన పొలిటికల్ చైర్మెన్ వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ నార్ల దీపక్. అనంతరం ఎమ్మెల్యేకు పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ-బేగంపేట

నిద్రపోకుండా విధుల నిర్వహణ.. ఉదయం ప్రత్యేక దర్శనం





నవతెలంగాణ-బంజారాహిల్స్

ట్రాఫిక్ జామ్ అవ్వకుండా 31 రాత్రి పూట విధుల్లో ఉండి తిరిగి ఉదయం 5 గంటల నుంచి ఆలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బంది పడకుండా.. రాత్రంతా విధులు నిర్వహించిన పోలీసులు. అయిన ఆలయాల్లో ఉదయం ప్రత్యేక దర్శనాలు చేసుకున్నారు. బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12లోని హరే కృష్ణ సందర్భంగా, హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ "శుభారంభం" కార్యక్రమంలో పుస్తకలనూ ప్రదర్శిస్తూ జనాల్లో పుస్తక పఠన అలవాటు ఎందుకు మంచిదో వివరిస్తూన్నారు. భక్తులకూ నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ రాధా కృష్ణుల, భూదేవి శ్రీదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ దివ్య దర్శనం పొందడం మాత్రమే కాకుండా, కొత్త సంవత్సరం మొదటి రోజున ఆధ్యాత్మిక అనుభూతిని పొందేలా వివిధ రకాల కార్యక్రమాలనూ నిర్వహించారు. అందులో భాగంగా తిరుప్పావడ, తులాభార సేవ, గీతా దానంలో వేలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి భగవంతుని ఆశీస్సులు పొందారు. ఇదే మాదిరిగా బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12 పూర్తి జగన్నాథ్, జూబ్లీహిల్స్ టీటీడీ, పెద్దమ్మ తల్లి ఆలయాల్లో దర్శనం కోసం గంటల తరబడి వేచి ఉన్న జనంతో ఆలయలు కిక్కిరిసిపోయాయి.

తెలంగాణ భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నూతన సంవత్సర క్యాలండర్‌ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, కేటీఆర్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ సంబురాలు



నవతెలంగాణ-ధూల్ పేట్

ట్రంపెట్ ఎవాంజలికల్ గాస్పెల్ వర్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దేవీనగర్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జాతీయ క్రైస్తవ నాయకుడు జెరూషాలేం మత్తయ్య ముఖ్యఅతిథిగా పాల్గొనీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయనను పాస్టర్లు ఘనంగా సన్మానించారు. పాస్టర్ కె.బాలకిష్టయ్య అలియాస్ క్రిస్టఫర్, పాస్టర్ జె.బాలరాజ్, పాస్టర్ పి.శామ్యూల్ దివాకర్లు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. పాపులను రక్షించడానికి లోకానికి వచ్చిన ఏసుక్రీస్తు ప్రభువు సిలువలో తన అమూల్యమైన నిష్కలంకమైన రక్తాన్ని కార్చి పాపక్షమాపణ, పాప విమోచన కలిగిస్తున్నాడని, ఇదే నిజమైన క్రిస్మస్ అన్నారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్విన్ సిటీస్ చర్చెస్ కన్వీనర్ బ్రదర్ బుర్రగళ్ల ఆనందంతోపాటు దేవీనగర్ బస్తీ అధ్యక్షుడు పి.విఘ్నేష్, రాహుల్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలను ప్రారంభించిన ప్రతాప్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ చిన్న తోకట్ట నక్కలబస్తీలోని గడీల మైసమ్మ, రేణుక ఎల్లమ్మ ఆలయంలో బుధవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. దాత అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని జంపన ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు కంటోన్మెంట్‌లోని 45 ఆలయాలకు అరుణ్ యాదవ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కంటోన్మెంట్‌లోని అన్ని ఆలయాలకు సీసీ కెమెరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ముఖేష్ యాదవ్ క్రాంతి కొండల్ యాదవ్, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
11
గురువారం | జనవరి 02, 2025 | www.navatelangana.com

విద్యా వికాసానికి పత్రికలు తోడ్పాటు ఇవ్వాలి

- ప్రొ.శ్రీరామ్ వెంకటేష్

నవతెలంగాణ-ఓయూ

ఉన్నత విద్యా వికాసానికి పత్రికలు తోడ్పాటు ఇవ్వాలని ఉన్నత విద్యామండలి సెక్రెటరీ ప్రొ. శ్రీరామ్ వెంకటేష్ కోరారు. అయిన తన కార్యాలయంలో నవతెలంగాణ జర్నలిస్టు, ఓయూ పీహెచ్డీ స్టూడెంట్ తలారి.శ్రీనివాసరావుతో కలిసి నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్స్ ఆవిష్కరించారు. సీఎం రేవంత్ రెడ్డి చేయూతతో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలతో అనేక సంస్కరణలు చేపట్టనున్నట్టు చెప్పారు. విద్యార్థులకు ఉపాధి కల్పన కోసం నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నట్టు పరిశ్రమలకు, మార్కెట్‌కు అనుగుణంగానే కోర్సులు, డిజైన్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. విద్యార్థులు నూతన ఇన్నోవేషన్స్ ఆవిష్కరణలతో ముందుకు పోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలకు, మేధావులకు, విద్యావేత్తలకు, నవతెలంగాణ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఎంను కలిసిన తుంగతుర్తి రవి

నవతెలంగాణ-బోడుప్పల్



నూతన సంవత్సరం సందర్భంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఘటకేసర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేష్ తదితరులు ఉన్నారు.

కొత్త సంవత్సరం ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలు వెల్లి విరియాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

కొత్త సంవత్సరంలో ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలు ఉండాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయం వద్ద సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు, కాలనీల ప్రజలు ఆయనను కలిసి పుష్పగుచ్చాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తనను కలిసిన వారికి ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అమీర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నామన సంతోష్ కుమార్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, బలరాం, సుమిత్ సింగ్, రవి, హరిసింగ్, గోపిలాల్ చౌహాన్, గులాబ్ సింగ్, బాసా లక్ష్మీ రాజేశ్వరి, లలిత, జోగిందర్ సింగ్, చరణ్ జిత్ సింగ్, బన్సీలాల్ పేట డివిజన్‌కు చెందిన డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు,



నాయకులు వినోద్, సురేష్, గజ్జెల శ్రీనివాస్, మహేందర్ గౌడ్, బన్సీలాల్ పేటకు చెందిన పాత్రికేయులు చంద్రశేఖర్, నర్సింగ్ రావు, శేషగిరి రావు, రాములు మారేడ్‌పల్లికి చెందిన సీనియర్ సిటీజన్స్ హన్మంతరావు, వినోద్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ కమిటీ మాజీ సభ్యులు, గ్రీన్ సిటీ ఎండీ సుబ్బరాజు ఆధ్వర్యంలో రూపొందించిన బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ అమ్మవారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బరాజు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పండితుల ఆశీర్వచనం

నూతన సంవత్సరంను పురస్కరించుకొని సికింద్రాబాద్‌లోని శ్రీఉజ్జయిని మహంకాళి ఆలయ ఈఓ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాంగోపాల్ పేట డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు మహేష్ కుమార్ గౌడ్, మహేందర్, అరుణ్ భట్ తదితరులు ఉన్నారు.

వేణురెడ్డికి టీడీసీఏ సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

అమెరికా క్రికెట్ బోర్డు చైర్మెన్ వేణురెడ్డి పీసీకేను తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) ఘనంగా సన్మానించనుంది. నల్లగొండ జిల్లాకు చెందిన వేణురెడ్డి పీసీకే క్రికెట్‌పై మక్కువతో ఉన్నత ఉద్యోగం సైతం త్యజించి, అమెరికాలో క్రికెట్ అభివద్ధికి నడుం బిగించారు. వేణురెడ్డి కషితో అగ్రరాజ్యం వరుసగా రెండోసారి ఐసీసీ టీ-20 ప్రపంచకప్‌లో పోటీ పడబోతుంది. ఐసీసీ 2024 టీ-20 వరల్డ్‌కప్‌ను అమెరికా వేదికగా అత్యంత విజయవంతంగా నిర్వహించ టంలో వేణురెడ్డి కీలక పాత్ర పోషించారు. ఈ ప్రపంచకప్‌ను భారత్ గెల్చుకున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా టీడీసీఏ క్యాలెండర్ ఆవిష్కరణ, యూ-16 టోర్నమెంట్ కప్‌ల లాంచింగ్ చేయనున్నారు. అమెరికా క్రికెట్ పురోగతికి విశేష సేవలందిస్తున్న వేణురెడ్డి కషిని అభినందిస్తూ ఈ నెల 3వ తేదీన ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరుగబోయే కార్యక్రమంలో ఘనంగా సత్కారం చేయనున్నట్టు టీడీసీఏ వ్యవస్థాపక అధ్యక్షులు, శాట్స్ మాజీ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సన్మాన సభకు రాష్ట్రానికి చెందిన క్రీడా, రాజకీయ ప్రముఖులు సహా టీడీసీఏ ఉన్నతాధికారులు, జిల్లాల నుంచి కన్వీనర్లు హాజరు కానున్నట్టు పేర్కొన్నారు.

భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

నవతెలంగాణ-ఓయూ

నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం రాత్రి నల్లకుంట ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో హబ్సిగూడ, తార్నాక స్మార్ట్ బజార్ వద్ద రెండు చెకింగ్ పాయింట్స్‌లాలో 60 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టు పడ్డారని ఇన్‌స్పెక్టర్ డి.రాంబాబు పేర్కొన్నారు. ఇక చిలకలగూడ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో రెండు చెకింగ్ పాయింట్స్ వద్ద 40పై కేసు నమోదు కాగా, 95 స్పీడ్ గన్ కేసులు నమోదయ్యాయని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సి.యచ్.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈస్ట్ జోన్ పరిధిలో ఎక్కువ మొత్తంలో నల్లకుంట ట్రాఫిక్ పీఎస్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఇరు పోలీసు ఇన్‌స్పెక్టర్‌లు, ఉన్నత అధికారులు, పోలీసులు బుధవారం తెల్లవారుజామున 3 గంటల వరకు విధులు నిర్వహించారు.

రోడు ప్రమాదంలో మహిళ మృతి

- జీహెచ్ఎంసీ అధికారులు కుటుంబాన్ని ఆదుకోవాలి: సీపీఐ (ఎం)

నవతెలంగాణ-ధూల్‌పేట్

తెల్లవారిజామున విధులకు ఆటోలో వెళ్తున్న పారిశుధ్య కార్మికుల ఆటోను వెనుక నుండి కారు ఢీ కొట్టడంతో ఆటోలో ఉన్న జమున అక్కడికక్కడే మృతి చెందింది. మరో నల్గురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న సీపీఐ(ఎం) నాయకులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వివరాల్లోకి వెళితే.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌లో కాంట్రాక్టు పారిశుద్ధ్య మహిళ కార్మికురాలు నాంపల్లి ఆగాపుర సర్కిల్ నెంబర్ 12లో పనిచేస్తుందన్నారు. ఉదయం విధులకు రోజువారీగా ఆటోలో ఫలకనుమ నుండి చార్మినార్, షా గౌస్ శాలిబండ వద్ద మరొక ఆటో స్పీడుగా వచ్చి ఆటోను ఢీ కొట్టింది. అదే సమయంలో వెనకాలనే వస్తున్న కారు ఢీ



కొనడంతో ఆమెకు బలంగా ఛాతీ పై తగలడంతో అక్కడే మృతి చెందింది. ఆటోలో ఉన్న మరో నలుగురు కార్మికులకు గాయాలయ్యాయి. ఈ మధ్య కాలంలోనే అమె భర్త హై బీపీతో మరణించారు. వారికి ముగ్గురు పిల్లలు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు కృష్ణ నాయక్ మాట్లాడుతూ.. కార్మికురా లు కుటుంబాన్ని జీహెచ్ఎంసీ ఆదుకోవాలన్నారు. రోడ్డుపై వీధు లు కోసం వస్తున్న పారిశుద్ధ కార్మికు లకు ఇలాంటి సంఘటనలు జరగ డం చాలా బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుం డా ప్రభుత్వం జీహెచ్ఎంసీ అధికారులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

దేవాలయాన్ని సందర్శించిన ఎంపీ



నవతెలంగాణ-అల్వాల్

ఆల్వాల్ 134 డివిజన్ ఆదర్శ నగర్ కాలనీలో ఉన్న మైసమ్మ తల్లి దేవాలయానికి ఈటల రాజేందర్ సందర్శించారు. రైల్వే ట్రాక్ వెంట ఉన్న డ్రయినేజీ సమస్య గురించి చర్చించారు, దీనిని సరిదిద్దేందుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి.మణిక్య రెడ్డి, కార్తీక్ గౌడ్, కృష్ణ రెడ్డి, లక్ష్మణ్, అనిల్ కుమార్, శేఖర్, కాలనీ సభ్యులు శాలం రెడ్డి, యాదిగిరి, శ్రీనివాస్ రెడ్డి, వేణు తదితరులు ఉన్మారు.

మన్నె సుబ్రమణ్యం కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

నవతెలంగాణ-కాప్రా

ఆంధ్రప్రదేశ్ భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మన్నె సుబ్రమణ్యం ఇంటికి వచ్చి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కొడుకు మన్నె నాగ ఫణీంద్రకు ధైర్యం చెప్పి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణా తెలుగు దేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు టీజీకే మూర్తి, కొత్తపల్లి రాంబాబు, రాములు యాదవ్, నీరు కొండ సతీష్ బాబు, నగభైరవ సాంబశివరావు, యస్‌పీ బోస్, ఉప్పలపాటి రఘు, మదు, ఎడ్ల పాపారావు, తరకేశ్వరావు, శేషు, మురళి, సాయి నాగార్జున, శివానంద్, వెంకటేశ్వరరావు, నాగరాజు,



శ్రీనివాస్, సబ్బినేని వాసు, హన్మంత రెడ్డి, దండమూడి వెంకటేశ్వరరావు, రామ్మోహన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్తులో మునిగిన యువత

నవతెలంగాణ-బంజారాహిల్స్



పంజాగుట్ట పోలీసులు నిర్వహిస్తున్న డ్రింక్ అండ్ డ్రైవ్‌లో వెంగళ్‌రావునగర్ పార్క్ వద్ద పట్టుబడ్డ ఓ యువకుడు మీటర్‌లో 555 రావటంతో షాక్ అయిన పోలీసులు. కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేశారు. నూతన సంవత్సర వేడుకలు పురష్కరించుకుని 2024 వీడ్కోలు పలుకుతూ.. 2025కూ స్వాగతం పలుకుతూ.. ఫుల్‌గా మద్యం సేవించి చిందులేసిన యువత. మత్తు తలకెక్కి హద్దులు లేకుండా రహదారులపై రావోద్దని కోరిన వినకుండా తిరుగుతున్న యువకులు.

బీఆర్ఎస్ నేతలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బక్క నరేందర్

నవతెలంగాణ-మేడ్చల్

జై భీమ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బక్క నరేందర్ బుధవారం నగరంలోని తెలంగాణ భవన్‌లో పలువురు బీఆర్ఎస్ నేతలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు మహమూద్ అలీ, చామకూర మల్లారెడ్డి, సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, కార్యదర్శి కనిగిరి వెంకటేశం, మేడ్చల్ మండల ప్రధాన కార్యదర్శి ఏర్పుల హరి,



కోఆర్డినేటర్ గడ్డం వెంకటేశం, ఇన్‌చార్జ్ యాదగిరి పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు చేసుకున్న కూకట్‌పల్లి ఆకర్స్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఆకర్స్ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి ఏటా నిత్యం వాననక, చలనక ఎలాంటి వాతావరణంలోనైనా సరే అన్ని ప్రతికూల వాతావరణలను ఎదుర్కుంటూ, తమ ఇంట్లో ఎలాంటి పండగలున్నా ఆకర్స్ మాత్రం తమ విధులను మరచిపోకుండ, వార్తా స్రవంతిని, ప్రజల ముంగిట ఉంచే ఆకర్స్ కృషి అభినందనీయం, నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని, కూకట్‌పల్లి ఆకర్స్ ఒక చోట చేరి, కూకట్‌పల్లి ఆకర్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేసుకుని, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ శ్రీధర్ యాదగిరి శ్రీకాంత్ అమృత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వెలికి తీసే పత్రిక 'నవతెలంగాణ'

నవతెలంగాణ-కొడంగల్



ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్న పత్రిక 'నవతెలంగాణ' పత్రిక అని యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ మునీర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మురారి వశిష్ట అన్నారు. బుధవారం కొడంగల్‌లోని హెూండా షోరూంలో 'నవతెలంగాణ' 2025 నూతన క్యాలెండర్ యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ మునీర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మురారి వశిష్ట, అచకుంట్ల శ్రీకాంత్‌లు, అబ్దుల్ అలీ, నవతెలంగాణ రిపోర్టర్ వెంకట్ రామ్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిష్పక్షపాతంగా, నిజాయితీగా, నిర్భయంగా సమస్యల పట్ల అవగాహనతో అవినీతి అక్రమాలను వెలికితీస్తున్న పత్రిక 'నవతెలంగాణ' అని అన్నారు. బడుగు బలహీన వర్గాల కార్మిక కర్షక పక్షపాతిగా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే దినపత్రిక నవతెలంగాణ దినపత్రిక అని కొనియాడారు. నవతెలంగాణ దినపత్రిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి అధికారులకు ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తున్న పత్రిక అన్నారు. గతంలో ప్రజాశక్తిగా ఉన్నటువంటి పత్రిక ప్రస్తుతం నవతెలంగాణగా రూపొంది మళ్లీ ప్రజల వద్దకు చేరుకుంటుందని అదే నడవడికతో ముందుకు కొనసాగాలని కోరుతున్నామన్నారు. పత్రిక శాంతియుతంగా శాంతి, సమానత్వంతో ముందుకు సాగాలన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి సమస్యలు పరిష్కరించే దిశగా తన వంతు పాత్ర పోషిస్తూ ప్రజల ఆదరభిమానాలను పొందుతున్న ఇలాంటి దినపత్రికలో పనిచేస్తున్న సిబ్బందికి, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-చర్లపల్లి

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE COURT CITY CIVIL COURT AT: HYDERABAD
IA No. 4953 of 2023
IN
AS SR No. 12362 of 2024

Between :
Shri Hemraj Meena ...Appellant/ Defendant
AND
M/s. Bharat Dynamics Limited & Others ...Respondents

NOTICE

To,
1. M/s. Bharat Dynamics Limited (A Government of India enterprises) Kachanbagh, Hyderabad Rep by S. Narayanan, AGM (P&A)

Please take notice that the above named Appellant/ Defendant has filed the above Appeal suit vide IA No. 4953 of 2023 IN AS SR No. 12362 of 2024 against the Judgment and Decree dated 27.09.2023 passed in O.S. No. 134 of 2016 on the file of court of the XVIII Additional Senior Civil Judge, City Civil Court, Hyderabad against the defendants before this Hon'ble Court and the same is posted to **06.01.2025** for your appearance before the said Hon'ble Court at 10: 30 a.m., any one of you have any objections come along with your objections, failing which the matter will be decided in your absence and decreed exparte.

(By Order of the Hon'ble Court)
Sd/- **M. AJAY KUMAR**
M. TRIVENI,
G R K PRASAD, ADVOCATES, HYDERABAD.

IN THE COURT OF THE HON'BLE I ADDL.CHIEF JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD
E.P.No. 358 of 2024
IN
O.S.No. 224 of 2018

Between:
K. Raghu ...Decree Holder
AND
S.Jithender ...Judgment Debtor

To,
S.Jithender, S/o.T.Surya Kumar, Aged about 42 years, Occ: Employee, R/o. Flat No.2, Bhavani Residency, H.No.12-11-46, Upper Basthi, Namalagundu, Secunderabad, T.S-61.

TO WHOMSOEVER IT MAY CONCERN

In the above stated E.P. the below mentioned property is brought for sale to realize the decreed amount of Rs.22,38,000/- for principal and interest, suit cost, incurred for sale. Auction is going to be held on **21-01-2025** before Court Hon'ble I Additional Chief Judge, City Civil Court, at Secunderabad at 10.30 A.M. and further hearing is on **28.01.2025**, therefore whoever is interested in purchasing the property can attend and participate in bid which is open to one and all.

SCHEDULE OF PROPERTY

All that the Residential Flat No.2, First Floor, constructed on Premises bearing No.12-11-46, together with undivided share of land 20 Sq. yards out of 150 Sq. yards along with built-up area 619 Sq. feets (including Common Areas), building known as BHAVANI RESIDENCY, situated at Upper Basthi, Namalagundu, Secunderabad and bounded by: **North** :: Stair Case, **South** :: Open to Sky, **East** :: Open to Sky, **West** :: Open to Sky.

The terms and conditions of the sale may be ascertained from the bailiff of the said court.

(By Order of the Court)
M/s.R.SUDHAKAR, K.RAJA REDDY, Advocates,
Office at Flat No.101, Vijaya Mani Sai Arcade, H.No.81-369/370/346, Shivaji Nagar, Secunderabad-03.

IN THE COURT OF THE PRINCIPAL MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (PRINCIPAL DIST. JUDGE) AT HANUMAKONDA
I.A. No. 1224 of 2024
M.V.O.P.No. 477 OF 2022

Between:
Amuraji Iylaiah ...Petitioner
AND
Velishala Venkateshwar Rao and Others ....Respondents

NOTICE

To.
R2. Velishala Durga Rao, S/o. Veera Raghava Rao, Age: 50 years, Occ: Owner of Crime Vehicle, R/o.H.No. 12-5-106/2, S.P. Nagar, Moosapet, Hyderabad Dist. Telangana State.

Please take notice the above named petitioner have filed the above M.V.O.P. against you and others for grant of accident claim. The said case is stands posted on 17-01-2025 for your appearance before the above said Hon'ble court at 10:30 a.m. either in person or through an advocate failing which the matter will be decided exparte.

" By order of the court"
KOKKONDA. RAMESH
SAYAM MANOHAR, ADVOCATES
HANAMKONDA, CELL. 9390121263

IN THE COURT OF THE HON'BLE FAMILY COURT COM IV ADDL DISTRICT JUDGEAT : SANGAREDDY
IA NO 290 OF 2023
IN
LGOP NO 11 OF 2016

BETWEEN :
Raabiya Bee & others. ....Petitioner/ Plaintiff
AND
Immampuram Bikshapathi & others. ...Respondent / Defendant

NOTICE

To,
R 8 Smt. Imampuramkamalamma W/o Late Bikshapathi Aged 48 yearsOcc: House Hold R/oManoharabadToopran (M) Medak Dist.
R 10 P. Ganeshwar Rao S/o P. Yadagiri Aged 53 years Occ: BusinessR/o Plot No. 77 Samrat Colony West Maredipally Secundrabad - 500026.

It is here by informed to you that my client petitioner filed the abovel.A NO 290 of 2023 for your appearance

Hence you are here by directed to appear in the above case on 10.01.2025 in person or through your Advocate at 10:30 AM., failing which the case will be decided as export.

// BY ORDER OF THE COURT //
T. Narsimulu
T. Saikiran
Amber Singh, Advocates
Cell: 9866951210
9440972365

IN THE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE AT:MEDCHAL
I.A.NO.258 OF 2024
IN
O.S.No. 595 OF 2024

BETWEEN:
Hanamantharao Naidu, S/o: Naidu Venkata Narayana ...Petitioner/Plaintiff
AND
D.Sudhakar Reddy, S/o: K.Dasharatha Reddy, And others ...Respondent/Defendant

To,
R2.K.Vinod Reddy, S/o: K.Sudhakar Reddy, aged about 56 years, Occ: Business, R/o: Flat NO. #3A, Reliance Towers, Hills Ztop Colony, Eramanzil Colony, Hyderabad-500032.
R5.K.Anjali Reddy, D/o: Late Venkat Reddy, Aged about 26 years, Occ: Doctor R/o: H.No.2-18-38/39, Flat No.102, Sai Towers, Zahid Nagar, Opp: Survey of India, Uppal, Medchal-Malkajgiri Dist.
...Respondents/Defendant/s

NOTICE

Take notice that the above plaintiff has filed a the above O.S. seeking declaration of title and also filed I.As for interim Injunction against Defendants, it is stands posted on Dt. 03-02-2025 for your appearance and calling any objection. That the Respondents No.2 & 5, hereby summoned for filling of objections, may appear before the above Hon'ble court in person or through an advocate duly instructed on your behalf, on 03-02-2025 at 10.30 a.m. otherwise the matter will be decided in your absence and basing on merits.

(By order of the Hon'ble Court, Athvelli, Medchal,)
R.SATYANARAYANA SWAMY ADVOCATE
Plot NO. 391, Ramisetty Residency PRAGATHINAGAR, OPP: JNTU, KUKATPALLY, HYDERABAD-90
Cell: 9010264564, 8885728728

IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE, AT:MEDCHAL
O.S.No. 595 OF 2024

BETWEEN:
Hanamantharao Naidu, S/o: Naidu Venkata Narayana ...Plaintiff
AND
D.Sudhakar Reddy, S/o: K.Dasharatha Reddy, And others ...Defendants

To,
D2.K.Vinod Reddy, S/o: K.Sudhakar Reddy, aged about 56 years, Occ: Business, R/o: Flat NO. #3A, Reliance Towers, Hills Ztop Colony, Eramanzil Colony, Hyderabad-500032.
D5.K.Anjali Reddy, D/o: Late Venkat Reddy, Aged about 26 yrs, Occ: Doctor R/o:H.No.2-18-38/39 Flat No.102, Sai Towers, Zahid Nagar, Opp: Survey of India, Uppal, Medchal-Malkajgiri Dist.
...Defendant/s

NOTICE/SUMMONS.

Take notice that the above plaintiff has filed a the above O.S. seeking declaration of title and also filed I.As. for interim Injunction against Respondents, it is stands posted on Dt.03-02-2025 for Your appearance and calling any objection. That the Defendants No.2 & 5, hereby summoned for filing of objections, may appear before the above Hon'ble court in person or through an advocate duly instructed on your behalf, on 03-02-2025 at 10.30 a.m. otherwise the matter will be decided in your absence and basing on merits.

(By order of the Hon'ble Court, Athvelli, Medchal,)
R.SATYANARAYANA SWAMY ADVOCATE
Plot NO. 391, Ramisetty Residency PRAGATHINAGAR, OPP: JNTU, KUKATPALLY, HYDERABAD-90
Cell: 9010264564, 8885728728

IN THE COURT OF THE HON' BLE I ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-XII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGAREDDY DISTRICT, AT: RAJENDRANAGAR
O.S. No. 585 of 2024

Between:
1.Smt. K. Lakshmi, W/o. Late. K. Sri Sailam, Aged about 44 years, Occ: Household,
2. K. Sai Teja, S/o. Late. K. Sri Sailam, Aged about 27 years, Occ: Student,
3. Kadam Shalini, D/o.Late. K. Sri Sailam, Aged about 24 years, Occ: Student, All R/o .H.No. 3-1-83, Hyderguda village, Rajendra nagar, Rangareddy, District. ...Plaintiffs
AND
1.TheTahsildar/Mandal Revenue Office, Saidabad Mandal, Hyd.
2. All Concerned ......Defendants
To,
All Concerned

Please take notice that the above OS.No. 585 of2024 filed by the plaintiffs to declare them as a legal Heir of the deceased Late. K. Sri Sailam for the purpose of legal status against the defendants before the Hon'ble I Addl. Junior Civil Judge - Cum- XII Addl. Judicial Magistrate Of First Class, Rangareddy, District at Rajendra nagar, Hyderabad. The same is posted on 31-01-2025 at 10:30 AM for your appearance. Be present on the above date and time, when the case will be taken up for consideration. You can appear in person or through your Advocate, failing which, the matter will be heard and decided as per the Law and Rules.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
SAVITHA MISHRA
PANWAR NEETU
Advocates
Off: Flat No.203, Block V, Rajpushpa Apartments, Attapur, RR Dist.
Cell No. 9573800028

IN THE COURT OF THE 1 st ADDL JUNIOR CIVIL JUDGE CUM XII ADDL JUNIOR MAGISTRATE OF FIRST CLASS, MEDCHAL MALKAJGIRI DISTRICT COURTS, AT :: KUKATPALLY
O.S.No.50 of 2024

Between:
1.Smt.Bapanapally Padmini W/o. Late B.Jagannath
2.Mr.Bapanapally Sairam S/o. Late B.Jagannath All are R/o. H.No.5-7-52/2, Sangeeta nagar,Near Hanuman Temple,Kukatpally Village & Mandal, Medchal Malkajgiri district, Hyderabad. ...Plaintiffs
And
01.The Tahsildar,Kukatpally Mandal, Medchal Malkajgiri district, Hyderabad, Telangana State.
02.All Concerned. ...Defendants

To,
Defendant No.2, All Concerned
Please take notice that plaintiffs had file above case i.e., O.S.No. 50 of 2024 for Declaration of Legal Heirs of Late Bapanapally Jagannath S/o.Late Bapanapally Chenniah in favour of Plaintiffs and matter is posted to 09-01-2025 for appearance of all concerned. Now all concerned are hereby required to be present either in person or through advocate at 10:30 AM on 09-01-2025 before Hon'ble court failing which the matter will be proceeded as per law.

//BY THE ORDER OF COURT//
SRI. KOLLI GANAPATHI ADVOCATE & ASSOCIATS
having Law Office at Flat no.206, 2 nd Floor, Alluri Residencial Complex, KPHB Metro Station, KPHB, Kukatpally, Hyd-500 072.
Ph-No : 89402 29999

IN THE COURT OF THE HON'BL VII JR. CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
OS No.2442 of 2024

Between :
State Bank of India SMEC Centre, Hyderabad ...Plaintiff
And
M/s Nagasheshaiah Centring Work ...Defendant

To
M/s Nagasheshaiah Centring Work, Rep by its Prop P. Nagasheshaiah,12-2-790/SN II 256, Shivaji Nagar, Bojagutta, Gudimalkapur, Mehadipatnam , Hyderabad – 500028 .

NOTICE

The abovenamed plaintiff filed suit for Money Recovery against both of you for Rs.1,35,718/- (Rupees One Lakh Thirty Five Thousand Seven Hundred and Fifty One Only) before the Hon'ble VII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted to 07-01-2025 for your appearance. You have to appear before Hon'ble VII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad., at 10:30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.

//By order of the Hon'ble VII Jr.Civil Judge, City Civil Courts, at Hyderabad//
M.P. SANJAY
Advocate for the Plaintiff
H.No. 31, Tarbund Bazar, Tarbund, Secunderabad–500 009
Ph : 040-29558473, Cell : 888562542

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



నవతెలంగాణ - చర్లపల్లి

నాచారం టినీ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని క్యాలెండర్‌ను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. (సూక్ష్మ) చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి సౌకర్యార్థం భూమిని కేటాయించు విషయం మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న మధ్య తరహా పరిశ్రమల టీని అసోసియేషన్ చైర్మెన్ జయరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మెన్ చింత రాజు, జనరల్ సెక్రటరీ ప్రకాష్ గౌడ్, సెక్రటరీ నూకల భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ సభ్యులు రాజశేఖర్, మావీర్ రెడ్డి, అడ్వైసర్ భీష్మ , రమేష్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన కొత్త కిషోర్ గౌడ్



నవతెలంగాణ-బోడుప్పల్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజాపాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కార్పొరేటర్లు తదితరులు ఉన్నారు.

బోడుప్పల్ ప్రజలకు రుణపడి ఉంటా

- ప్రజా సేవకు ముందుకు సాగుతా
- బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్
- ఘనంగా పుట్టిన రోజు వేడుకలు
- శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నవతెలంగాణ-బోడుప్పల్

చిన్న వయసులోనే పెద్ద బాధ్యతలిచ్చిన బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. బుధవారం మేయర్ అజయ్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దేవ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా జరిగాయి. ముందుగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో మేయర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు షూస్‌ను అందజేశారు.





ముఖ్యమంత్రి ఆశీర్వాదం..

బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానానికి రావాలని, దాని కోసం నిరంతరం ప్రజల్లో ఉండేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం సూచించారని తెలిపారు.

సెట్విన్ సెంటర్‌తో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు..

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని నిరుద్యోగ యువతకు, గృహిణిలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సెట్విన్ సెంటర్‌ను మేయర్ అజయ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెట్విన్ సెంటర్ ద్వారా గృహిణీలు, నిరుద్యోగ యువత అవసరమైన కోర్సుల్లో చేరి వారికి శిక్షణ పొందే అవకాశాలు ఉన్నాయన్నారు.

అంబరాన్నంటిన సంబురాలు..

బోడుప్పల్ కార్పొరేషన్ అజయ్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం స్థానిక దేవి కన్వెన్షన్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కాలనీల ప్రజల మధ్య అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకల్లో టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ లతో పాటు కార్పొరేషన్ కార్పొరేటర్లు, నాయకులు, వివిధ కాలనీల ప్రతినిధులు హాజరై మేయర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ..తమ తల్లిదండ్రులు బోడుప్పల్ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేశారని, వారి బాటలోనే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. చిన్న వయసులోనే అనేక మందికి రాని మేయర్ అవకాశం తనకు వచ్చిందని, అ పదవీ ద్వారా కార్పొరేషన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో బోడుప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ముందుకు సాగుతానని అన్నారు.



తిరుమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్‌లోని తిరుమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిరుమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్, అమరేంద్ర బాబు, వెంకన్న గౌడ్, రాంప్రదీప్, శ్రీనివాస్, జైసింగ్ ఠాకూర్, కృష్ణమోహన్, మురళీకృష్ణ, కృష్ణమూర్తి, సీహెచ్ రాజు, బీడీదాస్, డీఎల్ ప్రసాద్, శేఖర్, కర్ణాకర్, రఫీక్, రమణ గుప్తా, శివ కుమార్ గుప్తా, రంగ సాయి, నారాయణ, రవి ప్రభు, జైపాల్ నాయుడు, బాలరాజు, రామకృష్ణ, వసంత రావు, నరసింహ గౌడ్, హరినాథ్ రెడ్డి, నవీన్, భూపాల్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా అజయ్ యాదవ్ జన్మదిన వేడుకలు



- శుభాకాంక్షలు తెలిపిన జవహర్‌నగర్ మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

నవతెలంగాణ - జవహర్ నగర్

బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌లు పాల్గొని అజయ్ యాదవ్‌కు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బింగి లావణ్య సతీష్ గౌడ్, గొడుగు వేణు, సాయి కుమార్, రవి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీఎల్ఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ - చర్లపల్లి

నూతన సంవత్సరం పురస్కరించుకొని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బోకె అందజేసి, శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-బోడుప్పల్


నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ నేతలు బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి నేతృత్వంలో బోడుప్పల్ కార్పొరేషన్ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తెలంగాణ భవన్ చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో పార్టీ తరఫున ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, నాయకులు కొత్త రవి తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు నిత్యావసర వస్తువుల పంపిణీ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

క్రిస్టమస్, నూతన సంవత్సరం సందర్భంగా శ్రీగంగా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ బిర్రు బాల మల్లయ్య ఆధ్వర్యంలో వినాయక్ నగర్‌లోని బెతేల్ చర్చి లో మంగళవారం రాత్రి పాస్టర్ సుకుమార్ సమక్షంలో చక్కటి దేవుని సందేశమును అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ చీఫ్ అడ్వైజర్ సెర్ల అనిల్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 50 కుటుంబాల క్రిస్టియన్ సోదరులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెర్ల విజయ రాణి చక్కటి పాటలు పాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పేదవారికి తాను చేస్తున్న సేవ, ఎంతో గొప్పదని బాల మల్లయ్యను అభినందించి, శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గంగా చారిట్రబుల్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ కే ఎల్ నారాయణ రెడ్డి, మాత్యూస్, ఇజ్రాయేల్, జ్యోతి, రాజు, సంసోన్, చింటూ, దీవెన, రూతు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం సందర్భంగా జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, కార్పొరేటర్లు మునిగాల సతీష్ కుమార్, ఆలూరి సంగీత రాజశేఖర్, జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డిలు బుధవారం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.త

-నవతెలంగాణ, జవహర్‌నగర్

ఉత్తర హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు లైన్ క్లియర్

- ఫలించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కృషి
- సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మర్రి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఉత్తర హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు కు లైన్ క్లియర్ అయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్యారడైజ్ నుండి మేడ్చల్, అల్వాల్ మీదుగా శామీర్‌పేట వరకు మెట్రో రైలు ప్రాజెక్టు కు మోక్షం లభిస్తుందని



మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శాసన సభలో డిసెంబర్ 20వ తేదీన 2 ఫేస్ ఉత్తర హైదరాబాద్‌లో మెట్రో కనెక్టివిటీపై ప్రశ్నను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అడిగారు. శాసనసభ అనంతరం రేవంత్‌రెడ్డిని ప్రత్యేకంగా కలిసి ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుధవారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని దరిమిలా, ఈ ఉత్తర హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు కు మార్గం సుగమమైందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం సానుకూలంగా స్పందించి త్వరగా ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రితకి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ తుడుం గణేష్

నవతెలంగాణ-మేడ్చల్



మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కౌన్సిలర్ తుడుం గణేష్ బుధవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కే అందజేసి , శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అమిత్‌షా పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి

- సీపీఐ(ఎం) మేడ్చల్ మండల కార్యదర్శి మందాపురం నరేష్

నవతెలంగాణ- మేడ్చల్



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వం రద్దుచేసి మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మందాపురం నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి 44 పై అభిష్య దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని దేశ రూపురేఖలను మార్చిన గొప్ప మహనీయుడని కొనియాడారు. దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తిపైన అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. బీజేపీ తన నిజ స్వరూపాన్ని అమిత్‌షా వ్యాఖ్యల ద్వారా బయటపెట్టుకుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ వారిది మనువాద సిద్ధాంతమని ఇప్పటివరకు వారు భారత రాజ్యాంగాన్ని ఎక్కడా గౌరవించలేదని విమర్శించారు. వీరు రాజ్యాంగాన్ని ఒప్పుకున్న దాఖలాలు లేవన్నారు. వారు మనుధర్మశాస్త్రనే మాత్రమే పాటిస్తారని ఆరోపించారు. కొన్ని కుల సంఘాలు బీజేపీ వేసే మెతుకులకు అలవాటు పడి ఆ వర్గానికి సంబంధించిన ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారు కళ్లు తెరవాలన్నారు. అంబేద్కర్‌ను ప్రపంచవ్యాప్తంగా గుర్తించి లండన్‌లో వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవిస్తూ ఉంటే దేశంలో మాత్రం అంబేద్కర్‌ను అవమానిస్తున్న పార్టీలకు పుట్టగతులు లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు ప్రశాంత్,నర్సింగ్ రావు, కొమురయ్య, పార్టీ సభ్యులు లాత, చంద్రశేఖర్, నర్సింగ్ రావ్, నర్సింహా, బాలకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రేష్ యాదవ్‌కు కొత్త సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-ఘట్కేసర్



కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్‌కు పలువురు మైనార్టీలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, ఘట్కేసర్ మున్సిపల్ మైనార్టీ అధ్యక్షులు మీర్జాఅబ్దుల్ ఫరూక్ ,మేడ్చల్ నియోజకవర్గం మైనార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ అష్రఫ్ అలీ, షేక్ మక్బూల్. మొహమ్మద్ షానూర్ ,తదితరులు పాల్గొన్నారు

కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన 'బన్నాల'



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బుధవారం తెలంగాణ భవన్‌లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డితో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాక్షంలు తెలిపారు. అనంతరం కేటీఆర్ వారితో మాట్లాడుతూ కార్యకర్తలందరికీ బీఆర్ఎస్ పార్టీ అండదండలు ఉంటాయన్నారు. కాంగ్రెస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వారి పాలన అంతమయ్యేంతవరకు సైనికుల్లా పని చేయాలని సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, నాయకులు కొకొండ జగన్, తిప్పని సంపత్ ,శ్యామ్, ప్రవీణ్ ఉన్నారు.

చెరువులో గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం

నవతెలంగాణ - జవహర్ నగర్



చెరువులో గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పుల్లగుర్ల అశోక్ రెడ్డి (35) వృత్తి రీత్యా మిల్క్ బిజినెస్, దమ్మాయిగూడ నివాసి బుధవారం తన గేదెలను తాగునీటి కోసం దమ్మాయిగూడలోని నాషిన్ చెరువు వద్దకు తీసుకెళ్ళాడు. చెరువులో తేలియాడుతున్న మహిళ మృతదేహాన్ని గమనించి స్థానిక కౌన్సిలర్ నరహరి రెడ్డికి, జవహర్ నగర్ పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని బయటకు తీసి, మృతురాలు సుమారు 40 నుండి 45 సంవత్సరాల వయస్సు, 5 అడుగుల ఎత్తు ఉందని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వివరాల కోసం జవహర్ నగర్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

మన్నె సుబ్రమణ్యం కుటుంబానికి మంత్రి సీతక్క పరామర్శ

నవతెలంగాణ-కాప్రాత



ఇటీవల మృతి చెందిన మన్నె సుబ్రమణ్యం కుటుంబ సభ్యులను మంత్రి సీతక్క బుధవారం పరామర్శించారు. మన్నె సుబ్రమణ్యం కొడుకు మన్నె నాగ ఫణీంద్రకు దైర్యం చెప్పి ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీ టీడీపీమాజీ ఉపాధ్యక్షుడు టిజికె మూర్తి, కొత్తపల్లి రాంబాబు, రాములు యాదవ్, నీరుకొండ సతీష్ బాబు , నగభైరవ సాంబశివరావు, యన్ పి బోస్, ఉప్పలపాటి రఘు,మధు, ఎడ్ల పాపారావు, తరకేశ్వరావు, శేషు, మురళి,సాయి నాగార్జున, శివానంద్, వెంకటేశ్వరరావు, నాగరాజు, శ్రీనివాస్, సచ్చినెని వాసు, హన్మంత రెడ్డి, దండమూడి వెంకటేశ్వరరావు, రామ్మోహన్, వెంకటేష్, పాల్గొన్నారు.

చీర్యాల లక్ష్మీ నృసింహ్మా స్వామి ఆలయానికి భారీగా తరవచ్చిన భక్తులు





నవతెలంగాణ-కీసర

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానానికి భక్తులు భారీగా వచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఉదయం స్వామివారికి నవకలశ అభిషేకం ఆలయ ఫౌండర్ చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో లక్ష తులసి పుష్పార్చన నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు ఉదయం నుండే దేవాలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చలవ పందిరి, ఉచిత ప్రసాద పంపిణీ చేశారు. దర్శనానికి వచ్చిన భక్తులకు సహకారం అందించిన పోలీస్, ట్రాఫిక్ పోలీస్ పారిశుధ్య కార్మికులు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాకు ఆలయ ఫౌండర్, చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు..



నవతెలంగాణ - చర్లపల్లి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన ఆటో యూనియన్ నాయకులు సిహెచ్ సాయి కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాజన్ శేఖర్, నాయకులు మేకల ముత్యంరెడ్డి, బొల్లు నరసింహ, లడ్డు, శివ, బాలరాజ్ పాల్గొన్నారు.



బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా బోడుప్పల్ కార్పొరేషన్ 21 వ డివిజన్ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్ మేయర్ నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోని ప్రజా సేవలో ఇంకా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ-బోడుప్పల్




నూతన సంవత్సర సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్

నవతెలంగాణ-కాప్రా

ముఖ్యమంత్రిని కలిసిన కార్పొరేటర్

నవతెలంగాణ-బోడుప్పల్



నూతన సంవత్సరం సందర్భంగా బోడుప్పల్ కార్పొరేషన్ 21 వ డివిజన్ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ముందే పసిగడితే..

దంపతుల మధ్య అప్పుడప్పుడు గొడవలు, భేదాభిప్రాయాలు సహజమే. అయితే ఇలాంటి గొడవలు తరచూ జరుగుతున్నా, మీ భాగస్వామి మిమ్మల్ని కావాలనే టార్గెట్ చేసి శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నా... ఆ బంధం ప్రమాదకరంగా మారుతోందంటున్నారు నిపుణులు. మీ భాగస్వామిలో కనిపించే కొన్ని లక్షణాలు, వారి ప్రవర్తన తీరు ఆధారంగా ఈ ప్రమాదాన్ని ముందే పసిగట్టవచ్చని సూచిస్తున్నారు. ఆ లక్షణాలు ఏంటో తెలుసుకుందాం.

- మీ భాగస్వామి కొన్ని సందర్భాల్లో మీకు తెలియకుండానే తప్పుదోవ పట్టిస్తుంటారు. అలాగే మనపై మనమే నమ్మకం కోల్పోయేలా చేస్తారు. మనల్ని బలహీనులుగా మార్చుతారు. చెప్పాలంటే అన్ని రకాలుగా మనల్ని తమ అధీనంలోకి



తెచ్చుకునే దాకా వాళ్ల నిద్రపోరు. దీన్నే 'గ్యాస్‌లైటింగ్'గా పేర్కొంటున్నారు మానసిక నిపుణులు.
- ప్రతి చిన్న విషయానికి అబద్ధాలు ఆడడం వేధించే భాగస్వామిలో ఎక్కువగా కనిపిస్తుందని నిపుణలు చెబుతున్నారు. ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి మరో తప్పు చేస్తుంటారని, అలాంటి వారి పట్ల జాగ్రత్త వహించాలంటున్నారు.
- చిన్న చిన్న విషయానికే చిరాకు పడడం, అరవడం, కోప్పడడం.. లాంటివి వీరి ప్రవర్తనలో ఎక్కువగా గమనించచ్చు. ఇలాంటి వారు శారీరకంగా, మానసికంగానే కాకుండా.. భాగస్వామి భావోద్వేగాల పైనా దెబ్బకొడుతుంటారు. అందుకే భాగస్వామి మాటలు, చేతల్ని బట్టి వారి హింసాత్మక ధోరణిని పసిగట్టచ్చంటున్నారు నిపుణులు.
- మీపై అసూయ, ద్వేషాల్ని పెంచుకుంటారు. ఇలాంటి వాళ్లకు మీరు చేసే పనులతో పాటుగా మీరు మాట్లాడే మాటలు రుచించవు. మీది తప్పన్నట్లుగా, వారు చెప్పేదే కరక్ట్ అన్నట్లుగా ప్రవర్తిస్తుంటారు. వాళ్ల ప్రవర్తనతో మీ ఆత్మవిశ్వాసం దెబ్బతింటుందని నిపుణులు అంటున్నారు.
- అనుబంధంలో మొదట మీతో బాగానే వ్యవహరిస్తారు. మీపై చెప్పలేనంత ప్రేమ కురిపిస్తారు. తర్వాత మీపై ప్రేమ తగ్గిపోవడం, మిమ్మల్ని నిర్లక్ష్యం చేయడం, మీ ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించకపోవడం లాంటివి ప్రమాద సూచికలే అని అర్థం చేసుకోవాలి.
- ఆరోగ్యకరమైన బంధంలో అర్థం చేసుకోవడం, సర్దుకుపోవడాలు ఉంటాయి. కానీ మిమ్మల్ని వేధించాలని చూసే భాగస్వామి ఏ విషయంలోనూ రాజీ పడరు. అలాంటి వారు మీతో ఏకీభవించరని, వాళ్ల మాటే చెల్లుబాటయ్యేలా వ్యవహరిస్తారని అర్థం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.
- అందుకే ఒక వ్యక్తితో బంధాన్ని ఏర్పరచుకునే ముందు... వారికి ఫ్రెండ్స్ సర్కిల్ ఉందో, లేదో చూసుకోవడం కూడా కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే తనకు స్నేహితులు లేరంటే తన వ్యక్తిత్వం అంత మంచిది కాకపోవడానికి ఓ సంకేతమని అనుమానించడంలోనూ తప్పు లేదంటున్నారు నిపుణులు. ముందు ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేసి కమిట్ అయినప్పటికీ ఆ తర్వాత జాగ్రత్తపడాలని నిపుణులు సూచిస్తున్నారు.
- 'అనుమానం పెనుభూతం' అంటారు పెద్దలు. వేధించే భాగస్వామిలోనే ఇలా అనుమానం ఎక్కువగా కనిపిస్తుందట. అందుకే ప్రతి విషయంలో మిమ్మల్ని అనుమానించడం, మీ ఫోన్ సంభాషణలు దొంగ చాటుగా వినడం.. వంటివి ఆమోదయోగ్యం కాని అంశాలని నిపుణులు సూచిస్తున్నారు.

అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ఇలాంటి లక్షణాలు మీ భాగస్వామిలో కనిపిస్తే.. రాబోయే ప్రమాదాన్ని ముందే పసిగట్టి సరైన నిర్ణయం తీసుకోవడం మంచిది. ■

ఎప్పుడూ ఒకేలాంటి వంటలంటే ఎవరికైనా బోరు కొడుతుంది. పిల్లలకైతే మరీనూ. అమ్మా ఈరోజు ఏం చేస్తాం అంటూ తెగ మారాం చేస్తుంటారు. అలాంటి వారి కోసం అప్పుడప్పుడు కొత్త వెరైటీలు చేయాల్సిందే. సాధారణంగా మినపప్పుతోనే గారెలు, వడలు చేస్తుంటాం. ఎప్పుడూ మినపప్పుతోనేనా? ఈ సారి కొంచెం కొత్తగా ప్రయత్నిద్దాం. నోరూరించే ఈ వడలు, గారెల తయారీ చూద్దాం. రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం. మరి అవేంటో చూద్దాం...

వేడివేడిగా.. లాగించేద్దాం..



మైసూరు వడ



కావలసిన పదార్థాలు: పచ్చి శెనగపప్పు, కంది పప్పు, పెసర పప్పు, మినపప్పు – ఒక్కొక్క కప్పు చొప్పున, కొత్తిమీర, కరివేపాకు, అల్లం, పచ్చిమిర్చి – మూడు చెంచాల చొప్పున(సన్నగా తరిగినవి), ఉప్పు, నూనె – తగినంత.

తయారీ విధానం: అన్ని రకాల పప్పులను మూడు గంటల సేపు నీటిలో నానబెట్టి బరకగా రుబ్బుకోవాలి. దీనికి ఉప్పు, తరిగిన పదార్థాలన్నింటినీ కలిపి వడలుగా చేసి నూనెలో దోరగా వేయించాలి. అంతే వేడివేడి మైసూరు వడ రెడీ...



క్యాబేజీ వడ

కావలసిన పదార్థాలు: మినపప్పు, తరిగిన క్యాబేజీ – కప్పు చొప్పున, కరివేపాకు – రెండు రెబ్బలు, ఉప్పు, నూనె – తగినంత.

తయారీ విధానం: మినపప్పును నానబెట్టి రుబ్బుకోవాలి. దీనిలో క్యాబేజీ తరుగు, కరివేపాకు, ఉప్పు కలిపి వడలుగా చేసి నూనెలో దోరగా వేయించాలి.



అరటి గారెలు

కావల్సిన పదార్థాలు: మినపప్పు – కప్పు, అరటికాయ – ఒకటి(పొట్టు తీసి చిన్న ముక్కల్లా తరగాలి), పచ్చిమిర్చి – మూడు, కరివేపాకు – రెండు రెబ్బలు, అల్లం – చిన్నముక్క, ఉప్పు, నూనె – తగినంత.

తయారీ విధానం: నానబెట్టిన మినపప్పుకు అరటి ముక్కలు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు,



ఉప్పు చేర్చి గట్టిగా రుబ్బాలి. తర్వాత గారెల్లా చేసి, మధ్యలో చిన్న చిల్లు పెట్టి నూనెలో వేయించాలి.

బొబ్బర్ల వడలు

కావలసిన పదార్థాలు: బొబ్బర్లు – కప్పు, అల్లం – చిన్న ముక్క (తరగాలి), పచ్చిమిర్చి తరుగు – మూడు, కరివేపాకు – రెండు రెబ్బలు, ఉప్పు, నూనె – తగినంత.

తయారీ విధానం: బొబ్బర్లను నానబెట్టి గట్టిగా రుబ్బాలి. దీనికి అల్లం, పచ్చిమిర్చి, కరివేపాకు, ఉప్పు కలిపి వడల్లా చేసి నూనెలో వేయించాలి.

స్వీట్ కార్న్-తోటకూరతో..

కావలసిన పదార్థాలు: లేత స్వీట్ కార్న్ గింజలు, లేత తోటకూర ఆకులు రెండున్నర కప్పుల చొప్పున (శుభ్రం చేసి పెట్టుకోవాలి), అల్లం– కొద్దిగా, వెల్లుల్లి రెమ్మలు – 7, ఉప్పు – తగినంత, జీలకర్ర – ఒక టీ స్పూన్, సోంపు – అర టీ స్పూన్, ఉల్లిపాయ ముక్కలు – అర కప్పు (చిన్నగా తరుగుకోవాలి)
బియ్యంపిండి – పావు కప్పు, పచ్చిమిర్చి –



4 (చిన్నగా తరగాలి), నూనె – సరిపడా.

తయారీ విధానం : ముందుగా మిక్సీలో స్వీట్ కార్న్, వెల్లుల్లి రెమ్మలు, అల్లం, తోటకూర ఆకులు (కాడల్లేకుండా) బరకగా మిక్సీ పట్టుకోవాలి. అవసరం అయితే కొన్ని నీళ్లు కలుపుకోవాలి. ఆ మిశ్రమాన్ని ఒక బౌల్లోకి తీసుకుని.. జీలకర్ర, సోంపు, బియ్యప్పిండి, ఉల్లిపాయముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, ఉప్పు వేసుకుని బాగా కలుపుకోవాలి. మిశ్రమం మరీ జారుగా మారితే బియ్యప్పిండి పెంచుకోవచ్చు. వీటిని చిన్న చిన్న వడల్లా చేసుకుని నూనెలో దోరగా వేయించుకోవాలి. ■

అదానీకి భారీ షాక్

(మొదటిపేజీ తరువాయి)

గ్రూప్ లేదా గౌతం అదానీ సహా కొందరు వ్యక్తులు లంచం ఇవ్వజూపారనే ఆరోపణలపై న్యూయార్క్‌లోని యుఎస్ అటార్నీ జనరల్ ఆఫీస్, జస్టిస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఫ్రాడ్ యూనిట్ విచారణ ప్రారంభించింది.చెన్నయ్ సహా తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టుతో పాటు ఎనిమిది జిల్లాల్లో ప్యాకేజీ–1లో భాగంగా 82 లక్షల స్మార్ట్ మీటర్ల కొనుగోలుకు టెండర్లు పిలిచింది. సెంటర్ ఫండెడ్ రివామ్ప్‌డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డిఎస్ఎస్) పథకం కింద స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలనుకుంది. ఇందుకోసం 2023 ఆగస్టులో టెండర్లు ఆహ్వానించగా.. ఎఇఎస్ఎల్ తక్కువ ధరతో టెండరు వేసింది. అదానీ కంపెనీకి ఈ టెండర్ దక్కింది. అయినప్పటికీ ఆ ఆఫర్ ధర ఎక్కువేనని.. ప్రభుత్వ ఖజానాపై భారం పడుతుందని స్టాలిన్ ప్రభుత్వం భావించినట్టు తెలుస్తోంది. దీంతో ఈ టెండర్‌ను రద్దు చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

డీఏపీ ఎరువుపై సబ్సిడీ పెంపు

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

డీఏపీ ఎరువుపై రైతులకు ఇచ్చే సబ్సిడీని పెంచేందుకు కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. బుధవారం నాడిక్కడ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నేషనల్ మీడియా సెంటర్ (ఎన్ఎంసీ)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కేంద్ర మంత్రి వర్గ నిర్ణయాలను వెల్లడించారు. ఇకపై 50 కిలోల డీఏపీ బస్తా రూ.1350 కే లభ్యం కానుందని, కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర నుందని తెలిపారు. సబ్సిడీ ఇచ్చేందుకు అదనంగా రూ.3,850 కోట్లు కేటాయించినట్టు తెలిపారు.

అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని పొడిగించేందుకు కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రూ.69,515 కోట్లకు పెంచినట్టు వివరించారు. అలాగే ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ (ఎఫ్ఐఎటీ)కి రూ.824.77 కోట్లు కేటాయించినట్టు పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన రైతుల పంటలకు పంట బీమా చెల్లింపు విధానానికి ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ తోడ్పడనుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

వారం రోజుల్లో రూ.1,700 కోట్లు తాగి..తూలారు

(మొదటిపేజీ తరువాయి)

అమ్ముడయ్యాయి.

అనుమతుల ద్వారా రూ. 56.46 లక్షల ఆదాయం

నూతన సంవత్సర వేడుకల్లో ఈవెంట్లు జరుపుకోవడానికి ఇచ్చిన అనుమతుల ద్వారా రూ. 56.48 లక్షల ఆదాయం ఆబ్కారీ శాఖకు సమకూరింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 243 అనుమతులు ఇవ్వగా మిగిలిన జిల్లాల్లో 44 మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 287 ఈవెంట్స్‌కు ఎక్సైజ్ శాఖ అనుమతించింది. గతేడాది డిసెంబర్ 31న 224 అనుమతుల ద్వారా రూ.44.76 లక్షల ఆదాయం సమకూరగా, ఈ సారి రూ.11.72 లక్షల ఆదాయం అదనంగా వచ్చిందని ఎక్సైజ్ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

జనంపైకి దూసుకెళ్ళిన కారు

(మొదటిపేజీ తరువాయి)



చేసుకుంది. వెంటనే ఆ ప్రాంతం నుండి ప్రజలందరినీ దూరంగా పంపివేసిన అధికారులు గాయపడిన వారిని సమీపంలోని ఐదు ఆస్పత్రుల్లో చేర్చారు. నగరంలో కాలేజీ ఫుట్‌బాల్ క్వార్టర్ ఫైనల్ కొద్ది గంటల్లో ప్రారంభం కావాల్సి వుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. కారు జనంపైకి దూసుకురావడం ప్రమాదవశాత్తూ జరిగిందా, ఉద్దేశ్యపూర్వకంగా జరిగిందా అనేది తెలియాల్సి వుంది.

నార్త్ సిటీకి మెట్రో విస్తరణ

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు. బుధవారం పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్లకు డీపీఆర్ తయారీ విషయంలో చర్చించిన ముఖ్యమంత్రి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.

ప్యారడైజ్ మెట్రోస్టేషన్ నుంచి తాడ్‌బండ్, బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్ల పోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్‌కు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. అదే విధంగా జేబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి విక్రమ్‌పురి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, అల్వాల్, బొల్లారం, హకింపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్‌పేట్‌కు 22 కిలోమీటర్ల పొడవునా ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మెట్రో ఎండీ వివరించారు. గతంలో మల్కాజ్‌గిరి ఎంపీగా ఆ ప్రాంత ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్‌ల రూట్ మ్యాప్‌లపై తనకు మంచి అవగాహన ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. అయినా, రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు వివరించి ఆయన సూచనలు, సలహాలూ తీసుకోవాల్సిందిగా మెట్రో ఎండీకి చెప్పారు. డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు ఎండీ చెప్పారు. ఆ తర్వాత మెట్రో ఫేజ్–2 'ఏ' భాగం లాగే 'బి' భాగాన్ని కూడా కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని ఆదేశించినట్టు తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు వెంటనే డీపీఆర్, ఇతర అనుబంధ డాక్యుమెంట్‌ల రూపకల్పన చేపట్టనున్నట్టు మెట్రో ఎండీ వివరించారు.

ముఖ్యమంత్రికి మంత్రి పొన్నం ధన్యవాదాలు

నూతన సంవత్సర కానుకగా శామీర్‌పేట్, మేడ్చల్ వరకు మెట్రో మార్గాలను పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.

గతంలో శామీర్‌పేట వరకు మెట్రోను పొడిగించాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి మంత్రి పొన్నం తీసుకుపోయారు. సుదీర్ఘ కాలంగా ఉత్తర తెలంగాణ జిల్లాలు కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ వైపు వెళ్లే వాహనాలు నగర శివారు వరకు నిత్యం ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఈ రూట్లలో ఇప్పటికే డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ మంజూరుతోపాటు తాజాగా జేబీఎస్ నుంచి శామీర్‌పేట్(22 కిలోమీటర్లు), ప్యారడైజ్ నుంచి మేడ్చల్(23 కిలోమీటర్లు) వరకు మెట్రో మార్గానికి డీపీఆర్‌లు సిద్ధం చేయాలన్న సీఎం నిర్ణయానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ మెట్రో పూర్తయితే రాజధాని హైదరాబాద్ నగరం నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాలకు చాలా సమయం ఆదా అవుతుందన్నారు.

ఈ సీజన్‌కైనా రైతు భరోసా దక్కేనా?

(మొదటిపేజీ తరువాయి)

విధానాన్ని చాలా మంది వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఈవో) తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. తగిన సిబ్బందిని ఇవ్వకుండా, సరైన శిక్షణ కూడా అందించకుండా డీసీఎస్ చేయాలనడం సమంజసం కాదని ఎక్కువ మంది ఏఈవోలు తీవ్రంగా వ్యతిరేకించారు. కాగా ప్రభుత్వం వారిని సస్పెండ్ చేసింది. దీనిపై పెద్ద వివాదమే కొనసాగింది. చాలా మంది ఇంకా సస్పెన్షన్‌లోనే ఉన్నారు. ఇక ఉద్యానవన శాఖ మాత్రం పామాయిల్ తోటలను ప్రోత్సహించడం మాత్రమే పనిగా పెట్టుకుంది. పండ్లు, కూరగాయల తోటలు, డ్రిప్ ఇరిగేషన్, సబ్సిడీలు తదితర అంశాలపై శీతకన్ను వేసింది. పశుసంవర్ధక శాఖ అనేక సమస్యల్లో కొట్టుమిట్టాడుతూ ఇంకా గాడిలో పడలేదు. రైతులకు చీడ పీడలపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ సరికొత్త ప్రయోగాన్ని చేపట్టింది. రాష్ట్రంలోని రైతువేదికల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి తద్వారా వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పిస్తున్నది. అయితే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అవగాహన కార్యక్రమం లేదని రైతులు చెబుతున్నారు.

దారి తప్పుతున్న దౌత్యం

(మొదటిపేజీ తరువాయి)

ఉండేవి. ముఖ్యంగా విద్య విషయంలో ప్రజల మధ్య పరస్పర సంబంధాలు నెలకొన్నాయి. ఇప్పుడవి లేవు. తాజాగా తాలిబాన్ నియమించిన దౌత్యవేత్త ముంబయిలోని ఆఫ్ఘన్ కాన్సులేట్ బాధ్యతలు చేపట్టడంతో భారత్ కూడా కాబూల్‌లో తన ఉనికిని బలోపేతం చేసుకునే అవకాశం ఏర్పడింది. పొరుగు దేశమైన పాకిస్తాన్‌లో నెలకొన్న అస్థిర పరిస్థితులు భారత్‌కు ఆందోళన కలిగిస్తున్నాయి.

మయన్మార్‌తో అంతంత మాత్రమే

ఇకపోతే మయన్మార్‌ను భారత్ ఎప్పుడూ పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. అయితే ఇప్పుడు ఆ దేశం నుంచి ఒక అత్యవసర సవాలు ఎదురు కాబోతోంది. భారత్‌లోని నాలుగు ఈశాన్య రాష్ట్రాలతో మయన్మార్ పొడవైన సరిహద్దును పంచుకుంటోంది. మణిపూర్‌లో మెజారిటీ మైతీలు, మైనారిటీ కుకీల మధ్య 19 నెలలుగా కొనసాగుతున్న ఘర్షణలను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. అయితే అధికార బీజేపీ, కేంద్రంలోని దాని అధినేతలు కుకీల మీద నెపం వేస్తున్నారు. కుకీ చొరబాటుదారులు మయన్మార్ నుంచి దేశంలో ప్రవేశిస్తున్నారంటూ ఆరోపణలు చేస్తున్నారు. చొరబాట్లకు అడ్డుకట్ట వేసేందుకు సరిహద్దులో కంచెను నిర్మించాలని కేంద్రం యోచిస్తోంది. మరోవైపు భారత్ మద్దతు ఉన్న మయన్మార్ జుంటాలు సరిహద్దులో తమ ఆధిపత్యాన్ని



కోల్పోయారు. మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రం మన దేశానికి సమీపంలో ఉంది. ఇప్పుడది స్వయం ప్రతిపత్తిని, సార్వభౌమత్వాన్ని కోరుకుంటున్న రఖైన్ జాతి ప్రజల సైనిక విభాగం చేతిలో ఉంది. ఈ రాష్ట్రం మీదుగా రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని భావిస్తున్న భారత్‌కు ఇది మింగుడు పడని పరిణామమే.

కెనడాతో...

కెనడాలో నిజ్జర్ హత్య, ఆ తర్వాత ఖలిస్తానీ న్యాయవాది గురుపత్వంత్ సింగ్ పన్నున్ హత్యకు కుట్ర ఘటనలు రెండు దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీశాయి. నిజ్జర్ హత్యకు కుట్ర పన్నిన వారిలో భారత్ హోం మంత్రి అమిత్ షా ఒకరని కెనడా అధికారి పార్లమెంటరీ కమిటీ ముందు చెప్పడంపై వివాదం చెలరేగింది.

చైనా, రష్యాలతో...

కాగా డెప్సాంగ్, డెమ్‌చాక్‌లో భారత్ గస్తీని పునరుద్ధరించే విషయంపై చైనాతో గత అక్టోబరులో ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత రెండు దేశాల మధ్య మూడు సమావేశాలు జరిగినప్పటికీ సంయుక్త ప్రకటన ఏదీ వెలువడలేదు. మరోవైపు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నూతన సంవత్సరం ప్రారంభంలో మన దేశంలో పర్యటించే అవకాశం ఉంది. గత సంవత్సరం రష్యాతో ద్వైపాక్షిక సంబంధాలను భారత్ బలోపేతం చేసుకుంది.

ఐరాస తీర్మానాలకు మద్దతు

హమాస్ దాడుల తర్వాత ఇజ్రాయిల్ నేత నెతన్యాహూకు భారత్ సంఘీభావం తెలిపింది. ఇరాన్, లెబనాన్, ఇప్పుడు సిరియా కూడా భారత్‌తో స్నేహాన్ని కొనసాగిస్తున్నాయి. అయితే గాజాలో జరుగుతున్న మారణహోమంపై మన దేశం ఇటీవలి కాలంలో ఆందోళన వ్యక్తం చేస్తోంది. గోలాన్ హైట్స్‌ను ఇజ్రాయిల్ ఆక్రమించడం అక్రమమని, గాజాలో కాల్పుల విరమణ పాటించాలని ఐరాస సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానాలను భారత్ సమర్థించింది.

ప్రజలతో ఉండండి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్



అను నిత్యం ప్రజలతో ఉండి, వారి సమస్యల్లో భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులకు దిశానిర్దేశం చేశారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు బుధవారం హైదరాబాద్ జూబ్లిహిల్స్ నివాసంలో సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం వారితో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పనితీరు. ఏడాది పాలనపై ప్రజలేమనుకుంటున్నారు తదితర అంశాలపై వారితో అభిప్రాయాలను పంచుకున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు మరింత చేరువ కావాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. నేను కూడా ప్రతి రోజూ ప్రజాప్రతినిధులతో మాట్లాడుతానని స్పష్టం చేశారు. ఎవరెవరు ప్రజలతో ఉన్నారనే పూర్తి సమాచారం తన వద్ద ఉందనీ, అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇప్పటికైనా ఎవరైనా అంటీముట్టనట్టు ఉంటే తమ పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలతో ముందుకు పోదామని సూచించారు.

కేసులకు భయపడం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

కాంగ్రెస్ పెట్టే అక్రమ కేసులకు భయపడేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 2025 పార్టీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ వేధింపుల కోసం ఫార్ములా వన్ కేసును వాడుకోవాలని చూస్తున్నా దేశ న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకముందని అన్నారు. తనపై కేసులు నమోదు చేయాలన్న దురుద్దేశంతో ఇప్పటికే ఆరుసార్లు సర్కార్ ప్రయత్నం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచన రేవంత్ రెడ్డి సర్కార్‌కు లేదని కేటీఆర్ అన్నారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ అడుగడుగునా వివక్ష చూపిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనల ఖరారు పేరిట ఏడాదిగా రైతు భరోసాకు ఎగనామం పెట్టారని విమర్శించారు. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ పేరిట మరో మోసానికి కాంగ్రెస్ సర్కార్ తెరలేపిందని ఆరోపించారు. రూ.14.50 లక్షల కోట్ల అప్పులను బ్యాంకులు మాఫీ చేసినప్పుడు లేని సెల్ఫ్ డిక్లరేషన్ రైతుల విషయం వచ్చేసరికి ఎందుకని ప్రశ్నించారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకునే పనిలో కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. అప్పు చేయకపోవడమే అభివృద్ధి అన్న రేవంత్, ఇప్పుడు లక్ష కోట్ల అప్పు ఎందుకు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాదిలో చేసిన అప్పుతో పాటు ఆర్ఆర్ ట్యాక్స్ రూపంలో వసూలు చేసిన మొత్తంలో ఢిల్లీ పెద్దలకు ఎంత ముడుపులు పోతున్నాయో చెప్పాలని నిలదీశారు. సుప్రీంకోర్టు చీవాట్లు తిన్న సీఎంగా రేవంత్ రికార్డుకెక్కారని సెటైర్ వేశారు. కోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తూ పేదల ఇండ్లు కూలగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పరిపాలన పేరుతో ప్రజలను క్రూరంగా హింసిస్తున్న తీరు తెలంగాణ సమాజం గమనిస్తోందని వ్యాఖ్యానించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తీసుకువచ్చే ఏకైక లక్ష్యంతో పార్టీ శ్రేణులు పని చేస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ సభను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అక్టోబర్‌లో జరిగే పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ అధ్యక్షులుగా కేసీఆర్ ఎన్నిక లాంఛనమేనని చెప్పారు.



వైభవ్‌కు జగన్ అభినందన

హైదరాబాద్ : ఐపీఎల్ ఆటగాళ్ల వేలంలో రూ.1.10 కోట్లు దక్కించుకుని సంచలనం సృష్టించిన 13 ఏండ్ల బిహార్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు అభినందించారు. ఉప్పల్ స్టేడియంలోని తన కార్యాలయంలో జగన్‌మోహన్ రావును విజయ్ హజారే ట్రోఫీ కోసం ఇక్కడకు వచ్చిన బిహార్ జట్టు మర్యాదపూర్వకంగా కలిసింది. హైదరాబాద్ వర్ధమాన క్రికెటర్లు వైభవ్‌ను ఆదర్శంగా తీసుకుని పాఠశాల స్థాయి నుంచే రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చెప్పారు. బిహార్ కెప్టెన్ షకిబల్ గని, వైభవ్ సూర్యవంశీ, వికెట్ కీపర్ బిపిన్ సౌరబ్ సహా ఇతర క్రికెటర్లను జగన్‌మోహన్‌రావు సన్మానించారు. హెచ్‌సీఏ సీఈవో సునీల్, సీఎఫ్‌సీ క్రికెట్ అకాడమీ మెంటార్ కె. భరణి కార్యక్రమంలో పాల్గొన్నారు.



మహిళల వన్డే టోర్నీకి మమత, యశశ్రీ

హైదరాబాద్ : బీసీసీఐ సీనియర్ మహిళల దేశవాళీ వన్డే చాలెంజర్స్ టోర్నమెంట్‌కు తెలంగాణ నుంచి ఇద్దరు క్రికెటర్లు ఎంపికయ్యారు. వికెట్ కీపర్,బ్యాటర్ మమత, పేస్ బౌలర్ యశశ్రీలు వన్డే చాలెంజర్స్ జట్టులో చోటు సాధించారు. జనవరి 5 నుంచి 15 వరకు చెన్నైలో ఈ టోర్నమెంట్ జరుగనుంది. మమత భారత్-బి జట్టులో, యశశ్రీ భారత్-సి జట్టులో నిలిచారు. దేశవాళీ టోర్నీలో రాణించి, జాతీయ జట్టులో చోటు సాధించాలని మమత, యశశ్రీలను హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు అభినందించారు.



ఆఖిరు అవకాశం!

- సిడ్నీలో విరాట్ కోహ్లీకి కఠిన సవాల్
- కోహ్లి బలహీనతపై ఆసీస్ సీమర్ల దెబ్బ

రేపటి నుంచి ఆసీస్‌తో ఐదో టెస్టు

డ్రెస్సింగ్‌రూమ్‌లో ఉండాలని ప్రతి జట్టు స్వప్నించిన ఆటగాడు. అతడు క్రీజులో ఉంటే విజయంపై సొంత జట్టుకు ఎనలేని ధీమా. అతడే ప్రపంచ క్రికెట్ కింగ్ విరాట్ కోహ్లి. మైదానంలో విరాట్ కోహ్లి ఉత్సాహంలో ఎటువంటి మార్పు రాలేదు. కానీ బ్యాట్‌తో అతడి గణాంకాలే తీసికట్టుగా మారుతున్నాయి. ప్రత్యర్థి బౌలర్లు అతడి వికెట్ కోసం శ్రమించాల్సిన అవసరం లేకుండా పోతుంది. కొత్త ఏడాదిలోనైనా పాత విరాట్ కోహ్లిని చూడగలమా?!.

నవతెలంగాణ క్రీడావిభాగం

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విరాట్ కోహ్లి తనదైన ముద్ర వేశాడు. ఆరేండ్ల క్రితం పెర్త్‌లో హీరోయిక్ ఇన్నింగ్స్‌తో క్రికెటర్లను, అభిమానులను, వ్యాఖ్యాతలను, విమర్శకులను మంత్రముగ్ధులను చేశాడు. విరాట్ కోహ్లి క్రీజులో ఉంటే ఏదైనా సాధ్యమే అనే నమ్మకం కలిగించాడు. కంగారూ గడ్డపై విరాట్ కోహ్లి నమ్మశక్యం కాని ప్రదర్శనలతో భారత్‌ను ముందుండి నడిపించాడు. 2024 ఏడాది ఆరంభంలోనూ సఫారీ బ్యాటర్లు 55 పరుగులకు కుప్పకూలిన పిచ్‌పై విరాట్ 46 పరుగులు చేశాడు. టెస్టు క్రికెట్ గమనాన్ని మార్చివేయటంలో కోహ్లిది విస్మరించలేని పాత్ర. బ్యాట్‌తో ప్రత్యర్థిపై తిరుగులేని ఆధిపత్యం చూపించటంతో పాటు మైదానంలో అతడి ఉత్సాహభరిత హావభావాలు స్టేడియాన్ని హోరెత్తిస్తాయి. విరాట్ కోహ్లి వంటి ఆటగాడు తమ జట్టులోనూ ఉండాలని ప్రతి జట్టు స్వప్నించే స్థాయికి ఎదిగాడు. కానీ, ఓ బలహీనతను జయించలేక అదే తప్పును మళ్లీ మళ్లీ చేస్తూ.. ప్రత్యర్థి శిబిరంలో చులకన అవుతున్నాడు. సొంత జట్టుకు భారంగా మారే దుస్థితికి చేరుకుంటున్నాడు!!.ఔ

ఒకే తరహాలో..

విరాట్ కోహ్లి 122 టెస్టులు ఆడాడు. 47.21 సగటుతో 9207 పరుగులు చేశాడు. 30 సెంచరీలు, 31 అర్థ సెంచరీలు ఖాతాలో వేసుకున్నాడు. ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడిగా నిలిచేందుకు పోటీపడుతున్న కోహ్లి.. ఒక్క బలహీనతకు బలవుతున్నాడు. ఆఫ్ స్టంప్‌కు ఆవలగా వెళ్తున్న బంతిని వెంటాడి మరీ వికెట్ కోల్పోతున్నాడు. విరాట్ బలహీనతను ప్రత్యర్థులకు అస్త్రంగా మారింది. విరాట్ కోహ్లి



అమ్ములపొదిలో చూడచక్కని షాట్ డ్రైవ్. ఆ డ్రైవ్ షాట్లు ఆడేందుకు వికెట్‌కు దూరంగా వెళ్తున్న బంతులను వెంటాడటం కోహ్లికి బలహీనంగా మారింది. సాఫ్ట్ హ్యాండ్స్‌తో డ్రైవ్ చేసేందుకు ప్రయత్నిస్తూ.. వికెట్ల వెనకాల, స్లిప్ కారిడార్‌లో క్యాచులు ఇస్తూ పెవిలియన్‌కు చేరుతున్నాడు. ప్రస్తుత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విరాట్ కోహ్లి నాలుగు టెస్టుల్లోనూ ఆడాడు. ఏడు ఇన్నింగ్స్‌ల్లో ఆరు సార్లు విరాట్ అవుట్ అయ్యాడు. ఈ ఆరు సార్లు సైతం ఒకే తరహాలో కోహ్లి నిష్క్రమించటం గమనార్హం. బలహీనతను సరిదిద్దుకునే ప్రయత్నం మానేసిన కోహ్లి.. అదే పొరపాటును పునరావృతం చేస్తున్నాడు. పెర్త్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో అజేయంగా 100 పరుగులు చేసిన కోహ్లి.. ఆ తర్వాత పూర్తిగా నిరాశపరిచాడు. ఏడు ఇన్నింగ్స్‌ల్లో కోహ్లి 167 పరుగులు చేశాడు. అందులో శతక ప్రదర్శన మినహాయిస్తే.. ఆరు ఇన్నింగ్స్‌ల్లో చేసిన పరుగులు 67 మాత్రమే. మెల్‌బోర్న్‌లో 36, 5.. బ్రిస్బేన్‌లో 3, ఆడిలైడ్‌లో 7, 11 పరుగులే సాధించాడు. నాలుగు టెస్టుల్లో కోహ్లి బ్యాటింగ్ సగటు 27.83. ఇందులో సెంచరీ మినహాయించి చూస్తే గణాంకాలు మరీ దారుణంగా ఉంటాయి.

పాత కోహ్లిని చూస్తామా?

ప్రతి క్రికెటర్ కెరీర్‌లో ఒడిదొడుకులు సహజం. సుదీర్ఘ కాలం సూపర్ ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లి ఇప్పుడిప్పుడే లయ తప్పుతున్నాడు. ఎవరూ ఆడిన ప్రతి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడలేరు. కోహ్లి ఇందుకు మినహాయింపు కాదు. కానీ కోహ్లి వికెట్ కోల్పోతున్న తీరు అభిమానులకు ఆవేదన కలిగిస్తోంది. క్రీజులో పరుగుల వేటలో మంచిగా కనిపిస్తున్నా.. ఆ బలహీనతకు బానిస అవుతూ నిష్క్రమిస్తున్నాడు. కోహ్లి వంటి మేటి బ్యాటర్‌కు ఇటువంటి చిన్న తప్పిదాలను అధిగమించటం పెద్ద సమస్య కాదు. అయినా, కోహ్లి ఎందుకు ఈ అంశంలో వేగంగా ముందుకు సాగటం లేదో అర్థం కావటం లేదు. కొత్త ఏడాదిలో విరాట్ కోహ్లికి ఇది ఆఖరు అవకాశం. సిడ్నీ టెస్టులో భారత్ నెగ్గితేనే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ టీమ్ ఇండియా సొంతమవుతుంది. లేదంటే, దశాబ్దం తర్వాత ఆసీస్ గూటికి చేరటం ఖాయమే. కొత్త ఏడాదిలో పాత కోహ్లిని బ్యాట్‌తో చూపిస్తే... కుర్రాళ్ల సాయంతో సిడ్నీ టెస్టులో విజయం సాధ్యమే. లేదంటే, విరాట్ కోహ్లి కెరీర్‌లో ఈ సిరీస్ ఓ మాయని మరకగా నిలువటం ఎవరూ మార్చలేరు.



ఆ ఇద్దరు సైతం

భారత బ్యాటింగ్ లైనప్‌లో మరో ఇద్దరు కీలక బ్యాటర్లు సైతం నిలకడగా విఫలం అవుతున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ మూడు టెస్టుల్లో కలిపి 31 పరుగులే చేశాడు. బ్యాటింగ్ సగటు 6.20 మాత్రమే. టెయిలెండర్లు ఆకాశ్ దీప్ సైతం రోహిత్ కంటే మెరుగైన కలిగి ఉన్నాడు. వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ నాలుగు మ్యాచుల్లో 154 పరుగులే చేశాడు. అత్యధిక స్కోరు 37. బ్యాటింగ్ సగటు 22.00. యశస్వి జైస్వాల్, నితీశ్ కుమార్,



కెఎల్ రాహుల్ బ్యాటింగ్ భారం మోస్తున్నారు. రోహిత్, పంత్, కోహ్లి మెరిస్తే.. ఆసీస్‌కు సిడ్నీలో చుక్కలు చూపించవచ్చు!.

చెస్‌కు ఇద్దరు రాజులు!

- సంయుక్త విజేతలుగా కార్ల్‌సన్, నెపొమ్నియాషి
- ఫిడే ప్రపంచ బ్లిట్జ్ చాంపియన్‌షిప్స్

న్యూయార్క్ (అమెరికా) : చదరంగం చరిత్రలో తొలిసారి ఇద్దరు రాజులు అవతరించారు!. ఫిడే ప్రపంచ బ్లిట్జ్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే) నిలుపుకున్నాడు. కానీ రష్యా గ్రాండ్‌మాస్టర్ ఐయాన్ నెపొమ్నియాషితో కలిసి టైటిల్‌ను సంయుక్తంగా పంచుకున్నాడు. ప్రపంచ బ్లిట్జ్ చాంపియన్‌షిప్‌లో టైటిల్‌ను ఇద్దరు పంచుకోవటం ఇదే ప్రథమం. మాగ్నస్ కార్ల్‌సన్, ఐయాన్ నెపొమ్నియాషి ఫైనల్ డ్రాగా ముగిసింది. విజేతను తేల్చేందుకు మూడు టైబ్రేకర్లు పెట్టినా.. అవీ డ్రాగా ముగిశాయి. 3.5-3.5 పాయింట్లతో కార్ల్‌సన్, నెపొమ్నియాషి సమవుజ్జీలుగా నిలిచారు. ఈ సమయంలో కార్ల్‌సన్ టైటిల్‌ను పంచుకుందామని ప్రతిపాదించగా నెపొమ్నియాషి అంగీకరించాడు. ఫైనలిస్టుల అభ్యర్థనను పరిశీలించి ఫిడే అధికారులు.. కార్ల్‌సన్, నెపొమ్నియాషిలను సంయుక్త విజేతలుగా ప్రకటించారు. సుదీర్ఘ కెరీర్‌లో ఒక్క టైటిల్ సాధించని నెపొమ్నియాషి.. 2024 బ్లిట్జ్ చాంపియన్‌షిప్‌ను కార్ల్‌సన్‌తో పంచుకుని చరిత్ర పుటల్లో నిలిచాడు.

మహిళల విభాగంలో చైనా గ్రాండ్‌మాస్టర్, ప్రపంచ క్లాసికల్ చాంపియన్ జు వెంజున్ విజేతగా నిలిచింది. వాలెంటీనా, వైశాలిపై వరుసగా క్వార్టర్స్, సెమీఫైనల్లో విజయాలు సాధించిన వెంజున్ టైటిల్ పోరుకు చేరుకుంది. ఫైనల్లో సహచర గ్రాండ్‌మాస్టర్ లీపై వెంజున్ పైచేయి సాధించింది. తొలి ఐదు గేములు డ్రాగా ముగియగా.. ఆరో గేమ్‌లో వెంజున్ విజయం సాధించింది. ప్రపంచ మహిళల బ్లిట్జ్ చాంపియన్‌గా నిలిచింది. భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్. వైశాలి టైటిల్ వేటకు సెమీఫైనల్లో తెరపడింది.



అమెరికా క్రికెట్ బోర్డు చైర్మెన్‌ను సత్కరించనున్న టీడీసీఏ!

హైదరాబాద్ : అమెరికా క్రికెట్ బోర్డు చైర్మెన్ వేణు రెడ్డి పిసికెను తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించే కార్యక్రమంలో సత్కరించనుంది. నల్లగొండ జిల్లాకు చెందిన వేణు రెడ్డి ఉద్యోగ నిమిత్తం అమెరికాకు వెళ్లినా.. క్రికెట్‌పై మక్కువతో యుఎస్‌ఏలో క్రికెట్ అభివృద్ధిపై దృష్టి నిలిపారు. అమెరికా వేదికగా 2024 ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ నిర్వహణలో వేణు రెడ్డి కీలక పాత్ర పోషించారు. అమెరికా క్రికెట్ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న వేణు రెడ్డిని టీడీసీఏ అభినందన సభ నిర్వహించనుంది. తెలంగాణ గ్రామీణ క్రికెటర్ల కోసం అండర్-16 టోర్నమెంట్ ట్రోఫీలను సైతం వేణు రెడ్డి ఆవిష్కరిస్తారని టీడీసీఏ వ్యవస్థాపక అధ్యక్షులు, శాట్ మాజీ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.



నవచిత్రం



రామ్‌చరణ్

రామ్ చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ ఈనెల 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని 'యు/ఎ' సర్టిఫికేట్‌ను పొందింది. ఇప్పటికే విడుదలైన టీజర్, నాలుగు సాంగ్స్, వాటి మేకింగ్ సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచాయి. వస్తోన్న పాజిటివ్ ఫీడ్ బ్యాక్‌తో ఈ సినిమా ఉత్సాహంగా సంక్రాంతి బరిలోకి దిగుతోంది. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ ఖాయం అని చిత్ర యూనిట్ తెలిపింది.

సంక్రాంతి కానుకగా రిలీజ్

మన సాగర్‌గాడి లవ్వు..మహాలక్ష్మి



భాగ్యశ్రీ బోర్సే, రామ్

రామ్ పోతినేని కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో దర్శకుడు మహేష్ బాబు పి ఓ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్ నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. ఇందులో రామ్ జంటగా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్న సంగతి తెలిసిందే.

ఈ సినిమాలో సాగర్ పాత్రలో రామ్ పోతినేని నటిస్తున్నారు. న్యూ ఇయర్ సందర్భంగా బుధవారం హీరోయిన్ భాగ్య శ్రీ బోర్సే ఫస్ట్ లుక్ విడుదల చేశారు. 'మన సాగర్‌గాడి లవ్వు... మహా లక్ష్మి' అంటూ హీరో, హీరోయిన్ల జంటగా ఉన్న పోస్టర్‌ని విడుదల చేశారు. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ ఇటీవల పూర్తయింది.

'హైదరాబాద్‌లో మొదలైన ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ ఇటీవల పూర్తి అయ్యింది. రామ్, ఇంకా ఇతర ప్రధాన తారాగణం మీద కీలక సన్నివేశాలు తీశాం. సాగర్ పాత్రలో రామ్ ఒదిగిన తీరు, ఆయన నటన ప్రేక్షకులందరికీ ఒక ట్రీట్ అని చెప్పాలి. ప్రేక్షకులు నోస్టాల్జియాలోకి వెళతారు. ఆ పాత్రలో తమను తాము చూసుకుంటారు. హీరోయిన్ భాగ్య శ్రీ బోర్సే లుక్ సైతం అందర్నీ ఆకట్టు కుంటోంది. రామ్, భాగ్య శ్రీ జోడీ క్యూట్‌గా ఉందని అందరూ చెబుతున్నారు. సినిమాలో వీళ్లిద్దరి మధ్య వచ్చే సీన్లు హైలెట్ అవుతాయి' అని దర్శక, నిర్మాతలు తెలిపారు.

'వీరమల్లు..' పాటల సందడి షురూ..



పవన్‌కళ్యాణ్

పవన్ కళ్యాణ్ తన సినీ ప్రయాణంలో తొలిసారిగా 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు.

నిర్మాత ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని తెరకెక్కిస్తున్నారు.

ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలోని పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా అభిమానులు, ప్రేక్షకుల్లో ఉత్సాహం నింపే వార్తను నిర్మాతలు పంచుకున్నారు. ఈ సినిమా నుంచి 'మాట వినాలి' అంటూ సాగే మొదటి గీతాన్ని ఈనెల 6వ తేదీన ఉదయం 9:06 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పవన్‌కళ్యాణ్ లుక్ పోస్టర్‌లో ఆకట్టుకుంటోంది. పెంచల్ దాస్ సాహిత్యం అందించిన ఈ గీతాన్ని పవన్ కళ్యాణ్ స్వయంగా ఆలపించడం విశేషం.

పవన్ కళ్యాణ్ సినిమాల్లో సంగీతానికి ప్రత్యేక స్థానం ఉంటుంది. ఆయన సినిమాల్లోని పాటలు కేవలం ఉత్సాహాన్ని కలిగించడమే కాదు, సమాజాన్ని చైతన్య పరిచేలా, యువతలో స్ఫూర్తి నింపేలా ఉంటాయి. ఇక తన సినిమాల్లో పవన్ కళ్యాణ్ స్వయంగా ఆలపించే పాటలకు ప్రేక్షకుల్లో ఎంతో క్రేజ్ ఉంది. 'తమ్ముడు', 'జానీ', 'అత్తారింటికి దారేది', 'అజ్ఞాత వాసి' వంటి తదితర సినిమాల్లో తన గాత్రంతో కట్టిపడేశారు. ఇప్పుడు 'మాట వినాలి' అంటూ మరోసారి తన స్వరంతో మాయ చేయడానికి పవన్ కళ్యాణ్ సిద్ధమయ్యారు. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తున్న ఈ ఎపిక్ యాక్షన్ డ్రామా 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' చిత్రం మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.

అదే.. ఈ పాట ప్రత్యేకత



రూపేష్ కథానాయకుడిగా మా ఆయి ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన సినిమా 'షష్టిపూర్తి'.


డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన ఇందులో ప్రధాన తారాగణం. క్లాసిక్ ఫిల్మ్ 'లేడీస్ టైలర్' విడుదలైన 38 ఏళ్ళ తర్వాత వాళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. ఆకాంక్షా సింగ్ ఇందులో రూపేష్ సరసన కథానాయికగా నటించారు.

పవన్ ప్రభ దర్శకుడు. రూపేష్ చౌదరి నిర్మాత.

ఈ సినిమాలోని 'ఏదో ఏ జన్మలోదో' సాంగ్ త్వరలో విడుదల చేయనున్నట్లు న్యూ ఇయర్ సందర్భంగా వెల్లడించారు.

ఈ సాంగ్ స్పెషాలిటీ ఏమిటంటే, ఇళయరాజా సంగీతం అందించగా, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి సాహిత్యం సమకూర్చారు. ఈ సందర్భంగా దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ, 'మా సినిమాలో ఐదు పాటలు ఉన్నాయి. చైతన్య ప్రసాద్ కొన్ని పాటలకు సాహిత్యం అందించారు. ప్రత్యేకమైన సందర్భంలో వచ్చే ఓ పాటకు కీరవాణి అయితే బావుంటుందని అనిపించింది. చైతన్య ప్రసాద్ ద్వారా ఆయన్ని అప్రోచ్ అయ్యాం. సందర్భం చెప్పి సాంగ్ రాయమని రిక్వెస్ట్ చేయగా, ఆయన ఓకే అన్నారు. ఇళయరాజా బాణీకి కీరవాణి సాహిత్యం అందించడం, అది మా సినిమాలో పాట కావడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. కీరవాణి ఇప్పటివరకూ 60 పైగా పాటలు రాశారు కానీ, ఇళయరాజా బాణీకి రాయడం ఇదే ప్రథమం. అది కూడా కీరవాణి ఆస్కార్ గెలుచుకున్న తర్వాత రాయడం ఇంకా విశేషం' అని అన్నారు. 'ఇళయరాజా సంగీతం, కీరవాణి సాహిత్యంతో కూడిన పాట మా సినిమాలో ఉండటం కంటే ఇంకేం కావాలి? ఈ అవకాశం హీరోగా, నిర్మాతగా నాకు ఇంత త్వరగా వస్తుందని అనుకోలేదు. కుటుంబ బంధాలు, విలువల నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమిది. సినిమా చిత్రీకరణ పూర్తి అయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. త్వరలో సినిమా విడుదల తేదీ వెల్లడిస్తాం' అని హీరో, నిర్మాత రూపేష్ చెప్పారు.

థ్రిల్ చేసే 'హిట్ 3'



నాని

నాని నటిస్తున్న క్రైమ్, యాక్షన్ థ్రిల్లర్ 'హిట్: ది థర్డ్ కేస్'. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నాని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం కాశ్మీర్ షెడ్యూల్‌ను పూర్తి చేశారు మేకర్స్.

తాజాగా విడుదలైన న్యూ ఇయర్ పోస్టర్‌లో నాని రా అండ్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్ నాని పోషిస్తున్న అర్జున్ సర్కార్ పాత్ర ఫెరోషియస్ నేచర్‌ని తెలియజేస్తుంది.ఈ పోస్టర్ అర్జున్ సర్కార్ జర్నీ, అతని ట్రాన్స్‌పర్మేషన్ పై క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. మే 1న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది.

'జాక్.. కొంచెం క్రాక్'



సిద్ధు జొన్నలగడ్డ

సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ 'జాక్.. కొంచెం క్రాక్'. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సరికొత్త కలయికలో శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 10న గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది.

ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో న్యూ ఇయర్ సందర్భంగా మేకర్స్ అందరికీ విషెష్ తెలియజేస్తూ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు.

పోస్టర్‌లో హీరో సిద్ధు సింపుల్‌గానే కనిపిస్తున్నా స్టైలిష్ లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. సిద్ధు టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ మూవీపై ఆడియెన్స్‌లో మంచి అంచనాలున్నాయి. ఫన్ రైడర్‌లా అందరినీ మెప్పించే కథాంశంతో ఈ చిత్రం మన ముందుకు రానుంది. 'బేబి' ఫేమ్ వైష్ణవి చైతన్య ఇందులో హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ తదితరులు కీలక పాత్రల్లో మెప్పించనున్నారు. అచ్చు రాజమణి సంగీత సారథ్యం వహిస్తున్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.